ప్రజా కలం
Digital Editions
http://prajakalam.com
epaper.prajakalam.com
paperboy.com
www.magzter.com

epaper.prajakalam.in
www.prajakalam.in
PRGI No.TELTEL/2010/33275

# ప్రజా కలం

PRAJA KALAM Telugu Daily తెలుగు దినపత్రిక

ప్రజా కలం
PRAJA KALAM Telugu Daily
Classifieds
&
Public Notice
Advertising
5 Lines Rs.250 only
క్లాసిఫైడ్స్ సంప్రదించండి
9010972526

ఆదివారం | 07-12- 2025 సంపుటి:16 ,సంచిక:243, నిజామాబాద్ పేజీలు:12, వెల:3/- ◆ ఎడిటర్: కలకొండ రామకృష్ణ ◆

Circulated to Hyderabad,Ranagareddy,Nizamabad, Warangal, Mulugu, Shadnagar, Yadadri, Nalgonda, karimnagar, khammam, Medak, Sangareddy, Siddipet, Medchal, Jagityal,Vemulawada



## ప్రగతిపథంలో భారత్

న్యూఢిల్లీ: భారతదేశం ఇతర దేశాలతో పోలిస్తే మెరుగైన స్థితిలో ఉందని, ప్రపంచంలోని సవాళ్ల మధ్య భారతదేశం వేరే లీగ్‌లో కనిపిస్తోందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. శనివారం నాడిక్కడ జరిగిన 23వ హిందుస్థాన్ టైమ్స్ లీడర్‌షిప్ సమ్మిట్-2025 (HTLS-2025 లో ప్రధాని శక్తివంతమైన కీలకోపన్యాసం చేశారు. భారతదేశ వృద్ధి రేటు నుంచి మహిళా సాధికారత వరకూ పలు అంశాలను ప్రధాని తన ప్రసంగం లో ప్రస్తావించారు.

భారతదేశం సాధిస్తున్న వృద్ధిని ప్రధాని హైలైట్ చేస్తూ, 'నేషన్ ఫస్ట్ పాలసీ'కి అనుగుణంగానే ఇవాల్టి సంస్కరణలన్నీ ముందుకు సాగుతున్నాయని చెప్పారు.

తరువాయి 2వ పేజీలో...

## తెలంగాణను పీక్క తిన్నా మీ ఆశ తీరలేదా?



- ఎస్ఎల్బీసీ టన్నెల్ లో 8 మంది చనిపోతే మామా, అల్లుడు డ్యాన్సులు చేసింద్రు
ఎస్ఎల్బీసీ, డిండి ప్రాజెక్టులు పూర్తి చేసి తీరుతం గిరిజనుల మధ్య కొట్లాట పెట్టే కుట్రలు జరుగుతున్నయ్
-దేవరకొండ సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**నల్లగొండ, డిసెంబరు 6 (ప్రజాకలం ప్రతినిధి) :** తమ ప్రభుత్వంలో సంక్షేమం, అభివృద్ధి రెండుకళ్లుగా పాలన సాగుతోందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ప్రజాపాలన రెండేళ్లు పూర్తిచేసుకుంటున్నామని పేర్కొన్నారు. నిజాంలు, రజాకార్లను తరిమికొట్టిన ప్రాంతం నల్గొండ అని చెప్పుకొచ్చారు. గడీల పాలనను ప్రజలు తరిమికొట్టారని ప్రస్తావించారు. కేసీఆర్ హయాంలో పేదలకు రేషన్ కార్డులు ఇవ్వాలనే ఆలోచనే చేయలేదని విమర్శించారు. పేదలందరికీ తమ ప్రభుత్వంలో రేషన్ కార్డులు ఇచ్చామని స్పష్టం చేశారు. పేదలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నామని పేర్కొన్నారు. శనివారం నల్లగొండ జిల్లాలోని దేవరకొండలో సీఎం రేవంత్‌రెడ్డి పర్యటించారు. పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు.

తరువాయి 2వ పేజీలో...



## అభివృద్ధి చెందిన దేశాలతో తెలంగాణ పోటీ

గ్లోబల్ సమ్మిట్ ప్రపంచంలో రోల్ మోడల్ గా నిలుస్తుంది
గ్లోబల్ సమ్మిట్ ఏర్పాట్లను పరిశీలించి
అధికారులతో సమావేశం నిర్వహించిన
సమాచార పౌర సంబంధాల రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి

**మహేశ్వరం, డిసెంబర్ 06,(ప్రజా కలం)**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఈనెల 8, 9 తేదీల్లో భారత్ ఫ్యూచర్ సిటీ వేదికగా నిర్వహించే గ్లోబల్ సమ్మిట్ ప్రపంచంలోనే రోల్ మోడల్ గా నిలుస్తుందని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఫ్యూచర్ సిటీలో గ్లోబల్ సమ్మిట్ ఏర్పాట్లను మంత్రి గారు శనివారం నాడు పరిశీలించారు. అనంతరం అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడారు. ఈ సమ్మిట్‌కు దేశవిదేశాల నుంచి అనేక రంగాల్లో విశేషగుర్తింపు పొందిన దిగ్గజాలను ఆహ్వానించడం జరిగిందన్నారు.గడచిన రెండు సంవత్సరాలలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతోపాటు 2037 విజన్, 2047 విజన్ ఈ రెండు సెక్టార్లకు సంబంధించిన ప్రభుత్వ లక్ష్యాలు, ఆలోచనలను ఈ సమ్మిట్‌లో వివరించబోతున్నాం. గౌరవ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిసూచనల మేరకు సమ్మిట్ ఏర్పాట్లను పరిశీలించడం జరిగిందని, గడువులోగా పూర్తిస్థాయి ఏర్పాట్లకు ముమ్మర చర్యలు తీసుకుంటున్నాం.

తరువాయి 2వ పేజీలో...



## గ్లోబల్ సమ్మిట్ ఆర్థిక సదస్సే

- 6 ఖండాలు 44 దేశాలు 154 మంది ప్రతినిధులు
- తెలంగాణ భవిష్యత్ కు సంబంధించిన సమ్మిట్ ఎకనమిక్ సమ్మిట్
- రాష్ట్ర ప్రయోజనాలకు ఉపయోగకరం
- డిసెంబర్ 8న 1.30 గంటలకు ప్రారంభం
- 9న సాయంత్రం 6 గంటలకు ముగింపు
- సమ్మిట్ ను ప్రారంభించనున్న గవర్నర్
- 8న 2.30 కి సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడతారు
- మీడియా సమావేశంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

**హైదరాబాద్, డిసెంబరు 6 (ప్రజాకలం ప్రతినిధి) :** ఈ నెల 8, 9 తారీఖుల్లో భారత్ ఫ్యూచర్ సిటీలో తెలంగాణ గ్లోబెల్ రైజింగ్ - 2025 సమ్మిట్ ను రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తోందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చెప్పారు. ఇది పూర్తిగా ఎకనమిక్ సమ్మిట్ అని ఆయన స్పష్టం చేశారు. 2047 నాటికి తెలంగాణ 3 ట్రిలియన్ల ఆర్థిక వ్యవస్థను సాధించడమే లక్ష్యంగా నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. నీతి అయోగ్, ఐఎస్బీ - హైదరాబాద్ సలహాలు సూచనలతో విజన్ డాక్యుమెంట్ రూపొందించడం జరిగిందన్నారు. ఈనెల 8 న మధ్యాహ్నం 1:30 కు తెలంగాణ గ్లోబెల్ రైజింగ్ 2025 సమ్మిట్ ప్రారంభం అవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ప్రారంభిస్తారని ఆయన చెప్పారు. ఫ్యూచర్ సిటీలో ఈ కార్యక్రమం నిర్వహించడం అత్యంత సంతోషకరంగా ఉందన్నారు. ముఖ్యమంత్రి రేవంత రెడ్డి నాయకత్వంలోని మొత్తం కేబినెట్ అంతా కలిసి ఆలోచనలు చేసి విజన్ డాక్యుమెంట్ రూపొందించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో అంతర్జాయ స్థాయిలో పేరొందిన ఎకనమిస్టులు ప్రసంగిస్తారని ఉప ముఖ్యమంత్రి తెలిపారు. కార్యక్రమంలో మొదటి రోజు 8న అభిజిత్ బెనర్జీ, ట్రంప్ డైరెక్టర్ ఆఫ్ ట్రంప్-మీడియా అండ్ టెక్నాలజీస్ గ్రూప్ నుంచి ఎరిక్ స్వేడర్, శ్రీధర్ బాబు, కర్ణాటక డిప్యూటీ సిఎం డీ కె శివ కుమార్, నోబెల్ బహుమతి గ్రహీత కైలాష్ సత్యార్థి, కిరణ్ మజుందార్, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రిగా నేను కూడా ప్రసంగిస్తానని భట్టి విక్రమార్క తెలిపారు. సమ్మిట్ ను ఉద్దేశించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మధ్యాహ్నం 2.30 నిమిషాలకు కీలక ప్రసంగం చేస్తారని ఆయన చెప్పారు. గ్లోబెల్ సమ్మిట్ లో అనంతరం పలు డిపార్ట్మెంట్ లకు సంబందించిన సెషన్స్ ఉంటాయని చెప్పారు. మధ్యాహ్నం 3 గంటల నుంచి 4 వరకు సెషన్ లు ప్రారంభం అవుతాయి. సెషన్ అంశం కి సంబంధించిన శాఖ మంత్రి... ఆ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీలు పాల్గొంటారు. ఈ సెషన్స్ లో ఎక్స్ పర్ట్స్ పాల్గొంటారు. 9వ తేదీ కూడా ఇలాగే సెషన్స్ ఉంటాయి.

తరువాయి 2వ పేజీలో...

## లేబర్ కోడ్‌లపై వార్

-ఢిల్లీలో సోనియా వ్యతిరేకించిన బిల్లును రాష్ట్రంలో ఎలా అమలుచేస్తారు?
-అమలును ఆపేదాకా అసెంబ్లీ, మండలి సమావేశాలను స్తంభింపజేస్తాం
-శ్రమదోపిడీ వల్లే విమానయాన సంస్థల్లో సంక్షోభం
- రౌండ్ టేబుల్ సమావేశంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

**హైదరాబాద్, డిసెంబరు 6 (ప్రజాకలం ప్రతినిధి) :** దేశవ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వం అమల్లోకి తీసుకొచ్చిన కార్మిక చట్టాలకు వ్యతిరేకంగా పోరాటాన్ని తెలంగాణ నుంచే మొదలుపెడదామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే తారకరామారావు పిలుపునిచ్చారు. లేబర్ కోడ్‌లను రాష్ట్రంలో అమ లుచేయకుండా అడ్డుకుంటే దేశానికి రాష్ట్రం దిక్సూచి అవుతుందన్నారు. శనివా రం తెలంగాణ భవన్ వేదికగా ట్రేడ్ యూ నియన్లతో ఆయన రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ... సోనియా గాంధీ ఢిల్లీలో వ్యతిరేకించిన బిల్లును, తెలంగాణ లో కాంగ్రెస్ ప్రభుత్వం ఎలా అమలుచేస్తుందని ప్రశ్నించారు. నూతన కార్మిక చట్టాల నిలుపుదల కోసం ఢిల్లీలో కేంద్ర కార్మిక మంత్రిని, పార్లమెంటు స్టాండింగ్ కమిటీ సభ్యులను కలుద్దామని చెప్పారు. లేబర్ కోడ్‌ల అమలు ఆపేదాకా అసెంబ్లీ, మండలి సమావేశాలు స్తంభింపజేస్తామని హెచ్చరించారు. ఈ దిశగా వరంగల్‌లో



తదుపరి రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహిస్తామని ప్రకటించారు. 'ప్రపంచమే కు గ్రామం' అనే పేరుతో అమెరికా, ఐరోపాలో తెచ్చిన చట్టాలను ఇక్కడ తెస్తే కుదరదని చెప్పా రు. ఫ్రీ ట్రేడ్ అగ్రిమెంట్లలో భాగంగా కొత్త సంస్కరణలు తెస్తున్నారని, సామాజిక స్థితులను పరిగణనలోకి తీసుకోకుండా ఏ చట్టా లు తెచ్చినా వాటిపై తిరగబడాల్సిందేనని స్పష్టం చేశారు.

తరువాయి 2వ పేజీలో...



## తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ కు తగిన స్థాయిలో ఏర్పాట్లు ఉండాలి

-సమ్మిట్ ప్రాంగణంలో తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటు చేయండి..
-అతిథులు, సంస్థల ప్రతినిధులకు తగిన వసతులు కల్పించాలి -ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి
-గంటకుపైగా ప్రాంగణాన్ని కుణ్ణంగా పరిశీలించిన సీఎం

భారత్ ఫ్యూచర్ సిటీ: అంతర్జాతీయ పెట్టుబడుల ఆకర్షణ.. తెలంగాణ విజన్ డాక్యుమెంట్ ఆవిష్కరణకు వేదిక కానున్న తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ కు తగిన విధంగా ఏర్పాట్లు ఉండాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అన్నారు. భారత్ ఫ్యూచర్ సిటీలో ఈ నెల 8, 9వ తేదీల్లో తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ జరగనున్న ప్రాంగణాన్ని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి శనివారం సాయంత్రం సందర్శించారు. తొలుత హెలీకాప్టర్ నుంచి ఏరియల్ వ్యూ ద్వారా ప్రాంగణాన్ని పరిశీలించారు. అనంతరం ప్రాంగణానికి చేరుకున్న ముఖ్యమంత్రి ప్రతి హాల్‌ను పరిశీలించారు. వివిధ సదస్సులు, స్టాళ్ల కోసం ఏర్పాటు చేసిన హాళ్లను నిశితంగా పరిశీలించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న మూసీ పునరుజ్జీవనం....

తరువాయి 2వ పేజీలో...

## సుప్రీంకోర్టుకు ఇండిగో సంక్షోభం

న్యూఢిల్లీ: ఇండిగో విమానాల రద్దు సంక్షోభం సుప్రీంకోర్టుకు చేరింది.దేశవ్యాప్తంగా వెయ్యికి పైగా విమానాలు రద్దుతో ప్రయాణికుల అసౌకర్యంపై సుప్రీంకోర్టులో ప్రజా ప్రయోజనాల వ్యాజ్యం దాఖలైంది. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కొత్త నిబంధనలను ఇండిగో పాటించకపోవడం వల్లే ఇబ్బందులంటూ బాధితులు సుప్రీంను ఆశ్రయించారు. ఆర్టికల్ 21 ప్రకారం ప్రయాణికుల హక్కుల ఉల్లంఘన జరిగిందని పిటిషన్ లో పేర్కొన్నారు. ఇండిగో వ్యవహారంపై తక్షణమే విచారణ జరపాలని,స్టేటస్ రిపోర్ట్ సమర్పించేలా ఆదేశించాలని పిటిషనర్ సుప్రీంకోర్టును కోరారు. దేశవ్యాప్తంగా ఐదోరోజూ దేశీయ విమానయాన సంస్థ ఇండిగో సేవలకు అంతరాయం కలిగింది. శనివారం నాడు 400కు పైగా ఇండిగో విమానాలు రద్దుయినట్లు సంస్థ వెల్లడించింది.

వీటిలో బెంగళూరు విమానాశ్రయంలో 124 విమానాలు (63 నిష్క్రమణలు, 61 రాకపోకలు) రద్దు చేయబడ్డాయి. ముంబై విమానాశ్రయంలో 109 విమానాలు - 51 నిష్క్రమణలు, 58 రాకపోకలు రద్దు చేయబడ్డాయని అధికారులు తెలిపారు. ఢిల్లీ విమానాశ్రయంలో రద్దు చేసిన విమానాల సంఖ్య 106 కాగా, వీటిలో 54 బయలుదేరే




విమానాలు, 52 రాకపోకలు ఉన్నాయని, హైదరాబాద్ విమానా శ్రయంలో ఇండిగో 66 విమానాలను రద్దు చేసిందని అధికారులు పేర్కొన్నారు. ఇండిగో విమానాల రద్దుతో ప్రయాణికులు అగచాట్లు పడుతున్నారు. ఎప్పుడో బుక్ చేసుకున్నా ఈ దుస్థితి ఏంటని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వేరే విమానాల్లో వెళ్దామంటే కొనలేని ధరలో టికెట్లు ఉన్నాయని చెబుతున్నారు. విమానాల రద్దుతో పలువురు ప్రయాణికులు కన్నీటి పర్యంతమైయ్యారు. విదేశాలకు వెళ్లే విమాన టికెట్ల కంటే డొమెస్టిస్ ధరలే అధికంగా ఉన్నాయని ప్రయాణికులు తెలిపారు. ఇండిగో విమాన సేవల అంతరాయాన్ని కేంద్రం తీవ్రంగా పరిగణించింది.



# తెలంగాణను పీక్క తిన్నా మీ ఆశ తీరలేదా?

మొదటి పేజీ తరువాయి...

'కేసీఆర్ హయాంలో పేదలకు దొడ్డుబియ్యం ఇచ్చారు. దేశంలో ఏ రాష్ట్రంలోనూ సన్నబియ్యం ఇవ్వట్లేదు. మా హయాంలో సన్నబియ్యం సరఫరా చేస్తున్నాం. పేదల ఆకలి తీర్చడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం. డబుల్ బెడ్‌రూం ఇళ్లు ఇస్తానని మాట ఇచ్చి కేసీఆర్ మోసం చేశారు. యూపీఏ హయాంలో తెలంగాణలో 25 లక్షల ఇళ్లు మంజూరు చేశారు. ఇప్పుడు తెలంగాణలో 4 లక్షలకు పైగా ఇళ్లు కడుతున్నాం. పదేళ్ల కేసీఆర్ పాలనలో ఎన్ని ఇళ్లు ఇచ్చారో చెప్పాలి. కాంగ్రెస్ పాలనలో పేదలకు న్యాయం జరుగుతుంది. కాంగ్రెస్ గెలిస్తే కరెంట్ ఉండదన్నారు. 24 గంటలపాటు ఉచిత విద్యుత్ ఇచ్చిన ఘనత మాదే. ఉచిత కరెంట్ పేటెంట్ కాంగ్రెస్‌దే. పేదలంటే కేసీఆర్‌కు ఇష్టం ఉండదు. రైతులను కేసీఆర్ మోసం చేశారు' అని సీఎం రేవంత్‌రెడ్డి విమర్శించారు.

**ముంచే రోజులొస్తాయి..**

'మంచిరోజులు వస్తాయని కేసీఆర్ అంటున్నారు. పదేళ్ల దోపిడీ ఇంకా చాల్లేదా కేసీఆర్?. ఆయన మళ్లీ అధికారంలోకి వస్తే మనల్ని ముంచే రోజులొస్తాయి. అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు బండకేసి కొట్టింది గుర్తులేదా..? అయిన.. మీ కుమారుడే మీకు పెద్ద గుదిబండ. కేటీఆర్ ఉన్నంతకాలం బీఆర్ఎస్‌ను ప్రజలు బండకేసి కొడుతూనే ఉంటారు. కేసీఆర్ ఓడిపోయాకే ప్రజలకు మంచి జరిగిందని.. గతంలో మంత్రులు, ఎమ్మెల్యేలనూ కలవలేదు. ఫామ్‌హౌస్, ప్రగతి భవన్‌కు ఎవరినీ రానివ్వలేదు. ఇప్పుడు సర్పంచ్‌లు, వార్డు మెంబర్లనూ కలుస్తున్నారు. యువతకు 60 వేల ఉద్యోగాలు ఇచ్చాం. భవిష్యత్‌లో మరో 40 వేల ఉద్యోగాలు భర్తీ చేస్తాం. ఎస్ఎల్‌బీసీను కేసీఆర్ పదేళ్లపాటు పట్టించుకోలేదు, నిర్లక్ష్యం చేశారు. ఎస్ఎల్‌బీసీ ఆగిందని మామ, అల్లుడు డ్యాన్సులు చేస్తున్నారు. ఎవరూ అడ్డుపడ్డా ఎస్ఎల్‌బీసీను పూర్తిచేసి తీరుతాం' అని సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు.

**కేసీఆర్ ఓడిపోయాకే రాష్ట్రానికి, ప్రజలకు మేలు**

రుణమాఫీ పేరిట పదేళ్లపాటు రైతులను కేసీఆర్ మోసం చేశారని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన ఏడాదిలోపే 25 లక్షల మంది రైతులకు రుణమాఫీ చేసిందని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ఒకే విడతలో రూ.2 లక్షల చొప్పున రూ.21 వేల కోట్లను రైతుల ఖాతాల్లో వేశామని గుర్తు చేశారు. గతంలో మంత్రులు, ఎమ్మెల్యేలను కూడా బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ కలవలేదని, ప్రగతి భవన్, ఫామ్ హౌజ్ లోకి మంత్రులు సహా ఎవరిని రానివ్వలేదని సీఎం ఎద్దేవా చేశారు. ఇప్పుడు పామ్ హౌజ్ లో సర్పంచ్ లు, వార్డు నంబర్లను కూడా కేసీఆర్ కాలుస్తున్నారని, కేసీఆర్ ఓడిపోయాకే రాష్ట్రానికి, ప్రజలకు మేలు జరుగుతోందని బీఆర్ఎస్ పార్టీపై విరుచుకుపడ్డారు. ఈ ప్రభుత్వం వచ్చాక యువతకు 61 వేల ప్రభుత్వ ఉద్యోగాలు వచ్చాయని, కాంగ్రెస్ ప్రభుత్వం మంజూరు చేసిన ఎస్ఎల్బీసీ ప్రాజెక్టును పదేళ్లపాటు పట్టించుకోలేదని రేవంత్ రెడ్డి మండిపడ్డారు. ఎస్ఎల్బీసీ పనులు మేం ప్రారంభించగానే సోరంగంలో దురదృష్టవశాత్తు ప్రమాదం జరిగిందని, ఏదేమైనా ఈ ప్రభుత్వ హయాంలోనే ఎస్ఎల్బీసీ ప్రాజెక్టును పూర్తి చేస్తామని సీఎం హామీ ఇచ్చారు. ఎస్ఎల్బీసీ టన్నెల్ లో ప్రమాదం జరిగితే బీఆర్ఎస్ నేతలు సంబరపడ్డారని సీఎం రేవంత్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.

**కేసీఆర్ ఓడిపోయాకే రాష్ట్రానికి, ప్రజలకు మేలు**

రుణమాఫీ పేరిట పదేళ్లపాటు రైతులను కేసీఆర్ మోసం చేశారని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన ఏడాదిలోపే 25 లక్షల మంది రైతులకు రుణమాఫీ చేసిందని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ఒకే విడతలో రూ.2 లక్షల చొప్పున రూ.21 వేల కోట్లను రైతుల ఖాతాల్లో వేశామని గుర్తు చేశారు. గతంలో మంత్రులు, ఎమ్మెల్యేలను కూడా బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ కలవలేదని, ప్రగతి భవన్, ఫామ్ హౌజ్ లోకి మంత్రులు సహా ఎవరిని రానివ్వలేదని సీఎం ఎద్దేవా చేశారు. ఇప్పుడు పామ్ హౌజ్ లో సర్పంచ్ లు, వార్డు నంబర్లను కూడా కేసీఆర్ కాలుస్తున్నారని, కేసీఆర్ ఓడిపోయాకే రాష్ట్రానికి, ప్రజలకు మేలు జరుగుతోందని బీఆర్ఎస్ పార్టీపై విరుచుకుపడ్డారు. ఈ ప్రభుత్వం వచ్చాక యువతకు 61 వేల ప్రభుత్వ ఉద్యోగాలు వచ్చాయని, కాంగ్రెస్ ప్రభుత్వం మంజూరు చేసిన ఎస్ఎల్బీసీ ప్రాజెక్టును పదేళ్లపాటు పట్టించుకోలేదని రేవంత్ రెడ్డి మండిపడ్డారు. ఎస్ఎల్బీసీ పనులు మేం ప్రారంభించగానే సోరంగంలో దురదృష్టవశాత్తు ప్రమాదం జరిగిందని, ఏదేమైనా ఈ ప్రభుత్వ హయాంలోనే ఎస్ఎల్బీసీ ప్రాజెక్టును పూర్తి చేస్తామని సీఎం హామీ ఇచ్చారు. ఎస్ఎల్బీసీ టన్నెల్ లో ప్రమాదం జరిగితే బీఆర్ఎస్ నేతలు సంబరపడ్డారని సీఎం రేవంత్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.

# లేబర్ కోడ్‌లపై వార్

మొదటి పేజీ తరువాయి...

దేశంలో 92 శాతం మందికి తెల్ల రేషన్ కార్డులు ఉన్నాయని వెల్లడించారు.

కేసీఆర్ పేదవారి సంక్షేమాన్ని ఎన్నడూ విస్మరించకుండా మానవీయ కోణంలో ఆలోచించారని, సిరిసిల్ల నేత కార్మికులను ఆదుకునేందుకు పదేళ్లలో రూ. 3,500 కోట్ల మేర బతుకమ్మ చీరల తయారీకి కేసీఆర్ ఆర్డర్ ఇచ్చారని గుర్తు చేశారు. కానీ కొందరు పిచ్చోళ్లు తెలియక ఏదేదో మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. ప్రతిపక్షంలో ఉండగా నేత కార్మికులు ఆత్మహత్యలు చేసుకుంటే కేసీఆర్ చలించిపోయి పార్టీ తరఫున ఆర్థిక సాయం చేశారని, కనీసం పాలకుల్లో చలనం వస్తుందని కేసీఆర్ ఆనాడు పార్టీ తరఫున సాయం చేశారని గుర్తు చేశారు.

నాలు గు దశాబ్దాల క్రితం చైనా జీడీపీ మనకన్నా తక్కువగా ఉండేదని, ఇప్పుడు మనది నాలు గు ట్రిలియన్ల ఆర్థిక వ్యవస్థ అయితే, చైనాది అరవై ట్రిలియన్ల ఆర్థిక వ్యవస్థగా మారిందని తెలిపారు. చైనా ప్రజలకు అనుగుణంగా నూతన విధానాలు తీసుకురాబట్టే ఫలితాలు సాధించిందని, అలాంటి వాటిపై ఈ దేశం లో చర్చ జరగదన్నారు. అన్నింటికీ మందు.. పోరాడే పార్టీకి పార్లమెంట్‌లో తగిన సీట్లు ఇవ్వడమేనని స్పష్టం చేశారు. లోక్‌సభలో బీఆర్ఎస్‌కు ప్రాతిని ధ్యం లేకపోవడం వల్ల కాంగ్రెస్, బీజేపీలు కలిసి ఇలాంటి చట్టాలను తెస్తున్నాయని వి మర్శించారు.

**బడా పారిశ్రామిక వేత్తల కోసమే : మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్**

కార్మికుల హక్కులను హరించేలా లేబర్ కోడ్‌లు ఉన్నాయని మాజీ మంత్రి వీ శ్రీనివాస్ గౌడ్ అన్నారు. ప్రైవేట్ సంస్థల్లో పని చేసే కార్మికులకు ఈ కోడ్‌లతో భద్రత లేకుండా పోతోందని, కార్మికుల హక్కుల హననం విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాలు ఒక్కటే అని విమర్శిం చారు. పార్టీలు వేరైనా, రంగులు వేరైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఏకతాటిపై కార్మికులకు వ్యతిరేకంగా పని చేస్తున్నాయని ఆరోపించారు.

దేశంలో అన్ని పరిశ్రమలను చాపకింద నీరులా అదానీ హస్తగతం చేసుకుంటున్నారని, అలాంటి బడా పారిశ్రామిక వేత్తల కోసమే కొత్త లేబర్ కోడ్‌లు తీసుకొచ్చారని ఆరోపించారు. కేసీఆర్ హయాంలో కార్మికులను కంటికి రెప్పలా కాపాడుకున్నారని గుర్తు చేశారు. బీఆర్ఎస్ కార్మిక సమ స్యలపై పోరాడేందుకు తెలంగాణ భవన్‌లో కాల్ సెంటర్ పెట్టాలని సూచించారు.

**ఉద్యమాలు జరగాలి: మాజీ ఎంపీ**

నాలుగు లేబర్ కోడ్‌లను పార్లమెంటు ఇప్పటికే ఆమోదించిందని, లేబర్ కోడ్‌లపై అనేక రాష్ట్రాలు నిబంధనలు రూపొందించకున్నా తెలంగాణ ప్రభుత్వం ఆదరా బాదరాగా తొందరపడి రూల్స్ రూపొందించిందని మాజీ ఎంపీ బీ.వినోద్ కుమార్ విమర్శించారు. పార్లమెంటు సరిగా పని చేయనందువల్లే ఇలాంటి చట్టాలు ఆమోదం పొందుతున్నాయని అన్నారు. 29 చట్టాలను నాలుగుకు కుదించారని, రైతుల చట్టాలపై కేంద్రం వెనక్కి తగ్గినట్టే లేబర్ కోడ్‌లపై చట్టాలు వెనక్కు తీసుకునేలా ఉద్యమాలు జరగాలని పిలుపునిచ్చారు.

బీఆర్ఎస్ లేబర్ కోడ్‌లపై అవగాహన పెంచేందుకు అందరికన్నా ముందుగా స్పందించడం సంతోషం వ్యక్తం చేశారు. కేసీఆర్ పాలనలో కేంద్రం తప్పుడు చట్టాలు తెచ్చినా ఇక్కడ నష్టం కా కుండా కార్మికులను కాపాడుకున్నారని, గతంలో ఈ లేబర్ కోడ్‌లపై కేంద్రం అభిప్రాయం అడిగినా కార్మికులకు వ్యతిరేకమ ని కేసీఆర్ స్పందించలేదని గుర్తుచేశారు. మిమిమం వేజెస్ యాక్ట్‌కు వ్యతిరేకంగా ఈ లేబర్ కోడ్ లు వచ్చాయని స్పష్టం చేశారు.

**దుర్మార్గంగా లేబర్ కోడ్‌లు: దాస్యం**

కొత్త లేబర్ కోడ్‌లు దుర్మార్గంగా ఉన్నాయని మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్ విమర్శించారు. వీటిపై ఇంకా చాలా మందికి అవగాహన లేదని, కార్మికులకు ఈ కోడ్‌లు ఉద్యోగ భద్రత ను దూరంచేసేలా ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఆరోగ్య కారణాలు చెప్పినా కార్మికులకు సెలవులు ఇవ్వని దుస్థితి ఈ లేబర్ కోడ్‌లతో కలుగుతుందని వివరించారు.

**దొందూ దొందే: దేవీ ప్రసాద్**

లేబర్ కోడ్‌లపై ఉమ్మడి ఉద్యమాలు అవసరమని ఉద్యోగ సంఘాల జేఏసీ మాజీ చైర్మన్ దేవీ ప్రసాద్ అభిప్రాయపడ్డారు. కాంగ్రెస్ బీజేపీలు దొందూ దొందే అని, ఆ రెండూ పార్టీలు కార్మికులకు వ్యతిరేకంగా వ్యవహరిస్తున్నాయని విమర్శించారు. బీజేపీ కార్మిక హక్కులను హరిస్తుంటే, కాంగ్రెస్ కార్మికులనే లేకుండా చేస్తోందన్నారు. కార్మిక హక్కులను హరించే ఈ లేబర్ కోడ్‌లకు వ్య తిరేకంగా విజయం సాధించేందుకు ఉద్యమించాల్సిందే అన్నారు. రైతు చట్టాలు వెన క్కి తీసుకునేవరకు ఉద్యమం జరిగినట్టే లేబ ర్ కోడ్‌లపై జరగాలని పిలుపునిచ్చారు.

**పోరు ఆగదు : రాంబాబు యాదవ్**

లేబర్ కోడ్‌లపై చర్చించేందుకు ఏర్పాటుచేసిన రౌండ్ టేబుల్ మీటింగ్‌కు రావడానికి అనేక సంఘాలు ఆసక్తి చూపాయని బీఆర్‌టీయూ అధ్యక్షుడు రాంబాబు యాదవ్ తెలిపారు. కేవలం కొన్ని సంఘాలను మాత్రమే పిలిచామని, ఇకముందు కలిసి వచ్చే అన్ని సంఘాలను కలుపుకుని ముందుకుపోవాలని తీర్మానించినట్టు పేర్కొన్నారు. లేబర్ కోడ్‌లను కేంద్రం వెనక్కి తీసుకునే దాకా మా పోరాటం ఆగదని హెచ్చరించారు.

**అమ్మితే 30% కార్మికులకివ్వాలి: మాజీ మంత్రి మల్లారెడ్డి**

లేబర్ కోడ్‌లపై కార్మికులు పోరాటం చేసి విజయం సాధించాల ని మాజీ మంత్రి సీహె చ్ మల్లారెడ్డి తెలిపారు. అవసరమైతే జంతర్ మంతర్ దగ్గర ఈ లేబర్ కోడ్‌లపై ధర్నా చేయాలన్నారు. ఈఎస్ఐ ఆస్పత్రుల్లో మందు గోలీలకు కూడా దిక్కు లేదని, రేపు రాష్ట్రంలో అన్నీ బంద్ అయ్యే పరిస్థితి ఉందన్నారు. సినిమా టికెట్‌ల రేట్లు పెంచగా వచ్చిన మొత్తంలో 20 శాతం కార్మికులకు ఇవ్వాలని రేవంత్ రెడ్డి ఈ మధ్యే సూచించారని, హెల్త్ పాలసిలో పారిశ్రామిక వేత్తలు పొందుతున్న లబ్ధిలో 30 శాతం కార్మికులకు కేటాయి ంచాలని సీఎంఎందుకు చెప్పారు అని ప్రశ్నించారు. పారిశ్రామిక వేత్తలకు లాభం కలిగించి కార్మికులకు నష్టం కలిగిస్తే ఎట్లా అని నిలదీశారు. లేబర్ కోడ్‌లకు వ్యతిరేకంగా జరిగే ఉద్యమానికి పది లక్షల రూపాయల విరాళంగా ప్రకటించారు.

**ఇండిగో సంక్షోభం..**

మోనోపలీ (ఏకాధిపత్యం) వల్ల ఎలాంటి అనర్థం జరుగుతుందో, ఇండిగో విమానయాన సంస్థ వల్ల ప్రయాణికులకు ఐదు రోజులుగా జరిగిన అసౌకర్యం ప్రత్యక్ష ఉదాహరణ అని చెప్పారు. ఐదు రోజుల్లో వెయ్యి విమానాలు రద్దయ్యాయని, కేంద్ర ప్రభు త్వం పోర్టులు, ఎయిర్ పోర్టులు, ఇతర మౌ లిక సదుపాయాల సంస్థలు కొంతమంది చేతుల్లో పెట్టడం వల్ల ఇలాంటి ఉపద్రవాలు వస్తున్నాయని తెలిపారు. శ్రమదోపిడీ వల్లే ఇదంతా జరిగిందని, పైలట్లను దోపిడీ చే యొద్దని కేంద్రం గతేడాది చెప్పినా విమానయాన సంస్థలు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోలేదన్నారు. అందుకే ఇండిగో కార్యకలాపాల్లో సమస్యలు ఏర్పడ్డాయని తెలిపారు. పైలట్ల విషయంలో ఏడాది క్రితమే డీజీసీఏ షరతులు విధించిందన్నారు. దేశంలోని విమానాలన్నీ టాటా, ఇండిగో చేతుల్లోనే ఉన్నాయని పేర్కొన్నారు. ఇండిగో ఒత్తిడికి కేంద్రమే తలొగ్గింది తప్ప, ఇండిగో తగ్గలేదని పేర్కొన్నారు. సంపద మొత్తం కొందరి చేతుల్లోనే ఉంటే ఇలాంటి పరిస్థితులే వస్తాయని, ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ ఉండా లని, అది కూడా నాణ్యతతో ఉండాలని సూచించారు.

# ప్రగతిపథంలో భారత్

మొదటి పేజీ తరువాయి...

అనిశ్చితి ప్రపంచంలో సంస్కరణల ఆధారిత ఆర్థిక ఎజెండా కారణంగా పురోగతికి ఒక ప్రకాశవంతమైన ఉదాహరణగా భారత్ నిలుస్తోందన్నారు. ప్రపంచ వ్యాప్తంగా మందగమనం నెలకొన్న తరుణంలో భారత్ ఆర్థిక వ్యవస్థ శరవేగంగా ముందుకు వెళ్తోందన్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలోని రెండో త్రైమాసికంలో 8.2 శాతం వృద్ధి రేటు నమోదయిందని గుర్తు చేశారు. ఇది ప్రపంచ ఆర్థిక వృద్ధిలో భారత్ చోదక శక్తిని నిరూపిస్తోందన్నారు. ఇది కేవలం నంబర్ మాత్రమే కాదని, మన బలమైన స్థూల ఆర్థిక వ్యవస్థకు సూచిక అని తెలిపారు. గరిష్ట వృద్ధి, కనిష్ట ద్రవ్యోల్బణానికి ఇండియా మోడల్‌గా నిలుస్తోందని చెప్పారు.

భారతదేశ అభివృద్ధిలో నారీ శక్తి పాత్ర ప్రశంసనీయమని మోదీ అన్నారు. ప్రతి రంగంలోనూ మన ఆడకూతుళ్లు తమదైన ముద్రవేసుకుంటున్నారని, ఆటంకాలు తొలగించుకుంటూ ముందుకు వెళ్తున్నారని, గగనతలంలోనూ తమ శక్తిసామర్థ్యాలను చాటుకుంటున్నారని ప్రశంసించారు.

మూడు రోజుల సమ్మిట్‌లో భాగంగా ప్రధాని ముగింపు ఉపన్యాసం చేశారు. కేంద్ర విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్, జమ్మూకశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా, నటులు హుగ్ గ్రాంట్, అమీర్ ఖాన్ తదితర ప్రముఖులు చివరిరోజు సమ్మిట్‌లో పాల్గొన్నారు.

# గ్లోబల్ సమ్మిట్ ఆర్థిక సదస్సే

మొదటి పేజీ తరువాయి...

ఉదయం 9 గంటలకు కార్యక్రమాలు మొదలవుతాయి. సాయంత్రం 6 గంటలకు ముగింపు కార్యక్రమం ఉంటుంది. ముగింపు కార్యక్రమంలో ఎవరెవరు పాల్గొంటారో తరువాత తెలియజేస్తామని చెప్పారు. తెలంగాణ రైజింగ్ గ్లోబెల్ సమ్మిట్ లో 6 ఖండాల్లోని 44 దేశాల నుంచి 154 మంది ప్రతినిధులు పాల్గొంటున్నట్లు ఉప ముఖ్యమంత్రి వివరించారు. ఒక్క అమెరికా నుంచే 46 మంది ప్రతినిధులు ఈ సమ్మిట్ లో పాల్గొంటున్నట్లు భట్టి విక్రమార్క వివరించారు. రాష్ట్రంలోని అన్ని రాజకీయ పార్టీలను ఈ కార్యక్రమానికి ఆహ్వానిస్తున్నాము. స్వయంగా అధికారులే వెళ్లి వారిని ఆహ్వానించడం జరుగుతుందని చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, నేను, సహచర మంత్రులు అందరం స్వయంగా వెళ్లి ముఖ్యుల ను ఆహ్వానించడం జరిగిందని భట్టి విక్రమార్క అన్నారు. అన్ని రాష్ట్రాలకు సమాచారం ఉండాలి అని.. అందరిని పిలవడం జరిగిందన్నారు. తెలంగాణ రైజింగ్ గ్లోబెల్ సమ్మిట్ - 2025 అనేది ప్రత్యేక సమ్మిట్. ఇన్వెస్టర్లు రాష్ట్రానికి రావాలన్న సదుద్దేశంతో చేస్తున్నట్లు ఆయన వివరించారు. ఈ సమ్మిట్ తెలంగాణ భవిష్యత్ కి సంబంధించినదిగా ఆయన అభివర్ణించారు. ఈ ఎకనమిక్ సమ్మిట్ రాష్ట్ర ప్రయోజనాలకు ఎతంగానో ఉపయోగపడుతుందని అన్నారు. ఎవరి స్థాయిలో వాళ్ళు సమ్మిట్ సక్సెస్ కి సహకరించాలని ఆయన పిలుపునిచ్చారు. ఎయిర్ లైన్స్ సమస్యకు వెసులుబాటు కలుగుతుందనే ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు. ఏమైనా ఇబ్బందులు తలెత్తితు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తామని చెప్పారు. ముఖ్యమైన వారికి ఇబ్బంది తలెత్తితే ప్రత్యేక విమానం ఏర్పాటు చేస్తామని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు.

# అభివృద్ధి చెందిన దేశాలతో తెలంగాణ పోటీ

మొదటి పేజీ తరువాయి...

తెలంగాణ ప్రగతి దేశంలో ఉన్న రాష్ట్రాలతో కాదు, ప్రపంచంలో అభివృద్ధి చెందిన దేశాలతో పోటీపడే విధంగా గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి సారధ్యంలో ఇందిరమ్మ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రణాళికాబద్దంగా వ్యవహరిస్తోంది .తెలంగాణ రాష్ట్రాన్ని భారత దేశంలోనూ, ప్రపంచ స్థాయిలో అగ్రస్థానంలో నిలిపేందుకు గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రైజింగ్ - 2047 విజన్ తో ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతోంది.2035 నాటికి తెలంగాణ ఆర్థిక వ్యవస్థను ఒక ట్రిలియన్ డాలర్ ఎకానమీగా వృద్ధి సాధించాలనే లక్ష్యంతో పనిచేస్తున్నాం. 2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్ల లక్ష్యం సాధించాలని ప్రభుత్వం ప్రణాళికలు రూపొందిస్తుందన్నారు. సమ్మిట్‌పై ఇండిగో విమానాల రద్దు ప్రభావం ఏమాత్రం చూపదని గౌరవ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిగారు దీనిపై ఎప్పటికప్పుడు వచ్చే అతిధులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పరిశీస్తున్నారని చెప్పారు.

# తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ కు తగిన స్థాయిలో ఏర్పాట్లు ఉండాలి

మొదటి పేజీ తరువాయి...

ఇతర కార్యక్రమాలకు సంబంధించి ప్రదర్శిం చనున్న డిజిటల్ స్క్రీనింగ్ ను వీక్షించారు. సమ్మిట్ ప్రాంగణంలో తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటు చేయాలని సీఎం అధికారులను ఆదేశించారు. అంతర్జాతీయ కంపెనీలకు చెందిన ప్రతినిధులు, కేంద్ర మంత్రులు, పలు రాష్ట్రాల ముఖ్యమంత్రులు, మంత్రులు, వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు సమ్మిట్‌కు హాజరవుతున్నందున వారికి స్వాగత ఏర్పాట్లు, వసతి, ఇతర సదుపాయాల విషయంలో తగు జాగ్రత్తలు వహించాలని సీఎం అధికారులకు సూచించారు. సీటింగ్, ఫైర్ సేఫ్టీ, వాహన రాకపోకలు, ఇంటర్నెట్ ఇలా ప్రతి అంశంలో తీసుకున్న జాగ్రత్తలపై అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. ప్రతి అంశంపైనా ముఖ్యమంత్రి అధికారులకు పలు సూచనలు చేశారు.

ప్రాంగణం మొత్తాన్ని గంటకుపైగా కలియతిరిగారు. సీఎం వెంట మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్యేలు మల్ రెడ్డి రంగారెడ్డి, కుందూరు జయ్‌వీర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సిరీస్ పట్టేశారు

- -విశాఖలో జరిగిన చివరి మ్యాచ్‌లో 9 వికెట్ల తేడాతో ఘన విజయం
- -270 పరుగులకు సఫారీల ఆలౌట్
- -39.5 ఓవర్లలోనే ఛేదించిన టీమ్ండియా
- -వన్డేల్లో తొలి సెంచరీ బాదిన యశస్వి జైశ్వాల్
- -సౌత్‌ఆఫ్రికాతో మూడు వన్డేల సిరీస్ 2 భారత్ కైవసం




హైదరాబాద్, డిసెంబరు 6 (ప్రజాకలం ప్రతినిధి) : సౌత్ ఆఫ్రికాతో మూడు వన్డేల సిరీ స్‌ను భారత్ 2 కైవసం చేసుకుంది. శనివారం విశాఖపట్నంలో జరిగిన ఆఖరి వన్డేలో 9 వికెట్ల తేడాతో మరో 10.1 ఓవర్లు మిగిలిఉండగానే లక్ష్యాన్ని ఛేదించి, ఘన విజయం సాధించింది. టాస్ గెలిచి ఫీల్డింగ్ ఎంచుకున్న ఇండియా.. సఫారీలను బ్యాటింగ్‌కు ఆహ్వానించింది. సఫారీలు 47.5 ఓవర్లలో 270 పరుగులకు ఆలౌటయ్యారు. ఈ లక్ష్యాన్ని టీమ్ండియా 39.5 ఓవర్లలోనే ఒకే ఒక వికెట్ కోల్పోయి ఛేదించింది. యశస్వి జైశ్వల్ 121 బంతుల్లో 116 పరుగులు చేసి వన్డేల్లో మొదటి సెంచరీ సాధించాడు. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గానూ నిలిచాడు. రోహిత్ శర్మ 73 బంతుల్లో 75 పరుగులు చేశాడు. రోహిత్ ఔటయ్యాక క్రీజులోకి వచ్చి న కోహ్లీ 45 బంతుల్లో 65 పరుగులతో స్కో ర్‌ను పరుగులు పెట్టించాడు. దీంతో భారత జట్టు 2 తేడాతో సిరీస్‌ను దక్కించుకుంది. రోహిత్, జైస్వాల్ తొలి వికెట్‌కు 155 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పారు. జైస్వాల్, కోహ్లి అభేద్యమైన రెండో వికెట్‌కు 84 బం తుల్లో 116 పరుగులు జోడించి భారత్‌కు ఘన విజయం అందించారు. టాస్ ఓడి బ్యా టింగ్‌కు దిగిన దక్షిణాఫ్రికా జట్టుకు ఓపెనర్ క్వింటన్ డి కాక్ అద్భుతమైన ప్రదర్శన ఇచ్చాడు. ఈ సిరీస్‌లో ఫామ్‌లో లేని డి కాక్ ఈ కీలక మ్యాలో 80 బంతుల్లోనే సెంచరీ పూర్తి చేశాడు. 89 బంతుల్లో 8 ఫోర్లు, 6 సిక్సర్లతో 106 పరుగులు చేశాడు. కెప్టెన్ టెంబా బావుమా (48 పరుగులు) తో కలిసి డి కాక్ 113 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పాడు. భారత బౌలింగ్ విభాగం అద్భు త ప్రదర్శన చేసింది. ముఖ్యంగా పేసర్ ప్రసి ద్ధ్ కృష్ణ, స్పిన్నర్ కుల్దీప్ యాదవ్ రాణించి చెరో 4 వికెట్లు తీశారు. ప్రసిద్ధ్ తన 29వ ఓవర్‌లో మాథ్యూ బ్రీట్జ్‌కే (ఎల్‌బీడబ్ల్యూ), గత మ్యాచ్ సెంచరీ హీరో ఐడెన్ మార్క్రమ్‌లను అవుట్ చేసి డబుల్ స్ట్రోక్ ఇచ్చాడు. ఆ తర్వాత డి కాక్ (106)ను కూడా అవుట్ చేసి సౌతాఫ్రికా వెన్ను విరిచాడు. స్పిన్నర్ కుల్దీప్ తన ఓవర్లలో డెవాల్డ్ బ్రెవిస్, మార్కో జాన్సె న్, కార్బిన్ బోష్, లుంగీ ఎన్గిడిలను అవుట్ చేసి మిడిల్, లోయర్ ఆర్డర్‌ను దెబ్బతీశాడు.

**స్కోరు బోర్డు**

భారత్: యశస్వి జైస్వాల్ (116బీ 12 ఫోర్లు, 2 సిక్సలు), రోహిత్ శర్మ (75, 7 ఫోర్లు, 3 సిక్సలు), విరాట్ కోహ్లి (65 నాటౌ ట్, 6 ఫోర్లు, 3 సిక్సులు) హాఫ్ సెంచరీలతో మెరిశారు.

సౌతాఫ్రికా: క్వింటన్ డికాక్ (106, 8 ఫోర్లు, 6 సిక్సులు), తెంబా బావుమా (48, 5 ఫోర్లు), డెవాల్ బ్రెవిస్ (29), మాథ్యూ బ్రిట్కీ (24), కేశవ్ మహరాజ్ (20 నాటౌ ట్), మార్కో యాన్సెన్ (17) పరుగులు చేశారు. భారత బౌలర్లలో కుల్దీప్ యాదవ్ 4, ప్రసిద్ధ కృష్ణ 4, హరదీప్ సింగ్, రవీంద్ర జడేజా చెరో వికెట్ పడగొట్టారు.

**యశస్వి తొలి సెంచరీ**

విశాఖ వేదికగా జరిగిన మూడో వన్డేలో యశస్వి జైశ్వాల్ తన కేరీర్‌లోనే వన్డే ఫార్మాట్‌లో తొలి శతకం బాదాడు. ఓపెనర్‌గా వ చ్చిన జైశ్వాల్.. 75 బంతుల్లో అర్ధ శతకం చేశాడు. మరో 30 బంతుల్లోనే మూడంకెల స్కోరు అందుకున్నాడు. ఈ మ్యాచ్‌లో సెంచరీ చేయడంతో మూడు ఫార్మాట్లలో శతకం చేసిన ఆరో భారత క్రికెటర్‌గా జైశ్వాల్ నిలిచాడు. సురేశ్ రైనా, రోహిత్ శర్మ, కేఎల్ రా హుల్, విరాట్ కోహ్లి, శుభ్‌మన్ గిల్ కూడా మూడు ఫార్మాట్లలో శతకాలు బాదారు.

**రోహిత్ శర్మ రికార్డు**

సఫారీలతో మూడో వన్డే ద్వారా రోహిత్‌శర్మ అంతర్జాతీయ క్రికెట్‌లో అన్ని ఫార్మాట్లలో కలిపి 20 వేల పరుగుల మైలు రాయిని పూర్తి చేసుకున్నాడు.



## గళం మీద కలం మాది

మీ ప్రాంతంలో ఏ సమస్యనైనా పరిష్కరించడానికి 'ప్రజాకలం' మీకు తోడుగా ఉంటుంది. మీ సమస్యల వివరాలను, ఫోటోలను మాకు వాట్సప్ ద్వారా పంపవచ్చు. లేదా ఫోన్లో వివరించవచ్చు. వాటిని బాధ్యుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తాం.

జగిత్యాల: 94403 52123
పెద్దపల్లి :9849007793,9121348522
మెట్‌పల్లి : 95535 39999
రుద్రంగి : 86888 05981
ఋగ్గారం : 99897 94948
గోదావరిఖని : 99899 35750
సిరిసిల్ల : 9014368563

◆ కరీంనగర్ ◆ జగిత్యాల ◆ పెద్దపల్లి ◆










## కాంగ్రెస్ కార్యాలయంలో అంబేద్కర్ వర్ధంతి వేడుకలు

మెట్ పల్లి:(కోరుట్ల) ప్రతినిధి డిసెంబర్ 06(ప్రజా కలం)డాక్టర్ బిఆర్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. వేడుకలలో బాగంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జువ్వాడి నర్సింగ్ రావు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. మెట్ పల్లి జువ్వాడి నర్సింగ్ రావు స్వగృహం, జువ్వాడి భవన్, కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్బంగా కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగ్ రావు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మెట్ పల్లి పట్టణంలో గల డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జువ్వాడి నర్సింగ్ రావుతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలి

### మెట్ పల్లి కాంగ్రెస్ పార్టీ పట్టణ మాజీ అధ్యక్షులు మహమ్మద్ ఖుతుబొద్దిన్ పాషా

మెట్ పల్లి:(కోరుట్ల) ప్రతినిధి డిసెంబర్ 06(ప్రజా కలం) భారత రాజ్యాంగ నిర్మాత, ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని మెట్ పల్లి కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు మహమ్మద్ ఖుతుబొద్దిన్ పాషా అన్నారు. శనివారం మెట్ పల్లి పట్టణంలో మండల పరిషత్ కార్యాలయ సమీపంలో గల అంబేద్కర్ పార్కులో అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు అనంతరంమెట్ పల్లి కాంగ్రెస్ పార్టీ పట్టణ మాజీ అధ్యక్షులు ఖుతుబొద్దిన్ పాషా మాట్లాడుతూ ప్రపంచంలోనే భారతదేశంలో అతిపెద్ద రాజ్యాంగం అమలు అవుతుందని అన్నారు. ఇది ప్రతి భారతీయుడు గర్వించ దగ్గ విషయమని అన్నారు. భారత రాజ్యాంగం అమలులోకి వచ్చినప్పటి నుంచి దేశ పాలన సుభిక్షంగా జరుగుతుందని అన్నారు. అన్ని వర్గాల ప్రజలకు అవసరమైన హక్కులు కల్పించబడ్డాయి అన్నారు. ప్రతీ ఒక్కరూ రాజ్యాంగాన్ని అనుసరిస్తూ రాజ్యాంగం సక్రమంగా అమలు అయ్యే విధంగా సహకరించాలని కోరారు.



## ఖని లో అంబేద్కర్ వర్ధంతి

### - సబ్బండ వర్గాల ఆశాజ్యోతి
### - హిందూ సమాజ మార్గ నిర్దేశకుడు డాక్టర్ అంబేద్కర్
### - విశ్వహిందూ పరిషత్ విభాగ్ కార్యదర్శి అయోధ్య రవీందర్



గోదావరిఖని, డిసెంబర్ 06: (ప్రజా కలం ప్రతినిధి)

డాక్టర్ భీమ్ రావు రామ్ జీ అంబేద్కర్ భారతజాతి మహోన్నత వ్యక్తి సబ్బండ వర్గాల ఆశాజ్యోతి కేవలం కొన్ని కులాలకి వర్గాలకు చెందిన నాయకుడు కాదు హిందు సమాజ మార్గ నిర్దేశకుడు అని, అంబేద్కర్ ఆశయ సాధన కోసం పని చేసేది ఆయన ఆలోచన విధానాన్ని పాటించేది కేవలం హిందూ సమాజం మాత్రమే అని విశ్వహిందూ పరిషత్ విభాగ్ కార్యదర్శి (జోనల్ జనరల్ సెక్రెటరీ) అయోధ్య రవీందర్ అన్నారు. శనివారం స్థానిక గోదావరిఖనిలోని కార్పొరేషన్ కార్యాలయం ముందుగల డాక్టర్ భీమ్ రావు రామ్ జీ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది.

ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అయోధ్య రవీందర్ విశ్వహిందూ పరిషత్ విభాగ్ కార్యదర్శి (జోనల్ జనరల్ సెక్రెటరీ) పాల్గొని మాట్లాడారు. డాక్టర్ భీమ్రావు రాంజీ అంబేద్కర్ దేశంలోని మహోన్నత వ్యక్తులలో ప్రముఖమైన వ్యక్తి అని రాజ్యాంగ నిర్మాత సబ్బండ వర్గాలకు ఆశా కిరణం అంబేద్కర్ అని అన్నారు. విశ్వహిందూ పరిషత్ అంబేద్కర్ ఆశయ సాధన కోసం సమాజాన్ని సంఘటన చేయడం కోసం పని చేస్తుందని అన్నారు. బోధించు సమీకరించు పోరాడు అనే నినాదంతో సమాజానికి మంచిని బోధిస్తూ సమాజాన్ని సంఘటన చేస్తూ దేశ వ్యతిరేకుల పైన పోరాడుతుందని అన్నారు. భారత రాజ్యాంగాన్ని గౌరవించి ఆచరణలో పాటించేది కేవలం హిందూ సమాజం మాత్రమే అని అన్నారు. మతం మారి క్రైస్తవంలోకి మారినప్పటికీ సమాజాన్ని మోసం చేస్తూ రాజ్యాంగాన్ని అవమాన పరుస్తూ క్రైస్తవ రిజర్వేషన్ అనుభవించకుండా ఎస్సీ రిజర్వేషన్ అనుభవించడం రాజ్యాంగాన్ని మోసం చేయడం అని అన్నారు. అలాంటి మోసగాళ్ళు ప్రస్తుతం ఆయన పేరు చెప్పుకుని పబ్బం గడుపుతున్నారని ఆయన అన్నారు. భారత రాజ్యాంగాన్ని అవమాన పరుస్తూ రాజ్యాంగ వ్యతిరేక కార్యక్రమాలు చేస్తూ తుపాకీ గొట్టం ద్వారా రాజ్యాన్ని రాజ్యాధికారాన్ని సాధిస్తామని హింసకు పాల్పడుతున్న వ్యక్తులు ఈ రోజున రాజ్యాంగాన్ని మేము రక్షిస్తున్నాం అని చెప్పడం సిగ్గుచేటు అని ఆయన పేర్కొన్నారు.అంబేద్కర్ రాసిన భారత రాజ్యాంగాన్ని గౌరవించేది హిందూ సంస్థలు హిందూ వాదులు హిందూ సమాజం మాత్రమే ఆచరిస్తూ గౌరవిస్తుందని పాటిస్తుందనీ తెలిపారు. అంబేద్కర్ కేవలం ఒక జాతికి ఒక కులానికి చెందిన నాయకుడు కాదని భారత జాతి యొక్క సంపదని కొన్ని కులాలకు ఆయన అంకితం చేయకుండా సమాజం మొత్తానికి నాయకునిగా గౌరవించుకోవాల్సిన బాధ్యత సమాజం పైన ఉందని జాతి నాయకునిగా కాకుండా భారతజాతి నాయకునిగా కార్యక్రమాలు చేపట్టే బాధ్యత ప్రభుత్వాలపై ఉందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ నగర కార్యదర్శి మునిగాల సంపత్, బజరంగ్దళ్ జిల్లా కన్వీనర్ ముష్కె సంపత్ యాదవ్, మునుకుంట్ల శ్రీనివాస్, కొండపర్తి లింగన్న, మ్యాడ్గోని రవీందర్, కుంబార్ దిగంబర్, మద్దెల శ్రీనివాస్, చక్రపాణి, కొరివి వెంకటేష్, పొన్నం అంజయ్య, బర్ల చంద్రశేఖర్, గిరి, దబ్బెట కిరణ్, విజ్ఞ రామస్వామి, విశ్వహిందూ పరిషత్ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



## బంటుపేట యువసేన ఆధ్వర్యంలో అంబేడ్కర్ వర్ధంతి వేడుకలు..

మెట్ పల్లి:(కోరుట్ల) ప్రతినిధి డిసెంబర్ 06(ప్రజా కలం)బంటుపేట యువసేన ఆధ్వర్యంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని బంటుపేట కాలని లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ. అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ద్వారా బడుగు బలహీన వర్గాల ప్రజలు గౌరవంగా జీవిస్తున్నారన్నారు.బడుగులు రాజ్యాధికారం చేపట్టినప్పుడే ఆయన ఆలోచనలు అమలైనట్లని బడుగుల రాజ్యాధికారం దిశగా అడుగులు వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మెట్‌పల్లి పట్టణ మాలల ఐక్యత సంఘం ప్రధాన కార్యదర్శి బిట్లుగు కార్తీక్, బంటుపేట నాయకులు కారం, నరేష్,గుమ్మడి విక్రమ్, కారం రాజేందర్, కంబ అశోక్, సొగల మల్లేష్ పాల్గొన్నారు.

## ఆయిల్ ఫామ్ మొక్కలు నాటే కార్యక్రమం

### -జిల్లా ఉద్యానవన, పట్టు పరిశ్రమ అధికారి శ్యాంప్రసాద్ ఆధ్వర్యంలో

ఎండపల్లి, డిసెంబర్ 06 : ( ప్రజా కలం ప్రతినిధి )

జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గం ఎండపల్లి మండలం అంబారిపేట గ్రామం లో జిల్లా ఉద్యానవన మరియు పట్టు పరిశ్రమ అధికారి



శ్యామ్ ప్రసాద్ ఆధ్వర్యం లో అయిల్ పామ్ మొక్కలు నాటే కార్యక్రమం శనివారం రోజున ఎండపల్లి మండలం లోని అంబరిపేట గ్రామం లో 4 ఎకరాల లో రైతు అంబాలా ప్రదీప్ రెడ్డి అయిల్ పామ్ సాగు చేయటం జరిగింది అలాగే జిల్లా లో మొత్తం శనివారం రోజున 23 ఎకరాల అయిల్ పామ్ మొక్కలు నాటడం జరిగింది. రైతులు అందరు ఎక్కువ అయిల్ పామ్ సాగు చేయాలనీ రైతు నిరంతరం ఆదాయం పొందాలని తెలపటం జరిగింది. ఈ కార్య క్రమం లో ధర్మపురి డివిజన్ ఉద్యానవన అధికారి అర్చన, ఉద్యాన విస్తరణ అధికారీ వంశీ కృష్ణ, ప్రభాకర్, లోహియా మేనేజర్ భరత్, సిగ్నెట్ మేనేజర్ దేవేందర్, ఫీల్డ్ ఆఫీసర్ యోహాను ఆయిల్ ఫామ్ సాగు చేసే రైతులు తదితరులు పాల్గొన్నారు.

## కార్యనిర్వహణాధికారి అభినందనలు తెలిపిన నాయకులు



గోదావరిఖని, డిసెంబర్ 06: (ప్రజా కలం ప్రతినిధి)

పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయం కు కార్యనిర్వహణాధికారి గా బండి ప్రకాష్ ను నియమించిన సందర్భంగా శనివారం కలెక్టరేట్ లో ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షులు మద్దెల దినేష్, రామగుండం నగర సమితి ఏఐటియుసి వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం ఎ. సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు తొడుపునూరి రమేశ్ కుమార్ లు పూల గుచ్చం అందించి, శాలువా కప్పి అభినందనలు తెలిపారు. జిల్లాలోని రెవెన్యూ డిపార్ట్మెంట్ లో రెవెన్యూ ఇన్స్పెక్టర్ నుంచి అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ గా అంచెలంచెలుగా ఎదిగి జిల్లా కలెక్టర్ కార్యాలయం కు కార్యనిర్వహణాధికారి గా బాధ్యతలు స్వీకరించిన ప్రకాశ్ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు చేపట్టాలని వారు ఆకాంక్షించారు.

## ప్రజలకు భద్రత, మనోధైర్యం కల్పించడమే మా లక్ష్యం

### - వన్ టౌన్ సిఐ ఇంద్రసేనారెడ్డి

గోదావరిఖని, డిసెంబర్ 06: (ప్రజా కలం ప్రతినిధి)

గోదావరిఖని 1 టౌన్ పరిధిలో బాంబు స్క్వాడ్, జాగిలాలతో ప్రజల భద్రత మనోధైర్యం కల్పిస్తూ విస్తృత తనిఖీలు చేపట్టారు బ్లాక్ డే సందర్భంగా గోదావరిఖని 1 టౌన్ పోలీసులు అలర్ట్ అయ్యారు. శనివారం వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి ఆధ్వర్యంలో పట్టణం లో విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. పారిశ్రామిక నగరంలో రద్దీగా ఉండే ప్రాంతాలలో పోలీసులు బాంబు స్క్వాడ్, జాగిలాలతో తనిఖీలు చేపట్టారు. జనసంచారం ఎక్కువగా ఉండే ఏరియాలలో పోలీసులు అడుగడుగునా సోదలు జరిపారు. పట్టణంలోని గోదావరిఖని బస్టాండ్, ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి, లక్ష్మి నగర్ వ్యాపార సముదయాలలో, రమేష్ నగర్, అడ్డగుంట పల్లి తోపాటు నగరంలోని వివిధ ప్రాంతాలలో పోలీసులు ముమ్మరంగా తనిఖీలు నిర్వహించారు. ప్రతి ప్రాంతాన్ని క్షుణ్ణంగా సోదా చేశారు. అదేవిధంగా నిత్యం రద్దీగా ఉండే దుకాణ సముదాయాల ప్రాంతాల్లో నిలిచి ఉన్న వాహనాలను బాంబు స్క్వాడ్‌తో తనిఖీలు చేపట్టారు. బస్టాండ్ ప్రాంతాన్ని బాంబు స్క్వాడ్ సిబ్బంది తనిఖీలు జరిపి, అనుమానం వచ్చిన వస్తువులను, బ్యాగ్ లను జాగిలాలతో సోదాలు చేశారు. ఈ తనిఖీ లలో పోలీస్ స్టేషన్ సిబ్బంది, బాంబు స్క్వాడ్, డాగ్ స్క్వాడ్ సిబ్బంది పాల్గొన్నారు.



## ఫైనాన్స్ మేనేజర్ ను సన్మానించిన ఏఐటియుసి నాయకులు

గోదావరిఖని, డిసెంబర్ 06: (ప్రజా కలం ప్రతినిధి)

సింగరేణి ఆర్జీ వన్ ఏరియా లోని ఆడిట్ డిపార్ట్మెంట్ లో డిప్యూటీ ఫైనాన్స్ మేనేజర్ గా పని చేస్తున్న పాకాల మోహన్ రావు జైపూర్ పవర్ ప్లాంట్ కు బదిలీ ఐన సందర్భంగా శనివారం సింగరేణి ఆర్జీ వన్ కార్యాలయం లో సింగరేణి గుర్తింపు సంఘం ఏఐటియుసి నాయకులు పూల గుచ్చం అందించి శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి ఆర్జీ వన్ బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషం, అర్జీ వన్ జి.ఎం.ఆఫీస్ ఏఐటియుసి డిపార్ట్మెంట్ కార్యదర్శి ఇజ్జగిరి రాజు తో పాటు సిబ్బంది బి.పద్మ, జి. సుజిత్ కుమార్, వినోద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# అణగారిన వర్గాల హక్కులు, అభ్యున్నతి కోసం

అణగారిన వర్గాల హక్కులు, అభ్యున్నతి కోసం పోరాడిన యోధుడు డాక్టర్ భీమ్‌రావ్ అంబేద్కర్.ఆయన భీంరావ్ రాంజీ అంబేద్కర్ "బాబాసా హెబ్" అని ప్రసిద్ధి పొందారు. ధర్మశాస్త్ర పండితుడిగా, భారత రాజ్యాంగ నిర్మాత గా, రాజకీయ నాయకునిగా, స్వంతంత్ర భారత తొలి న్యాయ శాఖా మంత్రి గా, స్వాతంత్ర్యోద్యమ దళిత నాయకునిగా, వృత్తి రీత్యా న్యాయవాదిగా,అణగారిన వర్గాల హక్కులు, అభ్యున్నతి కోసం పోరాడిన యోధునిగా భారతదేశానికి సేవాలందిచారు అంబెడ్కర్. భీంరావ్ రాంజీ అంబేద్కర్ 1891 సంవత్సరం ఏప్రిల్ 14 నాడు అప్పటి సెంట్రల్ ప్రావిన్సెస్ లో సైనిక స్థావరమైన మహోం అను ఊరిలో (ఇప్పటి మధ్యప్రదేశ్ లో) రాంజీ మలోజీ సాక్పాల్ మరియు భీమాబాయ్ దంపతుల 14 వ మరియు చివరి సంతానంగా జన్మించాడు. అతని కుటుంబం ఆధునిక మహారాష్ట్ర లోని రత్నగిరి జిల్లాలో అంబావడే పట్టణం (మందనగడ్ తాలూకాలో) వారు కావున మరాఠీ నేపథ్యం కలవారు. వీరు మహర్ కులానికి చెందినవారు కావున అంటరాని వారిగా సామాజిక మరియు ఆర్థికఇబ్బం దులకు గురి అయ్యారు. బ్రిటీష్ ఈస్ట్ భారతదేశం కంపెనీ యొక్క సైన్యం లో అంబేద్కర్ పూర్వికులు పనిచేశారు. వీరి తండ్రి భారత సేవలు మోహో సైనిక స్థావరంలో బ్రిటీష్ సైన్యంలో పనిచేశాడు. .బాల్యంలోనే అడుగడుగునా బాధలకు, అవమానాలకు గురియై, బీదరికాన్ని ఎదు ర్కొంటూ స్వయంకృషితో, స్వీయప్రతిభతో స్వతంత్ర భారతదేశంలో కేంద్రమంత్రి పదవిని అలంకరించిన మహామనీషి శ్రీ బాబాసాహెబ్ అంబేద్కర్. లోకమాన్య బాలగంగాధర తిలక్, మహర్షి కార్వే వం టి అగ్రనాయకులు జన్మించిన మహారాష్ట్రం లోని రత్నగిరి జిల్లాలో, మందన్‌గాడ్ పట్టణానికి దగ్గరున్న అంబావాడే గ్రామంలో మెహర్ కులానికి చెందిన, రాంజీ సక్‌పాల్, భీమాబాయి దంపతుల 14వ సంతానంగా జన్మించిన వాడు అంబేద్కర్. భీమ్‌రావ్ ను తండ్రి చాలా క్రమశిక్షణతో పెంచాడు. బాల భీమ్‌రావ్ ప్రతిదినం రామాయణ, భారత, తుకారం, మోరోపంత్ ల భజన గీతాలు గానం చేసేవారు. ఆ కుటుంబం శాకాహారం మాత్రమే సేవించేది. మెహర్లను అస్పృశ్యులుగా పరిగణించిన కాలమది. వేసవిసెలవుల్లో మామగారున్న గోరెగావ్ కు భీమ్‌రావ్, అన్న, మేనల్లుళ్ళతో పాటు వెళ్ళాడు. అనుకున్నట్లు, మామ స్టేషన్‌కు రాలేకపోయారు. స్టేషన్ నుండి, గ్రామానికి వెళ్ళటానికి బండిని కుదుర్చుకున్నారు. కొంత దూరం వెళ్లిన తర్వాత బండివాడికి, వీళ్ళు మెహర్ కులస్థులని తెలిసింది. అందరినీ బండి నుండి దిగమన్నాడు. ఎండాకాలం. పిల్లలు ఆ బండివాణ్ణి బతిమాలు కొన్నారు. రెండింతలు బాడుగ ఇస్తామన్నారు. భీమ్‌రావ్ అన్న బండి తోలేటట్లు, బండివాడు నడచి వచ్చేటట్లు మాట్లాడుకున్నారు. ఆకలి దప్పులతో అలమటిస్తూ అర్ధరాత్రికి గోరేగావ్ చేరారు పిల్లలు. వీధికుళాయి నీరు తాగుతూ వున్న భీమ్‌రావ్ ను కొట్టి మంచినీరు త్రాగకుండా గెంటివేశారు. కులంపేర భీమ్‌రావ్ ను అవమానాలకు గురిచేశారు. రామ్‌జీ, సతారా వదలి పిల్లల చదువుకోసం బొంబాయి చేరారు. భీమ్‌రావ్ ఎల్ఫిన్‌స్టన్ హైస్కూల్ లో చేరి మెట్రిక్యులేషన్ పాసయ్యారు. సంస్కృతం చదువు కోవాలని ఆశించారు. కులం అడ్డు వచ్చింది. ఇష్టంలేకున్నా పర్షియన్ భాష చదివారు. 16వ ఏటనే పెద్దలు అతనికి పెళ్ళి చేశా రు. బరోడా మహారాజు శాయాజీరావ్ గైక్వాడ్ ఇచ్చిన 25 రూపాయల విద్యార్థి వేతనంతో 1912లో బి.ఏ. పరీక్షల్లో నెగ్గారు. పట్టభద్రుడైన వెంటనే బరోడా సంస్థానంలో ఉద్యోగం లభించింది. కాని పై చదువులు చదవాలన్న పట్టుదలవల్ల ఉద్యోగంలో చేరలేదు. మహారాజుకు తన కోరికను తెలిపారు. విదేశంలో చదువు పూర్తిచేసిన తరువాత బరోడా సంస్థానంలో పదేళ్లు పనిచేసే షరతుపై 1913లో రాజాగారి ఆర్థిక సహాయం అందుకొని కొలంబియా విశ్వవిద్యాలయం చేరారు. 1915లో ఎం.ఏ. 1916లో పి.హెచ్.డి. డిగ్రీలను సంపాదించారు. ఆనాటి సిద్ధాం త వ్యాసమే పదేళ్ల తర్వాత "ది ఎవల్యూ షన్ ఆఫ్ ప్రొవిన్షియల్ ఫైనాన్సస్ ఇన్ ఇండియా" అను పేరుతో ప్రచురించబ డినది. 1917 లో డాక్టర్ అంబేద్కర్‌గా స్వదేశం వచ్చారు. అప్పటికాతని వయస్సు 27 ఏళ్లు. అస్పృశ్యుడొకడు అంతగొప్ప పేరు సంపాదించుకోవటం ఆనాటి అగ్రవర్ణాలవారికి ఆశ్చర్యం కల్గించింది. మహారాజాగారి మిలిటరీ కార్యదర్శి అయ్యాడు. కాని ఆఫీసులో నౌకర్లు కాగితాలు ఆయన బల్లపై ఎత్తివేసేవారు! కొల్హాపూర్ మహారాజు సాహూ మహరాజ్ అస్పృశ్యతా నివారణకెంతో కృషి చేస్తుండేవాడు. మహారాజా సహాయంతో అంబేద్కర్ 'మూక నాయక్' అనే పక్షపత్రిక సంపాదకత్వం వహించారు. 32 సంవత్సరాల వయసులో డా.అంబేద్కర్, బార్-అట్-లా, కొలంబియా విశ్వవిద్యాలయం నుండి పి.హెచ్.డి. లండన్ విశ్వవిద్యాలయం నుండి డి.ఎస్.సి పట్టాలను పొందాడు. కాని ఆఫీసు జవానులు కూడా ఈయనను అస్పృశ్యుడుగా చూచారు. 1927లో మహద్‌లో దళిత జాతుల మహాసభ జరిగింది. మహారాష్ట్ర గుజరాత్‌ల నుండి కొన్ని వేలమంది వచ్చారు. మహద్ చెరువులోని నీటిని త్రాగుటకు వీలు లేకుండ ఉండేది,అంటరానివారికి ఆ చెరువులో ప్రవేశం లేదు. అంబేద్కర్ నాయకత్వంలో వేలాదిమంది చెరువు నీరు స్వీకరించారు. ఈ సంఘటన మహారాష్ట్రంలో సంచలనం కలిగించింది. 1927లో అంబేద్కర్ 'బహిష్కృత భారతి' అనే మరాఠి పక్ష పత్రిక ప్రారంభించారు. ఆ పత్రికలో ఒక వ్యాసం వ్రాస్తూ అంబేద్కర్ ఇలా అన్నాడు: తిలక్ గనుక అంటరానివాడుగ పుట్టివుంటే 'స్వరాజ్యం నా జన్మ హక్కు'అని ఉండడు. 'అస్పృశ్యతా నివారణే నా ధ్యేయం, నా జన్మ హక్కు' అని ప్రకటించి ఉండేవాడని వ్రాశారు. అంటే ఆనాడు అంబేద్కర్ కులతత్వవాదుల బాధను ఎంతగా అనుభవించాడో తెలుస్తుంది. 1927లో ఛత్రపతి శివాజీ త్రిశతి జయంతి ఉత్సవాలు మహారాష్ట్ర అంతటా గొప్పగా జరిగాయి. అంబేద్కర్ ను సాదరంగా ఆహ్వానించాడు కొలాబాలోని ఉత్సవ సంఘాధ్యక్షుడైన బ్రాహ్మణుడైన పలాయ శాస్త్రి. ఆ ఉత్సవాలలో ప్రసంగిస్తూ అంబేద్కర్ పీష్వాల సామ్రాజ్య పతనానికి ముఖ్యకారణం అస్పృశ్యతను పాటించడమే అన్నారు. 1927 డిసెంబర్ 25న అంబేద్కర్ 'మనుస్మృతి'ని బహిరంగంగా కాల్చటం మరో సంచలనం కల్గించింది. ఆ విషయంగా మాట్లాడుతూ సవర్ణ హిందువుల దృష్టిని బలవంతాన ఆకర్షించడానికి అపుడపుడు అలాంటి తీవ్ర చర్యలు అవసరమవుతాయన్నారు. అంతేకాదు, మనుస్మృతి లోని అన్ని భాగాలు నిందనీయాలు కావు అన్నారు. 1931లో రెండవ రౌండ్ టేబిల్ సమావేశ సన్నాహాల సందర్భంగా అంబేద్కర్ గాంధీజీని కలుసుకున్నారు. "ఏ దేశంలో లేదా ఏ మతంలో తమను కుక్కలకన్నా, పిల్లులకన్నా హీనంగా చూస్తున్నారో అదేశాన్ని గురించి తానే విధంగాను భావించలేను అంటూ గాంధీజీ, 'ఐ హేవ్ నో హోమ్ ల్యాండ్'"అని చాటి చెప్పారు. ఆ తర్వాత రౌండుటేబుల్ సమావేశాలకు లండన్ వెళ్లారు. 1932లో బ్రిటీష్ ప్రభుత్వం కమ్యూనల్ అవార్డును ప్రకటించింది. దాని ప్రకారం అస్పృశ్యులకు ప్రత్యేక స్థానాలు లభించాయి. ఎరవాడ జైలులో వున్న గాంధీజీ నిరాహారదీక్ష ప్రారంభించారు. "మహాత్ములు వస్తుంటారు. పోతుంటారు. అంటరాని వారు మాత్రం అంటరాని వారుగానే వుంటున్నారు." అన్నాడు అంబేద్కర్. కొన్ని సంవత్సరాలు అస్పృశ్యతా నివారణ కోసం దళిత జాతుల హక్కుల కోసం పోరాటం సాగించాడు. భారతదేశానికి స్వాతంత్ర్యం రావటం, రాజ్యాంగ పరిషత్తు సభ్యుడుగ అంబేద్కర్ విశేష శ్రమవహించి రాజ్యాంగం రచించటం ఆయన శేష జీవితంలో ప్రముఖమైన ఘట్టం. టి.టి కృష్ణమాచారి (కేంద్రమంత్రి) ఒకమారు రాజ్యాంగ పరిషత్తులో మాట్లాడుతూ 'రాజ్యాంగ రచనా సంఘంలో నియమింపబడిన ఏడుగురిలో ఒకరు రాజీనామా చేశారు. మరొకరు మరణించారు. వేరొకరు అమెరికాలో వుండి పోయారు. ఇంకొకరు రాష్ట్ర రాజకీయాలలో నిమగ్నులయ్యారు. ఉన్న ఒక్కరిద్దరు ఢిల్లీకి దూరంగా ఉన్నారు. అందువల్ల భారత రాజ్యాంగ రచనా భారమంతా డా.అంబేద్కర్ మోయవలసి వచ్చింది. రాజ్యాంగ రచన అత్యంత ప్రామాణికంగా వుంటుందనటంలో ఏలాంటి సందేహం లేదు, అన్నారు. అంబేద్కర్ తన 56 ఏట సారస్వత బ్రాహ్మణ కుటుంబానికి చెందిన కుమారి శారదా కబీర్ ను పెళ్లి చేసుకున్నాడు. మొదటి భార్య 1935లో మరణించింది. కేంద్ర మంత్రి మండలిలో న్యాయశాఖ మంత్రిగా వుండి 1951 అక్టోబర్ లో మంత్రి పదవికి రాజీనామా చేశారు. 1956 అక్టోబర్ 14న నాగ్ పూర్ లో అంబేద్కర్ బౌద్ధమతాన్ని స్వీకరించారు. గాంధీజీతో అనేక విషయాలలో భేదించినా తాను మతం మారదలచుకున్నప్పుడు మాత్రం దేశానికి చాలా తక్కువ ప్రమాద కరం అయినదానినే ఎన్నుకుంటానని, బౌద్ధం భారతీయ సంస్కృతిలో భాగమని, ఈ దేశ చరిత్ర సంస్కృతులు, తన మార్పి డివల్ల దెబ్బతినకుండా చూచానన్నారు. హిందువుగా పుట్టిన అంబేద్కర్ హిందువుగా మరణించలేదు. నిరంతర కృషితో సాగిన ఆయన జీవితం ఉద్యమాలకు వూపిరిపోసింది.

## పలు ప్రాంతాల్లో కలెక్టర్ పర్యటన

సిద్దిపేట : సాధారణ గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రక్రియలో భాగంగా జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ కె. హైమావతి పలు పర్యటనలు చేసారు. మద్దూరు మండలంలోని మద్దూరు, రేబర్తి గ్రామాలు దుల్మిట్ట మండలంలోనీ బైరాన్ పల్లి, దుల్మిట్ట, కొండాపూర్ గ్రామాలు మరియు అక్కన్న పెట మండలంలో రామవరం గ్రామపంచాయతిల లో నామినేషన్ ప్రక్రియను జిల్లా ఎన్నికల అధికారి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. మద్దూరు క్లస్టర్ లో మద్దూరు, గాగిల్లాపూర్, నర్సాయి పల్లి. రేబర్తి క్లస్టర్ లో రేబర్తి, వంగపల్లి, వల్లాం పట్ల. బైరాన్ పల్లి క్లస్టర్ లో బైరాన్ పల్లి, బెక్కల్, తోర్నాల. దుల్మిట్ట క్లస్టర్ లో దుల్మిట్ట, జాలపల్లి, లింగాపూర్. కొండాపూర్ క్లస్టర్ లో కొండాపూర్, కోటిగల్, దుబ్బతండ, హనుమ తండా, రెడ్నాయక్ తండా. రామవరం క్లస్టర్ లో రామవరం, పోతారం సవాలాల్ మహరాజ్ తండా గ్రామాల నామినేషన్ స్వీకరిస్తునట్లు అధికారులు కలెక్టర్ కి తెలిపారు.



# పాత బాపు సెట్ చూపు సజీవం..!

- అనారోగ్యంతో మృతి చెందిన బాపు సేటు
- 50 ఏళ్లుగా కిరాణం వ్యాపారం
- నేత్రదానం చేసిన కుటుంబం
- సేకరించిన ఎల్వీ ప్రసాద్ ఐ బ్యాంక్ టెక్నీషియన్
- అభినందించిన సదాశయ ఫౌండేషన్



గోదావరిఖని, డిసెంబర్ 06 (ప్రజా కలం ప్రతినిధి)

పెద్దపల్లి జిల్లా గోదావరిఖని కళ్యాణ్‌నగర్‌కు చెందిన సీనియర్ కిరాణా వ్యాపారి పాత బాపు సెట్(82) అనారోగ్యంతో శుక్రవారం కన్నుమూ శారు.

దుఃఖంలో ఉన్న కుటుంబ సభ్యులు మానవతా విలువలను చాటుతూ ఆయన నేత్రాలను దానం చేయడంతో, ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించారు. సుమారు 50 ఏళ్లుగా గోదావరిఖనిలో కిరాణా వ్యాపారం చేస్తూ స్థానికులతో ఆప్యాయ బంధం నెలకొల్పుకున్న బాపు సేటు మరణంతో పరిసరాలన్నీ విషాదవా తావరణంలో మునిగాయి.

సమాచారం అందుకున్న ఎల్వీ ప్రసాద్ ఐ బ్యాంక్ టెక్నీషియన్ ప్రదీప్ నాయక్, స్థానిక జీజీహెచ్ ఆస్పత్రిలో కార్నియాలను సేకరించి హైదరాబాద్‌కు తరలించారు.

నేత్రదానానికి ముందుకొచ్చిన పెద్ద కోడలు హారిక, కొడుకులు కోడళ్ళు ప్రకాశ్ సంతోషీ, నగేష్ విజయ, కూతుళ్లు అల్లుళ్లు సరళ సుదర్శన్, రజిని - విష్ణుతో పాటు మనుమలు, మనుమరాళ్లను సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు శ్రవణ్ కుమార్, కార్యదర్శి లింగమూర్తి, ప్రతినిధులు సానా రామకృష్ణా రెడ్డి, నూక రమేష్, లగిశెట్టి చంద్రమౌళి, మారెల్లి రాజిరెడ్డి, భీష్మాచారి, కే ఎస్.వాసు, జిల్లా మహిళా అధ్యక్షురాలు వెల్ది కవిత, 8వ కాలనీ అధ్యక్షులు అనంతరాములు, రామన్న, చంద్రశేఖర్ తోపాటు స్థానిక వ్యాపారస్తులు అభినందించారు. బాపు సేటు అకాల మరణం పట్ల ప్రగాఢ సానుభూతిని ప్రకటించారు.

## కోర్టు స్థలాన్ని పరిశీలించిన హైకోర్టు జడ్జి జస్టిస్ లక్ష్మీనారాయణ



పెద్దపల్లి,డిసెంబర్ 06:(ప్రజాకలం జిల్లా ప్రతినిధి)

పెద్దపల్లి జిల్లా న్యాయవ్యవస్థకు కీలక పరిణామం చోటుచేసుకుంది. జిల్లా కోర్టు భవన సముదాయం నిర్మాణం కోసం కేటాయించిన స్థలాన్ని తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి,జిల్లా పోర్ట్ ఫోలియో జడ్జి జస్టిస్ అలిశెట్టి లక్ష్మీనారాయణ శనివారం పరిశీలించారు.జిల్లా కేంద్రానికి సమీపంలో రాఘవపూర్ గ్రామ పరిధిలోని సర్వే నంబర్ 1072లో నూతన కోర్టు భవనాల కోసం 10 ఎకరాల సువిశాలమైన స్థలాన్ని ప్రభుత్వం కేటాయించిన సంగతి తెలిసిందే.జిల్లా కోర్టు భవన నిర్మాణ ప్రక్రియలో భాగమైన ఈ పర్యటనకు ప్రాధాన్యత సంతరించుకుంది.స్థలాన్ని పరిశీలించిన జస్టిస్ లక్ష్మీనారాయణ,హైకోర్టు జడ్జిలు పుల్ల కార్తీక్, శ్రీనివాసరావు,జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీత కుంచాల మరియు రెవెన్యూ,పోలీస్ శాఖల ఉన్నతాధికారులతో కలిసి కేటాయించిన మొత్తం10 ఎకరాల స్థలంలో కాలినడకన తిరుగుతూ వివరాలు తెలుసుకున్నారు. ముఖ్యంగా,కోర్టు సముదాయానికి కేటాయించిన స్థలం యొక్క భౌగోళిక పరిస్థితులు,చుట్టూ ఉన్న రహదారులు,భవిష్యత్తులో న్యాయవాదులకు,కక్షిదారులకు రవాణా సౌకర్యాల గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు.పెద్దపల్లి బస్టాండ్ నుండి రంగంపల్లిలోని ప్రస్తుత జిల్లా కోర్టుకు ఉన్న దూరం,అలాగే బస్టాండ్ నుండి రాఘవపూర్‌లోని కొత్త స్థలానికి ఉన్న దూరం వంటి రవాణా సంబంధిత అంశాలపై ఆయన ప్రత్యేకంగా వివరాలు సేకరించారు.స్థల కేటాయింపు ప్రక్రియ వివరాలను,ముఖ్యంగా రెవెన్యూ పరంగా గొల్లకుర్మల సంఘాలకు భూమి బదులు భూమి ఇచ్చేందుకు హామీ ఇవ్వడం వంటి అంశాలను తహసీల్దార్ దండిగ రాజయ్య యాదవ్ జడ్జి కి వివరించారు.

కోర్టు ఆవరణలో మొక్క నాటిన జడ్జి

స్థల పరిశీలన అనంతరం జస్టిస్ లక్ష్మీనారాయణ పెద్దపల్లిలోని ప్రస్తుత జిల్లా కోర్టును కూడా సందర్శించారు.న్యాయవ్యవస్థకు భవిష్యత్తులో మరింత సేవలు అందించే ఉద్దేశంతో కోర్టు ఆవరణలో మొక్కను నాటారు.ఈ పర్యటనలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీత కుంచాల,ఆర్డీవో బొద్దుల గంగయ్య,పెద్దపల్లి జోన్ డీసీపీ భూక్యా రామ్ రెడ్డి,పెద్దపల్లి ఏసీపీ గజ్జి కృష్ణ యాదవ్,తహసీల్దార్ దండిగ రాజయ్య యాదవ్,పెద్దపల్లి బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లకిడి భాస్కర్,ప్రధాన కార్యదర్శి కోటగిరి శ్రీనివాస్ తో పాటు పలువురు న్యాయవాదులు,రెవెన్యూ,పోలీస్ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ ఆధ్వర్యంలో బీమా చెక్కు అందజేత

### -కంపెనీ డీజీఎం గంగుల సతీష్ కుమార్ ద్వారా నామిని మాదాసు సునిత కు 5,73,750 చెక్కు అందజేత




ఎండపల్లి, డిసెంబర్ 06 : ( ప్రజా కలం ప్రతినిధి )

శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ పెద్దపల్లి బ్రాంచ్ ఆధ్వర్యంలో బీమా చెక్కు అందజేత జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గం ఎండపల్లి మండలం చర్లపల్లి గ్రామానికి చెందిన మాదాసు మల్లయ్య శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ డీఈవో చంద్రమౌళి ద్వారా ఏఐపి 32705/- రూపాయల పాలసీ తీసుకోవడం జరిగింది.

పాలసీ తీసుకున్న 7 నెలల కు మాదాసు మల్లయ్య అనారోగ్య సమస్య తో మరణించడం జరిగింది. ఇందుకు గాను శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ ద్వారా మంజూ రు అయిన 5,73,750/- రూపాయల చెక్కుని నామిని అయిన మాదాసు సునీత కు కంపెనీ డీజీఎం గంగుల సతీష్ కుమార్ ద్వారా అందించడం జరిగింది.

ఈ కార్యక్రమం లో ఆర్ఎం వెంకట్రాజం, బ్రాంచ్ మేనేజర్ మహేందర్, సేల్స్ మేనేజర్ నరేష్, డెవలప్మెంట్ ఆఫీసర్స్ చంద్రమౌళి, నరసింహం, సేల్స్ ఆఫీసర్స్ సింహాచలం జగన్, మోతె వెంకటేష్, క్యాతం యోనా తదితరులు పాల్గొన్నారు.

## ఏ బి ఏ పి జాతీయ పి ఆర్ ఓ రవిరాజ కి ఖనిలో ఘన స్వాగతం

గోదావరిఖని, డిసెంబర్ 06 : (ప్రజా కలం ప్రతినిధి)

శనివారం అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ జాతీయ పి ఆర్ ఓ రవిరాజా గోదావరిఖనికి విచ్చేసిన సందర్భంగా ఏ బి ఏ పి రాష్ట్ర గౌరవ అధ్యక్షులు చల్లా రవీందర్ రెడ్డి, రాష్ట్ర పి ఆర్ ఓ జనగామ తిరుపతి లు ఘన స్వాగతం పలికారు అనంతరం గోదావరిఖని శ్రీకోదండ



రామాలయం ఆవరణలోని శ్రీఅయ్యప్ప స్వామి ఆలయంలో రవిరాజా దంపతులను శాలువాతో సన్మానించడం జరిగింది. ఈయొక్క కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ గుమ్మడి కుమారస్వామి, ఆలయ గురుస్వామి హనుమంతరావు, మీడియా ఇంచార్జ్ వడ్డేపల్లి దినేష్, పరసరామస్వామి, కొమరవెల్లి రాకేష్, చల్లా మణికంఠ రెడ్డి రాజు తో పాటు అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు.

## డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 69వ వర్ధంతి వేడుకలు

### -అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన బొల్లి స్వామి

ఎండపల్లి, ధర్మారం డిసెంబర్ 06 : ( ప్రజా కలం ప్రతినిధి )

ధర్మపురి నియోజకవర్గం ధర్మారం మండల కేంద్రం లో అంబేద్కర్ విగ్రహం వద్ద చౌరస్తా లో శనివారం రోజున నవ భారత రాజ్యాంగ నిర్మాత భారత రత్న ప్రపంచ మేధావి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి 69వ వర్ధంతి వేడుకలు ధర్మారం మండల కేంద్రం లో ఘనంగా నిర్వహించారు. బహుజన నాయకులు బొల్లి స్వామి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమం లో బహుజన నాయకులు పాల్గొన్నట్లు బొల్లి స్వామి తెలిపారు.



# హిందూ సమాజానికి మార్గ నిర్దేశకుడు భీంరావ్ అంబేద్కర్

### -విశ్వహిందూ పరిషత్ జిల్లా కార్యదర్శి సత్యం

పెద్దపల్లి,డిసెంబర్06:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)

హిందూ సమాజానికి మార్గ నిర్దేశకుడు బాబా సాహెబ్ అంబేద్కరని,ఆయన ఆశయ సాధనకోసం పనిచేసేది హిందూ సమాజమేనని విశ్వహిందూ పరిషత్ జిల్లాకార్యదర్శి నాగులమల్యాల సత్యం అభిప్రాయం వ్యక్తం చేశారు.అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా విహెచ్పీ కార్యాలయంలో ఆయన



చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు.అనంతరం సత్యం మాట్లాడుతూ దేశంలోని మహోన్నత వ్యక్తులలో ప్రముఖమైన వ్యక్తిగా, రాజ్యాంగ నిర్మాతగా,సబ్బండ వర్గాలకు ఆశాకిరణముల అంబేద్కర్ నిలిచారని పేర్కొన్నారు.బోధించు, సమీకరించు,పోరాడు అనే నినాదంతో సమాజానికి మంచిని బోధిస్తూ, సమాజాన్ని సంఘటన చేస్తూ, దేశవ్యతిరేకులపై హిందూ సమాజం పోరాడుతుందన్నారు.రాజ్యాంగాన్ని గౌరవించి ఆచరణలో పాటించేది కేవలం హిందూసమాజమేనని, రాజ్యాంగాన్ని అవమానపరుస్తూ, రాజ్యాంగ వ్యతిరేక కార్యక్రమాలు చేస్తూ హింసకు పాల్పడుతున్న వ్యక్తులే రాజ్యాంగాన్ని తామే రక్షిస్తున్నట్లు ప్రచారం చేసుకోవడం సిగ్గుచేటని విమర్శించారు.కేవలం ఒక జాతికి,ఒక కులానికి అంబేద్కరును ఆపాదించడం పట్ల సత్యం అసహనం వ్యక్తం చేశారు.అంబేద్కర్ భరతజాతి సంపదని,సమాజం మొత్తానికి నాయకునిగా గౌరవించుకోవాల్సిన బాధ్యత సమాజం పైన ఉందన్నారు.ముఖ్యఅతిథిగా స్వామి పాల్గొనగా ఈ కార్యక్రమంలో కార్యదర్శి కొట్టె మహేందర్,రావికంటి మురళీమోహన్,బొమ్మకంటి రవి,ఠాకూర్ తారభాయి, శ్రీవాణిరెడ్డి,విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై దృష్టి సారించాలి

### -రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

పెద్దపల్లి,డిసెంబర్ 06:(ప్రజాకలం జిల్లా ప్రతినిధి)

సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలలో తగు జాగ్రత్తలు తీసుకొని అప్రమత్తంగా విధులు నిర్వహించాలని రామగుండం పోలీసు కమీషనరు అంబర్ కిషోర్ ఝా అన్నారు.శనివారం పెద్దపల్లి రూరల్ పోలీసుస్టేషనును సందర్శించిన




ఆయన స్టేషన్ పరిధిలో గల గ్రామాలలో ఎన్నికల సరళి,నామినేషన్ కేంద్రాలు వద్ద బందోబస్తు, సమస్యత్మక పోలింగ్ కేంద్రాల వివరాలు అడిగి తెలుసుకున్నారు.రౌడీషీటర్ల కార్యకలాపాలపై నిరంతర పర్యవేక్షణ ఉండాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు.గ్రామస్థాయిలో పనిచేస్తున్న పోలీస్ సిబ్బంది తమతమ గ్రామాల్లో ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి,ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలని తెలిపారు.పోలీసుస్టేషన్ పరిసరాలు శుభ్రంగా ఉంచాలని, రికార్డుల నిర్వహణ,సిబ్బంది క్రమశిక్షణతో విధులు నిర్వహించాలని,విజబుల్ పోలీసింగ్ నిర్వహించాలని,గ్రామాలలో పెట్రోలింగ్ నిర్వహించాలని,ప్రజల భద్రత శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసు వ్యవస్థ మరింత బలోపేతం కావాలని సీపీ ఆకాంక్షించారు.

# అభివృద్ధి లక్ష్యం హామీలతో ముందుకు వస్తున్న సర్పంచ్ అభ్యర్థి మందపెల్లి శ్రీనివాస్

### గ్రామంలో ఆడబిడ్డ పుడితే కానుక 5000, వ్యక్తి మరణించిన కుటుంబాలకి 5000 ల ఆర్థిక సహాయం హామీ

ఎండపల్లి, డిసెంబర్ 06 : ( ప్రజా కలం ప్రతినిధి )

జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గం ఎండపల్లి మండలం ముంజంపల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థి మందపెల్లి శ్రీనివాస్ అభివృద్ధి ఎజెండాతో ప్రచారాన్ని వేగవంతం చేశారు. బోటి గడ్డకు కొత్త రహదారి, వేంకటేశ్వరస్వామి ఆలయానికి గెలుపు వచ్చిన వారం లో రూపాయలు 2,01,116 విరాళం, పోచమ్మ గుడి అభివృద్ధి పనులు చేపడతానని తెలిపారు. రేకుల షెడ్డు తో బస్టాండ్ నిర్మాణం, ఎల్లమ్మ గుడి నుండి ఎస్సీ కాలనీ వరకు స్ట్రీట్ లైట్లు, ప్రతి ఇంటికి వెళ్లే సీసీ రోడ్లపై దీపాల ఏర్పాటు చేస్తానన్నారు. ఆడబిడ్డ పుడితే 5,000 రూపాయల కానుక, గ్రామం లో మరణించిన కుటుంబాలకు 5,000 రూపాయల ఆర్థిక సహాయం అందిస్తానని సర్పంచ్ అభ్యర్థి హామీ ఇచ్చారు. సర్పంచ్ పదవి గ్రామాభివృద్ధికి వినియోగిస్తానని స్పష్టం చేసిన మందపెల్లి శ్రీనివాస్ ప్రభుత్వ పథకాలు అర్హులందరికీ చేరేలా కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ప్రజలు ఆశీర్వదించి సర్పంచ్ గా గెలిపించాలని గ్రామ ప్రజలను సర్పంచ్ అభ్యర్థి మందపెల్లి శ్రీనివాస్ కోరారు.








# కాంగ్రెస్ మోసం వల్లే బీసీ బిడ్డ ఆత్మాహుతి

### -ఈశ్వరాచారి కుటుంబానికి రూ.కోటి,ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలి

### -బీసీ జేఏసీ చైర్మన్ దాసరి ఉషా

పెద్దపల్లి,డిసెంబర్ 06:(ప్రజకలం జిల్లా ప్రతినిధి)

బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వకుండా కాంగ్రెస్ పార్టీ మోసం చేసిందని,హైదరాబాద్లో ఆత్మాహుతి చేసుకున్న ఈశ్వరాచారి కుటుంబానికి ప్రభుత్వం తక్షణమే రూ.కోటి ఎక్స్?గ్రేషియా చెల్లించాలని బీసీ జేఏసీ పెద్దపల్లి జిల్లా చైర్మన్ దాసరి ఉషా డిమాండ్ చేశారు.శనివారం ఆమె నేతృత్వంలో బీసీ జేఏసీ ప్రతినిధులు పెద్దపల్లి జిల్లా సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో కలెక్టర్ కోయ శ్రీహర్షను కలిసి,బీసీల పట్ల జరుగుతున్న సామాజిక దాడులను వెంటనే నిలిపివేయాలని కోరుతూ వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం మీడియాతో మాట్లాడిన దాసరి ఉషా, నల్గొండలో జనరల్ స్థానంలో నామినేషన్ వేసిన బీసీ అభ్యర్థి భర్త పట్ల జరిగిన అనాగరిక సంఘటన సభ్యసమాజానికి సిగ్గుచేటన్నారు.బీసీ రిజర్వేషన్ల కోసం ఈశ్వరాచారి ఆత్మబలిదానం తీవ్రంగా కలచి వేసిందని,ఇది ప్రభుత్వం చేసిన హత్యేనని ఆమె ఆరోపించారు.ఈ ఘటనకు ప్రభుత్వం బాధ్యత వహిస్తూ ఈశ్వరాచారి కుటుంబానికి రూ.కోటి ఎక్స్?గ్రేషియా,వారి కుటుంబ సభ్యుల్లో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం,వారి పిల్లలకు పీజీ వరకూ ప్రభుత్వ ఖర్చులతో విద్యాభ్యాసం.కల్పించాలని డిమాండ్ చేశారు.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు బీసీ రిజర్వేషన్ల పేరిట కల్లబొల్లి కబుర్లు చెబుతూ కాలం వెళ్లదీస్తున్నాయని ఆమె మండిపడ్డారు.బీసీ బిడ్డలు ప్రాణాలను తీసుకొని బొందలో పడటం కాదు,ఆ పార్టీలనే బొందపెట్టాలని దాసరి ఉషా పిలుపునిచ్చారు.బీసీలను సంఘటితం చేసి,ఒక్కతాటిపైకి తీసుకువచ్చి రిజర్వేషన్లు సాధిస్తామని,ఇందుకుగాను బీసీ బిడ్డలు ఇంటికొకరు ఉద్యమబాట పట్టాలని ఆమె విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో బీసీ జేఏసీ వైస్ చైర్మన్ కొండి సతీష్,జిల్లా కన్వీనర్లు సలేంద్ర కొమురయ్య,సిరవేని స్వప్న, మిట్టపల్లి శ్రీనివాస్,కలవేని రవి,విశ్వకర్మ జిల్లా కమిటీ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.



# చట్టసభలలో బీసీలకు రిజర్వేషన్లు వర్తింప చేయాలి

### -బీసీ జేఏసీ రాష్ట్ర చైర్మన్ ఆర్ కృష్ణయ్య

### -బీసీ భవన్ లో చలో ఢిల్లీ గోడ ప్రతి ఆవిష్కరణ

పెద్దపల్లి,డిసెంబర్ 06:(ప్రజాకలం జిల్లా ప్రతినిధి)

42 శాతం బీసీ రిజర్వేషన్లు సాధనలో భాగంగా ఢిల్లీ కేంద్రంగా ఈనెల 10, 11న కాన్స్టిట్యూషన్ క్లబ్లో కేంద్ర మంత్రులచే సెమినార్ నిర్వహించనున్నట్లు బీసీ జేఏసీ రాష్ట్ర చైర్మన్ ఆర్ కృష్ణయ్య తెలిపారు శనివారం హైదరాబాద్ బీసీ భవన్ లో పెద్దపల్లి జిల్లా బీసీ ప్రముఖులతో చలో ఢిల్లీ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఆర్ కృష్ణయ్య ఆవిష్కరించారు.బీసీ ఉద్యమాలలో పెద్దపల్లి జిల్లా చేపట్టే కార్యక్రమాలు విలువ కట్టలేమని అన్నారు.పెద్దపల్లి జిల్లా నుంచి భారీ ఎత్తున బీసీ శ్రేణులు జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాడూరు శ్రీమన్నారాయణ ఆధ్వర్యంలో కదిలి రావాలని ఆయన పిలుపునిచ్చారు.జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర కార్యదర్శిగా శ్రీమన్నారాయణ పనితీరు ప్రశంసనీయమని అన్నారు.పెద్దపల్లి జిల్లా నుంచి అనేకసార్లు చాలామంది బీసీ ప్రముఖులను చలో ఢిల్లీ కార్యక్రమానికి తరలించి విజయవంతం చేయడంలో శ్రీమన్నారాయణ భాగస్వామ్యం గొప్పదని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా ప్రముఖులు కట్ట నరేంద్ర చారి శ్రీనివాస్,మురళి శేఖర్ లతోపాటు పలువురు పాల్గొన్నారు.




# అంబేద్కర్ ఆశయాలు కొనసాగించాలి

### -సీనియర్ సివిల్ జడ్జి నాగేశ్వర్ రావు

మెట్ పల్లి:(కోరుట్ల) ప్రతినిధి డిసెంబర్ 06 (ప్రజా కలం) భారత రత్న డా. బి. ఆర్. ఆశయాలు కొనసాగించాల్సిన అవసరం ఉందని సీనియర్ సివిల్ జడ్జి డి. నాగేశ్వర్ రావు అన్నారు. శనివారం అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నివాళి కార్యక్రమం ఏర్పాటు చేసారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన ఆయన మాట్లాడుతూ, అంబేద్కర్ ను ప్రతి సంవత్సరం స్మరించుకోవడమే కాకుండా, ఆయన ఆలోచనల్ని, ఆశయాలని కొనసాగించడం కూడా అంతే అవసరం అన్నారు. ముఖ్యంగా న్యాయవాదులు ఆయన సిద్ధాంతాల్ని పాటించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమం లో జూనియర్ సివిల్ జడ్జి నారం అరుణ్ కుమార్, బార్ అసోసియేషన్ అధ్యక్షులు కంతి మోహన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి పసునూరి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు తోగిటి రాజశేఖర్, కోశాధికారి పడిగేలా శ్రీనివాస్, జాయింట్ కార్యదర్శి గజేల్లి రాందాస్, గురిజెల గోపి, బార్ అసోసియేషన్ సభ్యులు ఉన్నారు.



# వీధి సౌకర్యాలపై కమీషనర్‌కు వినతి

పెద్దపల్లి,డిసెంబర్ 06:(ప్రజాకలం జిల్లా ప్రతినిధి)

పట్టణ మున్సిపల్ 31వ వార్డు పరిధిలోని ముత్యాలపోచమ్మ వీధిలో కనీస సౌకర్యాలు కల్పించాలని కోరుతూ ఫుడ్ బ్యాంక్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంథని నర్సింగ్ మున్సిపల్ కమీషనరు ఆకుల వెంకటేష్ కు శనివారం వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా నర్సింగ్ మాట్లాడుతూ పెద్దపల్లి పట్టణంతో పాటు వివిధ ప్రాంతాలకు చెందిన భక్తులు నిత్యం శ్రీశ్రీశ్రీ ముత్యాలపోచమ్మ దేవాలయానికి మొక్కులు చెల్లించుకోవడానికి వస్తుంటారని తెలిపారు.మిషన్ భగీరథ పనుల్లో భాగంగా ఆలయానికి వచ్చే రోడ్లు,డ్రైనేజీ వ్యవస్థ పూర్తిగా చెడిపోయాయని ఆయన వివరించారు.మున్సిపల్ అధికారులు తక్షణమే స్పందించి ఆలయానికి వచ్చే సిసి రోడ్లను పునర్నిర్మించాలని,డ్రైనేజీ వ్యవస్థను పునరుద్ధరించాలని,ఆలయం వద్ద హైమాస్ విద్యుత్ దీపాలు అమర్చాలని కమీషనర్ దృష్టికి తీసుకెళ్లినట్లు నర్సింగ్ తెలిపారు.

# గాయత్రి కళాశాల విద్యార్థులకు ఉద్యోగాల పంట

పెద్దపల్లి,డిసెంబర్ 06: (ప్రజాకలం జిల్లా ప్రతినిధి)

పెద్దపల్లి టాస్క్ రీజనల్ సెంటర్ ఆధ్వర్యంలో శుక్రవారం సమికృత జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన మెగా జాబ్ మేళా కార్యక్రమంలో




గాయత్రి డిగ్రీ మరియు పీజీ కళాశాలకు చెందిన ఐదుగురు విద్యార్థినులు ఉద్యోగాలు సాధించారు. డి.స్రవంతి,సానియా తరణం,కే.శశాంక, కే.మానస టాటా ఎలక్ట్రానిక్స్ కంపెనీలో ఉద్యోగాలు పొందగా,నాజరిన్ సుల్తానా ఆప్టికల్ హెల్త్ సొల్యూషన్స్ మరియు టాటా ఎలక్ట్రానిక్స్ కంపెనీలలో కొలువులను దక్కించుకున్నారు. ఈ సందర్భంగా ఉద్యోగాలు సాధించిన విద్యార్థులు పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష కి మరియు టాస్క్ మేనేజర్ గంగాప్రసాద్ కి కృతజ్ఞతలు తెలియజేశారు. ఉద్యోగ నియామక పత్రాలను అందుకున్న విద్యార్థినులను గాయత్రి విద్యాసంస్థల అధినేత అల్లెంకి శ్రీనివాస్,ప్రిన్సిపాల్ జే.రవీందర్ మరియు ఉపాధ్యాయ బృందం అభినందించారు.

# మానసిక వేదనకు గురై ఉరివేసుకొని వ్యక్తి మృతి

### -మృతుడి తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న ఎస్ఐ జి మహేష్

ఎండపల్లి, ధర్మపురి డిసెంబర్ 06 : ( ప్రజా కలం ప్రతినిధి )

జగిత్యాల జిల్లా ధర్మపురి మండలానికి చెందిన చెరుకు రాకేష్ వయస్సు (33) సంవత్సరా లు అనే వ్యక్తికి ఐదు సంవత్సరాల క్రితం వివాహం జరిగినది అతనికి ఇద్దరు కొడుకులు సంతానం. రాకేష్ నాలుగు నెలల క్రితం ఉపాధి నిమిత్తం కువైట్ దేశం వెళ్ళినాడు కానీ అక్కడ పని సరిగా లేక వారం రోజులకే ఇంటికి తిరిగి వచ్చినాడు అప్పటినుండి తాను కువైట్ పోయి రావడం వల్ల డబ్బు చాలా నష్ట పోయానని తరచూ బాధపడుతూ ఉండేవాడు కుటుంబ సభ్యులు ఎన్నిసార్లు చెప్పినా వినకుండా బాధపడుతూ ఎప్పుడు ఎవరితో మాట్లాడకుండా ఒంటరిగా ఉండేవాడు.



అదే మాదిరి గా శనివారం రోజున ఉదయం కూడా కువైట్ వెళ్లిన విషయం గురించి తన తండ్రి తో చెప్పుకొని బాధపడగా తన తండ్రి అయిన చెరుకు సత్తన్న ఎక్కువ సేపు ఆలోచించకు అని చెప్పగా సుమారు మధ్యాహ్నం 1:00 సమయం ధర్మపురి లో గల తన బంధువైన కాశెట్టి నాగరాజు ట్రావెల్ షాప్ కి వెళ్తున్న అని చెప్పి ఇంట్లో నుండి వెళ్లి ట్రావెల్ షాపు లో ఉన్న సీలింగ్ ఫ్యాన్ కి చున్నితో ఉరి వేసుకొని మృతి చెందాడు. మృతుడి తండ్రి అయినా చెరుకు సత్తన్న ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై జి మహేష్ తెలిపారు.

# విద్యార్థుల అభివృద్దే ప్రభుత్వ లక్ష్యం

బద్వేలు:పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థుల అభివృద్ధి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని బద్వేల్ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ బసిరెడ్డి రవీంద్రారెడ్డి పేర్కొన్నారు. కాశి నాయన మండలంనరసాపురంలో జరిగిన మెగా పేరెంట్స్- టీచర్స్ మీట్ సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగాఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతతో ఈ సమావేశాలను నిర్వహిస్తుందన్నారు. విద్యార్థుల బాగోగులపై ప్రభుత్వం ఎప్పటికప్పుడు ఏ విధంగా శ్రద్ధ చూపుతోందో అనేదానికి ఈ కార్యక్రమమే నిదర్శనం అన్నారు.విద్యాశాఖ మంత్రిగా నారా లోకేష్ ఉండడంతో ఎప్పటికప్పుడు నూతన వరవడితో ప్రత్యేక ప్రణాళికలను రూపొందించి విద్యార్థుల అభివృద్ధి కోసం ప్రభుత్వం ఎంతో కృషి చేయడం జరుగుతుందన్నారు. గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని ఉద్దేశంతో సన్న బియ్యం అందిస్తున్న ఏకైక ప్రభుత్వం మనదే అన్నారు.. విద్యార్థుల అభివృద్ధి కోసం తల్లికి వందనం, విద్యా కానుక, నాణ్యమైన భోజనం, మొదలైన సంక్షేమ అభివృద్ధి పథకాలను విద్యార్థుల కోసం అధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు.

# అంబేద్కర్ ఘన నివాళి

## అంబెడ్కర్ సేవలను కొనియాడిన కాంగ్రెస్ నేతలు

మెట్ పల్లి(కోరుట్ల) ప్రతినిధి డిసెంబర్ 06 (ప్రజాకలం) కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కొమిరెడ్డి లింగారెడ్డి ఆధ్వర్యంలో భారతరత్న రాజ్యాంగ రచయిత, న్యాయవాది బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతి సందర్భాన్ని పురస్కరించుకొని వారి



చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించినారు ఈ సందర్భంగా మాట్లాడుతూ భారతదేశంలో బడుగు బలహీన వర్గాలకు అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ద్వారా విద్య ఉద్యోగ, రాజకీయ లో రిజర్వేషన్ల ద్వారా పొంది ప్రస్తుతం లబ్ధి పొందుతున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఖమ్మం నాగరాజు, ముస్లిం సెంట్రల్ కమిటీ మాజీ అధ్యక్షులు షేక్ వకీల్, కాకతీయ లా కాలేజ్ విద్యార్థి ఇంతియాజ్,మేడిపల్లి గ్రామపంచాయతీ మాజీ సభ్యులు పుప్పాల శంకర్, సీనియర్ రైతు నాయకులు మాసం సత్యనారాయణ, చింతలపేట యాదవ సంఘం మాజీ అధ్యక్షులు ముక్కెర మల్లేశ్ యాదవ్, ఎన్ ఎస్ యు ఐ నాయకులు హరీశ్ పాల్గొన్నారు

## ఐఎఎస్, ఐపిఎస్ లకు వెంటనే జగన్ క్షమాపణ చెప్పాలి

తిరుపతి : జగన్ దృష్టిలో లక్షల కోట్లు దోచేస్తేనే దొంగతనమా..? 72వేల రూపాయలు చోరీ చేస్తే అది దొంగతనం కాదా అని జనసేన నేత కిరణ్ రాయల్ ప్రశ్నించారు. జగన్ నిన్న చిన్న చోరీ సినిమా కథను ప్రజలకు చెప్పాడు. ఏనుగులు తినేవాడికి పీనుగులు ఒక లెక్క అన్న చందంగా తయారైంది జగన్ వ్యాఖ్యలు. పరకామణి నిందితుడు రవికుమార్ ను వైసిపి కార్యకర్తగా చేర్చుకో జగన్. దొంగలను కార్యకర్తలుగా చేసుకోవడం నీకు అలవాటేగా. దొంగలకు బాస్ జగన్మోహన్ రెడ్డి. ఐఎఎస్, ఐపిఎస్ లను ఏకవచనంతో మాట్లాడడం ఎంత వరకు కరెక్టని ప్రశ్నించారు. ఐఎఎస్, ఐపిఎస్ లను కించపరిచే విధంగా మాట్లాడిన జగన్ పై వెంటనే కేసు నమోదు చేయాలి. ఐఎఎస్, ఐపిఎస్ లకు వెంటనే జగన్ క్షమాపణ చెప్పాలి. జగన్ నిన్నటి వ్యాఖ్యలు ప్రజలకు నవ్వు తెప్పిస్తున్నాయి. పరకామణి నిందితులు త్వరలోనే జైలుకు వెళ్ళనున్నారని అయన అన్నారు.

## హుండీలో ఒక్కరూపాయి దొంగతనం చేసినా అది పెద్ద తప్పే

తిరుపతి : తిరుమల శ్రీవారి హుండీకి ప్రత్యేకత ఉంది. జగన్ ఏ రోజైనా పవిత్రంగా తిరుమలకు వచ్చాడా? తూతూమంత్రంగా శ్రీవారికి పట్టువస్త్రాలు ఇచ్చి వెళ్ళడం కాదని టీటీడీ బోర్డ్ మెంబర్ భాను ప్రకాష్ రెడ్డి అన్నారు. తిరుమల చరిత్రను తెలిపే పుస్తకాన్ని తాడేపల్లికి పంపిస్తున్నాను. శ్రీవారి హుండీలో ఒక్కరూపాయి దొంగతనం చేసినా అది పెద్ద తప్పే. జగన్ కు బుద్ధుందా..100కోట్లు దొంగతనం జరిగితే చిన్న దొంగతనమా..? 72వేల రూపాయల డాలర్ల దొంగతనం చిన్న దొంగతనమా..? ఎపిలో ఉన్న దొంగలు 72వేలు దొంగతనం చేసి జగన్ కు వద్దకు వెళ్ళండి..చిన్న దొంగతనవే అని రాజీ చేస్తాడని అన్నారు. దొంగను..దొంగతనాన్ని జగన్ సమర్థిస్తున్నాడా..? కోట్లాదిమంది భక్తుల మనోభావాలు దెబ్బతీసేలా జగన్ వ్యాఖ్యలు ఉన్నాయి. వైసిపి హయాంలో టిటిడి ఉన్నతాధికారుల నుంచి తాడేపల్లి వరకు పరకామణి దొంగతనానికి సంబంధించిన ముడుపులు అందాయి. పరకామణి దొంగతనం జగన్ కు తెలిసే జరిగినట్లు అనుమానాలు ఉన్నాయి. పరకామణి, కల్తీ నెయ్యి కేసును విచారిస్తున్న అధికారులను జగన్ ఏకవచనంతో మాట్లాడడం. కరెక్ట్ కాదు. సిట్ అధికారులకు జగన్ వెంటనే క్షమాపణ చెప్పాలి పరకామణి, కల్తీ నెయ్యి కేసులో ప్రమేయమున్న ధర్మారెడ్డి, వైవిసుబ్బారెడ్డిలను జగన్ వెనకేసుకు రావడం కరెక్ట్ కాదని అన్నారు.

## ప్రయాణికులకు ఇండిగో షాక్

దేశంలోని విమాన సర్వీసుల్లో ఏకంగా 64 శాతం వాటాతో తిరుగులేని అధిక్యతను ప్రదర్శించే ఇండిగో.. గడిచిన నాలుగు రోజులుగా తన తీరుతో ప్రయాణికులకు చుక్కలు చూపిస్తోంది.నిర్వాహణపరమైన లోపాల కారణంగా భారీ ఎత్తున విమాన సర్వీసుల్ని రద్దు చేస్తోంది. ఇండిగో తీరుతో హైదరాబాద్.. బెంగళూరు.. ఢిల్లీ.. ముంబయి, తిరుపతి విమానాశ్రయాల్లో ఆ విమానాల్లో టికెట్లు కొనుగోలు చేసిన వారంతా తీవ్ర అవస్థలకు గురయ్యారు.శుక్రవారం పరిస్థితే తీసుకుంటే.. ఇండిగోకు చెందిన ప్రతి మూడు విమానాల్లో రెండు ఆలస్యంగా నడిచాయి. మొత్తంగా 550కు పైగా జాతీయ.. రేణిగుంట విమానాశ్ర యం కూడా 6 విమానాలు రద్దు కావటం గమనార్హం. పలు విమానాలు ఆలస్యంగా నడిచాయి.ఆలస్యం కావటం అప్పుడప్పుడు జరిగేదే. ఇండిగో విషయంలో వచ్చిన సమస్య ఏమంటే.. చెకిన్ పూర్తై లోపలకు వెళ్లిన తర్వాత సదరు విమాన సర్వీసు రద్దు అయ్యిందని చెప్పటం. ఇలాంటి పరిస్థితిని బాధ్యతారాహిత్యానికి మించిన పెద్ద మాటను అనాల్సి ఉంటుంది.ఇప్పుడున్న పరిస్థితుల్లో ఇండిగో సేవలు సాధారణ స్థాయికి చేరటానికి ఎంత సమయం పడుతుంది? అన్నదిప్పుడు ప్రశ్నగా మారింది. ఇప్పటివరకు పక్కాగా.. తాము అనుకున్న సమయానికి గమ్యస్థానానికి చేరుకోవాలని భావించే ప్రయాణికుల్లో అత్యధికులు ఇండిగోను ప్రయారిటీగా తీసుకొని అందులోనే ప్రయాణించేలా ప్లాన్ చేసుకునే వారు.ఇప్పుడు అందుకు భిన్నమైన పరిస్థితి నెలకొంది

## రక్షణ శాఖ స్థలాల్లో అక్రమ నిర్మాణాలు

### ఉక్కుపాదం మోపిన అధికారులు

సికింద్రాబాద్ : రక్షణ శాఖ స్థలంలో నిర్మించిన అక్రమ నిర్మాణాలపై కంటోన్మెంట్ అధికారులు ఉక్కు పాదం మోపారు. బాంటియా గార్డెన్ బంగ్లా నెంబర్ 207లో అక్రమ వ్యాపార సముదాయాలు కొనసాగుతున్న భవనం పై కొరడా జులుపించారు. గత కొంతకాలంగా ఈ భవనంలో సెల్ ఫోన్ విడిభాగాల గల సంబంధించి గోదాం నిర్వహిస్తున్న తరుణంలో ఇప్పటికే కంటోన్మెంట్ అధికారులు నోటీసులు జారీ చేశారు. హైకోర్టు ఉత్తర్వుల మేరకు కూల్చివేతలు చేపట్టినట్లు కంటోన్మెంట్ అధికారులు స్పష్టం చేశారు. రక్షణశాఖ స్థలాలలో అక్రమంగా భవనాలు నిర్మించినా, వ్యాపారాలు కొనసాగించిన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. కూల్చివేతల నేపథ్యంలో కంటోన్మెంట్ సిబ్బంది అందరూ ఉన్న సామాగ్రిని బయటకు తరలించారు. కూల్చివేతలలో కంటోన్మెంట్ ఇంజనీరింగ్ విభాగం అధికారులు ఉమాశంకర్, ఫణి కుమార్, జిష్ణు, దినేష్, రాజేశ్వరరావు, హెల్త్ విభాగం సూపర్డెంట్ దేవేందర్ పాల్గొన్నారు

## సాయి ఈశ్వర్ ను పరామర్శించిన నేతలు

సికింద్రాబాద్ : బిసి రిజర్వేషన్‌ల కోసం ఆత్మహత్యకు యత్నించి గాంధీ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న సాయి ఈశ్వర్ ని మాజీ మంత్రులు తలసాని శ్రీనివాస్ యాదవ్, శ్రీనివాస్ గౌడ్, బీసీ సంఘం నాయకుడు జాజుల శ్రీనివాస్ పరామర్శించారు. గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న అతని ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా తలసాని శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో సగం జనాభా ఉన్న బీసీలకు అన్యాయం చేస్తే ప్రభుత్వాలు మూల్యం చెల్లించుకోవలసి వస్తుందని హెచ్చరించారు.

# బీసీ' రిజర్వేషన్‌లో 'ఎస్సీ కన్వర్టెడ్ క్రిస్టియన్' అభ్యర్థి నామినేషన్

## రిజర్వేషన్‌పై 'దొడ్డి మార్గం' అంటూ బీసీ అభ్యర్థుల ఆగ్రహం

## నిబంధనల ప్రకారమే జారీ చేశాం: ఎమ్మార్వో స్పష్టీకరణ





పెద్దపల్లి,డిసెంబర్ 06: (ప్రజాకలం జిల్లా ప్రతినిధి)

పెద్దపల్లి జిల్లా,సుల్తానాబాద్ మండలం,తొగర్రాయి గ్రామ సర్పంచ్ ఎన్నికల్లో కుల ధ్రువీకరణ పత్రంపై తీవ్ర వివాదం చెలరేగింది.బీసీ మహిళకు కేటాయించిన రిజర్వేషన్‌లో,గతంలో ఎస్సీ రిజర్వేషన్‌లో పోటీ చేసి,ప్రస్తుతం కన్వర్టెడ్ క్రిస్టియన్‌గా ఉన్న చిలుక స్రవంతి అనే అభ్యర్థి అధికారుల అండదండలతో బీసీ-సీ కుల ధ్రువీకరణ పత్రాన్ని పొంది నామినేషన్ వేయడంపై స్థానిక బీసీ అభ్యర్థులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు.తొగర్రాయి గ్రామ బీసీ సర్పంచ్ అభ్యర్థులు గుండ తిరుమల-మురళి,మాజీ ఎంపీటీసీ చంద్రమౌళి లు మాట్లాడుతూ బీసీలను చిన్నచూపు చూసన్తా,రాజ్యాంగ హక్కులను తుంగలో తొక్కుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఎన్నికల కోసం మతాలు మారడం ఏంటని ప్రశ్నించారు.

ఇది దొడ్డి మార్గంలో నామినేషన్ వేయడమేనని ఖండించారు. చిలుక స్రవంతిపై పూర్తి విచారణ చేపట్టి, ఇచ్చిన బీసీ సర్టిఫికెట్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేసన్తా సుల్తానాబాద్ ఎమ్మార్వో కార్యాలయం ముందు ఆందోళన చేసి, ఇన్‌చార్జ్ ఎమ్మార్వోకు వినతి పత్రం అందజేశారు.

నిబంధనల ప్రకారమే జారీ చేశాం -ఇన్‌చార్జ్ ఎమ్మార్వో సిరిపురం గిరిఖ

ఈ ఆరోపణలపై ఇన్‌చార్జ్ ఎమ్మార్వో సిరిపురం గిరి స్పందిస్తూ,నిబంధనలు ఎక్కడా ఉల్లంఘించలేదని,విచారణ చేపట్టిన తర్వాతే చట్ట ప్రకారం బీసీ-సీ సర్టిఫికెట్‌ను జారీ చేశామని తెలిపారు. ఏమైనా అభ్యంతరాలు ఉంటే సాక్ష్యాధారాలతో న్యాయస్థానాన్ని ఆశ్రయించవచ్చని సూచించారు.సర్పంచ్ అభ్యర్థి చిలుక స్రవంతి సైతం స్పందిస్తూ రాజ్యాంగం ప్రకారం,చట్ట ప్రకారమే బీసీ-సీ సర్టిఫికెట్‌ను పొందానని వెల్లడించారు.తనపై కొందరు పనిగట్టుకొని అసత్యపు ఆరోపణలు చేస్తున్నారని,తాను నీతిగా రాజకీయాలకు వచ్చానని అన్నారు.వాళ్లకు తొగర్రాయి గ్రామ ప్రజలే ఓటు ద్వారా బుద్ధి చెప్తారని ధీమా వ్యక్తం చేశారు.

# కేసీఆర్ ఇకదూరమేనా?



హైదరాబాద్ : మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పూర్తిగా పార్టీని పక్కన పెట్టేసినట్లే కనపడుతుంది. ఇటీవల జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల సమయంలోనూ ఆయన బయటకు రాలేదు. తాజాగా స్థానిక సంస్థల ఎన్నికల విషయంలోనూ ఆయన ఎలాంటి అడుగు వేయలేదు. కనీసం మాజీ ఎమ్మెల్యేలు, పార్టీ నియోజకవర్గాల ఇన్ ఛార్జులను పిలిచి కూడా ఒక సమావేశాన్ని కూడా కేసీఆర్ ఏర్పాటు చేయలేదు. తెలంగాణలో స్థానిక ఎన్నికల సమరం ఈ నెల 11వ తేదీ నుంచి ప్రారంభం కానుంది. ఇప్పటికే నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం అయింది. అయినా కేసీఆర్ మాత్రం కనీసం ఎన్నికల విషయంలో ఎలాంటి జోక్యం చేసుకోకపోవడం ఇప్పుడు పార్టీలోనే చర్చనీయాంశంగా మారింది. ఇంకా కేసీఆర్ ఓటమి నుంచి తేరుకోలేకపోతున్నారా? అన్న అనుమానం కూడా కలుగుతుంది.ఇప్పటికే తెలంగాణలో ఎన్నికలు జరిగి దాదాపు రెండేళ్లు కావస్తుంది. ప్రస్తుతం బీఆర్ఎస్ పార్టీ దీక్షా దివస్ ను కూడా నిర్వహిస్తుంది. గ్రామస్థాయిలో సమరం ప్రారంభమయిన నేపథ్యంలో గులాబీ బాస్ మౌనం దేనికి సంకేతం అన్నది అర్థం కాకుండా ఉంది. పంచాయతీ ఎన్నికలు అంటే పార్టీ రహితంగా జరిగేవే కావచ్చు. పార్టీ గుర్తులు లేకపోయినప్పటికీ గ్రామాల్లో ఖచ్చితంగా ఆ యా పార్టీలకు సంబంధించిన వ్యక్తులే పోటీలో ఉంటారు. ఖచ్చితంగా పరోక్షంగా పార్టీ అభ్యర్థిగానే చూసి ప్రజలు ఓట్లు వేస్తారు. పంచాయతీ ఎన్నికలకు ఆయన ప్రచారం చేయకపోవచ్చు. కనీసం ప్రకటన కూడా కేసీఆర్ నుంచి రాకపోవడంపై బీఆర్ఎస్ శ్రేణులు నిరాశలో మునిగిపోయాయి.రాష్ట్రంలో అనేక సమస్యలు ఉన్నప్పటికీ వాటిపై స్పందించడానికి కూడా కేసీఆర్ బయటకు రావడం లేదు. మరొకవైపు కల్వకుంట్ల కుటుంబలో చీలిక వచ్చింది. ఆయన కుమార్తె తెలంగాణ జాగృతి తరుపున రాష్ట్రంలో పాదయాత్ర చేపట్టారు. మరొకవైపు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ గా కేటీఆర్ తిరుగుతున్నారు. మరొకవైపు మేనల్లుడు మాజీ మంత్రి హరీశ్ రావు కూడా ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారు. కానీ గులాబీ బాస్ గా కేసీఆర్ కనీసం ఫామ్ హౌస్ నుంచిబయటకు రాకపోవడం, నియోజకవర్గాల్లో నేతలకు దిశానిర్దేశం చేయడానికి ఉత్సాహం చూపకపోవడంపై పార్టీలో చర్చ జరుగుతుంది. ఆయన మరికొంత కాలం బయటకు రారని పార్టీ ముఖ్య నేతలు చెబుతున్నప్పటికీ, కీలక సమయాల్లో రాకపోతే ఎలా? అన్న ప్రశ్న క్యాడర్ నుంచి వస్తుంది. మరి కేసీఆర్ ఇప్పటికైనా స్పందిస్తారా? లేదా? అన్నది చూడాలి.

# సర్పంచ్ ఎన్నికల్లో ఫ్యామిలీ ఫైట్

కరీంనగర్ : తెలంగాణలో పంచాయతీ ఎన్నికలతో పల్లెల్లో రాజకీయ వేడి రాజుకుంది. మొదటి విడత ఎన్నికలకు గుర్తులు కూడా కేటాయించారు. మరోవైపు రెండో విడత నామినేషన్ల స్వీకరణ పూర్తయింది. మూడో విడత నామినేషన్ల ప్రక్రియ మొదలైంది. ఈ క్రమంలో పల్లెల్లో ఆసక్తికర పోటీ కనిపిస్తోంది. కుటుంబ సభ్యులు, బంధువులు, అన్నదమ్ములు, అక్క చెల్లెళ్లు, అత్త కోడళ్లు పోటీలో ఉంటున్నారు ఆదిలాబాద్ జిల్లాలో అన్నదమ్ములు, అత్త కోడలు బరిలో నిలిచారు. ఇక జగిత్యాల జిల్లాలో ఒకే ఇంట్లో ముగ్గురు పోటీలో నిలిచారు.జగిత్యాల జిల్లా మెట్‌పల్లి మండలం జగ్గాసాగర్ గ్రామంలో రాజకీయ వాతావరణం ఆసక్తికరంగా మారింది. ఈ గ్రామంలో ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు సభ్యులు -పుల్ల పుష్పలత (భార్య), పుల్ల సాయగౌడ్ (భర్త), పుల్ల వెంకటేశ్ (కొడుకు సర్పంచ్ పదవికి పోటీ చేస్తున్నారు. ఇప్పటికే 12 మంది అభ్యర్థులు పోటీపడుతోన్న ఈ ఎన్నిక వివాదాస్పదంగా నిలుస్తోంది. కుటుంబ సభ్యుల మధ్య ఓట్ల విభజన, శక్తి పోరాటం గ్రామ రాజకీయాల్లో కొత్త విషాదాన్ని తెస్తోంది. ఈ పరిణామం స్థానిక రాజకీయాలలో చర్చనీయాంశంగా మారింది.ఇటువంటి పరిస్థితులు గ్రామ ప్రజల్లో రాజకీయ ఎన్నికలపై ఆసక్తిని పెంచాయి. కానీ కుటుంబ విభేదాలకు కూడా దారితీస్తాయి. పోటీ రాజకీయ సంప్రదాయాన్ని కొద్దిగా భిన్నంగా చూపుతుంది. అయితే ఎవరు గెలిచినా పాలించేది మాత్రం ఆ కుటుంబమే. ఈ నేపథ్యంలో గ్రామాభివృద్ధిలో ఈ ఎన్నికల యొక్క ప్రభావం పై అవగాహన పెంచాల్సిన అవసరం ఉంది.

సిద్ధిపేటలో..

సర్పంచ్ పదవికి నామినేషన్ లో ఎన్నో ఘటనలు చోటు చేసుకుంటూ ఉన్నాయి. సిద్దిపేట జిల్లా అక్బర్‌పేట?భూంపల్లి మండలం జంగపల్లి సర్పంచ్ పదవి జనరల్ మహిళకు రిజర్వు అయ్యింది. గ్రామానికి చెందిన ఓ వ్యక్తికి ఇద్దరు భార్యలు ఉన్నారు. నవంబర్ నెల 30న తన మొదటి భార్యతో సర్పంచ్ అభ్యర్థి నామినేషన్ దాఖలు వేయించారు. నామినేషన్ పత్రాల్లో ఏవైనా తప్పులు ఉంటే స్రూ కటినీలో ఎక్కడ తొలగిస్తారోనన్న భయంతో రెండో భార్యతో మరో నామినేషన్ వేయించారు. నామినేషన్ల దాఖలు ముగిసే సమయానికి ఈ ఇద్దరే పోటీలో ఉన్నారు. వీరిలో ఒకరు నామినేషన్ ఉపసంహరించుకుంటే సర్పంచ్ పదవి ఏకగ్రీవంకానుంది.

## తాళ్లపల్లి లో సర్పంచ్ అభ్యర్థుల భేటీ.. కేసు నమోదు

సిద్దిపేట : సిద్దిపేట జిల్లా అక్బర్పేట- భూంపల్లి మండలం తాళ్ల పల్లిలో ఒక సామాజిక వర్గం ఆ గ్రామంలోని ఓ ఆలయం వద్ద సర్పంచులుగా పోటేస్తున్న ఐదుగురితో సమావేశం నిర్వహించారు. తమ సామాజికవర్గానికి చెందిన ఆలయాభివృద్ధికి ఎవరరెంత డబ్బు ఇస్తారో వారికే ఓటు వేయాలని నిర్ణయించుకున్నాడు. విషయం తెలుసుకున్న దుబ్బాక సీఐ శ్రీనివాస్ ఆధ్వర్యంలో భూంపల్లి ఎస్ఐ హరీశ్, సిబ్బంది వెళ్లి వారిని పోలీస్ స్టేషన్కు తరలించారు. అనుమతి లేకుండా సమావేశం నిర్వహించడంతోపాటు ఓటర్లను ప్రలోభాలకు గురిచేయడం లాంటి సెక్షన్లో 63 మందిపై కేసు నమోదు చేశారు.

## నిరుద్యోగుల పాలిట శాపంగా మారిన మైండ్ స్పార్క్ సాఫ్ట్వేర్ కంపెనీ

మాదాపూర్ : మాదాపూర్ లో మరో కంపేనీ దుకాణం ఎత్తేసింది. మెడికల్ కోడింగ్ ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ లక్షలు వసూలు చేసిన మైండ్స్ పార్క్ సంస్థ మూతపడింది. మెంటర్ శ్రీకాంత్ జోషి నిరుద్యోగుల దగ్గర నుంచి లక్షల్లో డబ్బులు వసూలు చేసి రాత్రికి రాత్రి రే పరారైయాడు. ఒక్కొక్క నిరుద్యోగ దగ్గర నుంచి సుమారు లక్ష నుంచి 2 లక్షలు వసూలు చేసారు. సుమారు 80 నుంచి 100 మంది బాధితులు వున్నారు. శ్రీకాంత్ జోషితోపాటు దిలీప్ శివారెడ్డి పైన కూడా బాధితులు ఫిర్యాదు చేసారు.

## కాంగ్రెస్ పార్టీ లో భారీ చేరికలు

సికింద్రాబాద్ : కమలం పార్టీలో నుండి కాంగ్రెస్ పార్టీలోకి కంటోన్మెంట్ లో భారీ చేరికలు. మోండా డివిజన్ మహిళా మోర్చా నాయకురాళ్ళు మాలతి, మాధవి తమ అనుచరులతో కాంగ్రెస్ పార్టీ నాయకుడు సంతోష్ యాదవ్ ఆధ్వర్యంలో చేరిన నాయకులకు ఎమ్మెల్యే శ్రీ గణేష్ కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను చూసి వివిధ పార్టీల నుండి కాంగ్రెస్ పార్టీలోకి స్వచ్ఛందంగా చేరుతున్నారని ఎమ్మెల్యే తెలిపారు. నియోజకవర్గ అభివృద్దే ధ్యేయంగా కొత్త పాత అని తేడా లేకుండా అందరూ కలసి కట్టుగా పని చేయాలని పార్టీ శ్రేణులకు శ్రీ గణేష్ సూచించారు.

## బీసీ జేఏసీ అందోళన

హిమాయత్ నగర్ : బిసి రిజర్వేషన్ల కోసం ఆత్మబలిదానం చేసుకున్న సాయి ఈశ్వర్ చారి మృతిపట్ల తెలంగాణ బిసి విద్యార్థి జేఏసీ ఆందోళనకు దిగింది. హిమాయత్ నగర్ వై జంక్షన్ వద్ద రోడ్డు పై బైఠాయించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా జేఏసీ చైర్మెన్ వేముల రామకృష్ణ మాట్లాడుతూ... 12 వందల మంది ఆత్మ బలిదానాలు చేసుకుంటే , తెలంగాణ రాష్ట్రం వచ్చిందని , ఇప్పుడు రిజర్వేషన్ల కోసం ఎంత మంది బిసిలు బలిదానాలు చేసుకుంటే ఇస్తారని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వ వైఖరి కారణంగానే సాయి ఈశ్వర్ ఆత్మ బలిదానం చేసుకున్నారని ఆరోపించారు. తక్షణమే స్థానిక సంస్థల ఎన్నికలను నిలిపివేయాలని డిమాండ్ చేశారు. సాయి ఈశ్వర్ కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం తో పాటు రెండు కోట్లు నష్ట పరిహారం చెల్లించి న్యాయం చేయాలని వేముల రామకృష డిమాండ్ చేశారు.

## పిహెచ్సీని ప్రారంభించిన మంత్రి సత్యకుమార్

బాపట్ల : ప్రజలకు మెరుగైన వైద్యం అందించడానికి ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు.బాపట్ల జిల్లా సంతమాగులురు మండలం సంతమాగులూరు గ్రామంలో 1.65కోట్ల నిధులతో నూతనంగా నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, కలిసి ప్రారంభించారు.ఆరు పడకల ఆసుపత్రి భవనం ప్రారంభ సూచికగా శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. అనంతరం జ్యోతి వెలిగించి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించారు. నూతన భవనంలో ఏర్పాటుచేసిన సౌకర్యాలు, వైద్య సదుపాయాలను పరిశీలించారు. వైద్యశాల ప్రారంభంతో మంత్రులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్ విజయమ్మ, చీరాల ఆర్డీవో టి చంద్రశేఖర్, స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో మళ్లీ సెంటిమెంట్

హైదరాబాద్ : తెలంగాణలో రాజకీయాలు మారుతున్నాయి. తెలంగాణ సెంటిమెంటును వాడుకోవాలని, తద్వారా మరో ఐదేళ్లు అధికారంలో ఉండేలా చూసుకోవలని రేవంత్ సర్కార్ వ్యూహాత్మకంగా పావులు కదుపుతోంది. వైఎస్సార్ ఉమ్మడి రాష్ట్రంలో అధికారంలోకి రావడానికి టీఆర్ఎస్‌తో పొత్తు పెట్టుకున్నారు. తర్వాత తెలంగాణ వాదాన్ని అణచివేయాలని చూశారు. తాజాగా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ వైఫల్యాలు కప్పిపుచ్చుకోవడం కోసం తెలంగాణ వాదాన్ని పునరుద్ధి పెడుతున్నట్లు అనిపిస్తోంది.రాజశేఖరరెడ్డి తెలంగాణ వాదం ప్రారంభించినా.. తర్వాత వ్యతిరేకించాడు. వైఎస్సార్ మరణం తర్వాత ఉద్యమం మరింత ఉధృతమైంది. కేసీఆర్ ఆమరణ దీక్షతో రాష్ట్ర విభజన సాధించాడు. దీంతో బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చి ప్రజాస్వామ్య పాలన మెరుగుపరుచడంతో హైదరాబాద్ వంటి నగరాల్లో స్థిరత్వం కొనసాగింది. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో కూడా బీఆర్ఎస్‌కు ప్రజలకు మద్దతు లభించిందికాంటోన్మెంట్, జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ విజయాలు సాధించినప్పటికీ, పల్లె ప్రాంతాల్లో అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ఇచ్చిన హామీలపై చర్చ జరుగుతోంది. పంచాయతీ ఎన్నికల వేళ.. ఇది మరింత ఎక్కువైంది. రైతుబంధు వాయిదా పడటం, హామీల అమలు కాకపోవడంతో ప్రజలు నిలదీస్తున్నారు. ఈ క్రమంలో తెలంగాణ వాదంతో అస్థిరత స్ఖ?టంచడం కాంగ్రెస్ వ్యూహంగా కనిపిస్తోంది.ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఇటీవల తెలంగాణ దిష్టి తగలడంతో కోనసీమ పచ్చదనం కోల్పోతోందని పేర్కొన్నారు. దీనిపై కాంగ్రెస్ ఆలస్యంగా స్పందించింది. ఇప్పుడు దీనిపైనే రాజకీయం చేస్తోంది. తెలంగాణకు పవన్ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తోంది. లేదంటే సినిమాలు ఆడనివ్వమని మంత్రి కోమటిరెడ్డి స్వయంగా హెచ్చరించారు. బీఆర్ఎస్ కూడా పవన్ వ్యాఖ్యలను ఖండిచింది. కానీ కాంగ్రెస్ దీనిని రాజకీయం చేస్తోంది. తెలంగాణ-ఆంధ్ర కేఫ్ సెంటిమెంట్ వేడెక్కించడంతో, రాజకీయ వాతావరణంలో మరింత ఉద్రిక్తత ఏర్పడుతోంది.తాజా పరిణామాలతో రెండు రాష్ట్రాల మధ్య



శాంతి, అభివృద్ధి వాతావరణంలో ఉద్రిక్తతలకు దారితీయొచ్చని పరిశీలకులు భావిస్తున్నారు. ఈ క్రమంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నారు. రాజకీయాలకన్నా స్థిరత్వం అవసరమని పేర్కొంటున్నారు.

**కోమటిరెడ్డిని టార్గెట్ చేసిన ఫ్యాన్స్**

పవన్ కళ్యాణ్ కోనసీమ పర్యటన లో తెలంగాణ నాయకులను ఉద్దేశించి చేసిన కామెంట్స్ రాజకీయంగా పెను దుమారమే రేపింది. ఎక్కడ చూసినా ఇప్పుడు దీని గురించే చర్చ. ముందుగా బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఈ అంశంపై మాట్లాడారు, విమర్శలు చేశారు, కానీ పెద్ద రేంజ్ కి తీసుకెళ్లింది మాత్రం కాంగ్రెస్ పార్టీ నాయకులే. మంత్రి స్థాయిలో ఉన్న వ్యక్తులు పవన్ కళ్యాణ్ పై వరుసగా దాడి చేయడం మొదలు పెట్టారు. ముఖ్యంగా సినిమాటోగ్రఫీ మినిస్టర్ కోమటి రెడ్డి మాట్లాడిన మాటలు పవన్ కళ్యాణ్ అభిమానులను ఒక రేంజ్ లో ట్రిగ్గర్ చేసింది.

# అభివృద్ధి చెందిన దేశాలతో తెలంగాణ పోటీ

- గ్లోబల్ సమ్మిట్ ప్రపంచంలో రోల్ మోడల్ గా నిలుస్తుంది
- అభివృద్ధి చెందిన దేశాలతో తెలంగాణ పోటీ
- గ్లోబల్ సమ్మిట్ ఏర్పాట్లను పరిశీలించి
- అధికారులతో సమావేశం నిర్వహించిన
- సమాచార పౌర సంబంధాల రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి

మహేశ్వరం, డిసెంబర్ 06,(ప్రజా కలం)







తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఈనెల 8, 9 తేదీల్లో భారత్ ఫ్యూచర్ సిటీ వేదికగా నిర్వహించే గ్లోబల్ సమ్మిట్ ప్రపంచంలోనే రోల్ మోడల్ గా నిలుస్తుందని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. శనివారం నాడు ఫ్యూచర్ సిటీలో గ్లోబల్ సమ్మిట్ ఏర్పాట్లను రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పరిశీలించారు. అనంతరం అధికారులతో సమీక్షించారు.

ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడారు. ఈ సమ్మిట్‌కు దేశ విదేశాల నుంచి అనేక రంగాల్లో విశేష గుర్తింపు పొందిన దిగ్గజాలను ఆహ్వానించడం జరిగిందన్నారు. గడచిన రెండు సంవత్సరాలలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతోపాటు 2037 విజన్, 2047 విజన్ ఈ రెండు సెక్టార్లకు సంబంధించిన ప్రభుత్వ లక్ష్యాలు, ఆలోచనలను ఈ సమ్మిట్‌లో వివరించబోతున్నామని అన్నారు.

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సూచనల మేరకు ఈ రోజు సమ్మిట్ ఏర్పాట్లను పరిశీలించడం జరిగిందని, గడువులోగా పూర్తి స్థాయి ఏర్పాట్లకు ముమ్మర చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. తెలంగాణ ప్రగతి దేశంలో ఉన్న రాష్ట్రాలతో కాదు, ప్రపంచంలో అభివృద్ధి చెందిన పోటీపడే విధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో ప్రభుత్వం ప్రణాళికా బద్దంగా వ్యవహరిస్తోందని అన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని భారత దేశంలోనూ, ప్రపంచ స్థాయిలో అగ్రస్థానంలో నిలిపేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రైజింగ్ - 2047 విజన్ తో ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతోందని సూచించారు. 2035 నాటికి తెలంగాణ ఆర్థిక వ్యవస్థను ఒక ట్రిలియన్ డాలర్ ఎకానమీగా వృద్ధి సాధించాలనే లక్ష్యంతో పనిచేస్తున్నామని, 2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్ల లక్ష్యం సాధించాలని ప్రభుత్వం ప్రణాళికలు రూపొందిస్తుందన్నారు. సమ్మిట్ పై ఇండిగో విమానాల రద్దు ప్రభావం ఏమాత్రం చూపదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దీనిపై ఎప్పటికప్పుడు వచ్చే అతిథులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పరిశీస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమం లో ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ అథారిటీ కమిషనర్ శశాంక, ఐఏఎస్ ఐపీఎస్ అధికారులు, జిల్లా అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ

# గెలుపే లక్ష్యంగా పని చేయాలి

సర్పంచ్, వార్డు సభ్యుల విజయం కోసం కృషి చేద్దాం

కాంగ్రెస్ శ్రేణులకు కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి విజ్ఞప్తి

మహేశ్వరం, డిసెంబర్ 06, (ప్రజా కలం)



మహేశ్వరం, కందుకూరు మండలాల్లో పోటీ చేసే సర్పంచ్, వార్డుల సభ్యుల గెలుపు కోసం అందరం కృషి చేద్దామని కాంగ్రెస్ నేత, మాజీ ఎమ్మెల్యే కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి పిలుపునిచ్చారు. ఇందిరమ్మ కమిటీలు, గ్రామ కమిటీలు, బూత్ కమిటీలు కలిసి ఉదయం, సాయంత్రం గడప గడపకు ప్రచారం చేసి కాంగ్రెస్ పార్టీ తరపున బరిలో నిలిచిన అభ్యర్థులను గెలిపించుకుందని కె ఎల్ ఆర్ సూచించారు.

ప్రతీ ఊరు, ఇంటికి ఉచిత విద్యుత్, రేషన్ కార్డులు, సన్నబియ్యం, ఉచిత బస్సు ప్రయాణం, రూ.500 గ్యాస్ సిలెండర్, రైతు రుణమాఫీ, సబ్సిడీ, ఇందిరమ్మ ఇళ్లు, సీఎంఆర్ఎఫ్, 42శాతం బీసీ రిజర్వేషన్లు, ఎస్సీ వర్గీకరణ, మహిళలకు సగం సీట్లు సహా పలు అభివృద్ధి, సంక్షేమ ఫలాలు ఇస్తున్నామని కిచ్చెన్న గుర్తు చేశారు. ఆడపడుచులకు స్వయం సహాయ బృందాల ద్వారా వడ్డీ లేని రుణాలు, సోలార్ ప్లాంట్స్, ఆర్టీసీ బస్సుల కొనుగోళ్లల్లో భాగస్వామ్యం, ఇందిరమ్మ చీరెలు, ఇండ్లు అనేక పథకాలను అందిస్తున్నామని లక్ష్మారెడ్డి తెలిపారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఒక్క రేషన్ కార్డు, ఒక్క గ్రూప్ వన్ ఉద్యోగం, నిరుద్యోగభృతి, ఇందిరమ్మ ఇల్లు, మూడెకరాల భూమి, దళితబంధు ఎవ్వరికీ ఇవ్వలేదని కె ఎల్ ఆర్ గుర్తు చేశారు. బీజేపీకి గ్రామీణులను ఓట్లు అడిగే హక్కు లేదని ప్రజల్లో అవగాహన కల్పించాలని కాంగ్రెస్ నేతలకు సూచించారు. సబ్బండ వర్గాలకు, జాతులకు సమన్యాయం చేసేది కాంగ్రెస్సే అని అన్నారు.

# మీర్పేట చౌరస్తాలో అంబేద్కర్ జయంతి

అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించిన

అర్బన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ చల్ల నరసింహారెడ్డి

సిపిఐ బాలాపూర్ మండల కార్యదర్శి ముకుందం గారి చంద్రశేఖర్ రెడ్డి



మహేశ్వరం, డిసెంబర్ 06,(ప్రజా కలం)

డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా మీర్పేట చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో చల్ల నరసింహారెడ్డి అర్బన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్, సిపిఐ భారత కమ్యూనిస్టు పార్టీ బాలాపూర్ మండల కార్యదర్శి ముకుందం గారి చంద్రశేఖర్ రెడ్డి, బాలాపూర్ మండల మహిళా ప్రధాన కార్యదర్శి బి యాదమ్మ యాదవ్, బాలాపూర్ మండల గిరిజన సమైక్య కార్యదర్శి శత్రు నాయక్, బాలాపూర్ మండల రైతు సంఘ కార్యదర్శి జాజర్ల అంజయ్య, బాలాపూర్ మండల గిరిజన సమైక్య శాఖ కార్యదర్శి శీను నాయక్ బాలాపూర్ మండల వివిధ పార్టీల సీనియర్ నాయకులు పాల్గొన్నారు. బాలాపూర్ మండల కార్యదర్శి ముకుందం గారు చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ మనకు రాజ్యాంగాన్ని రూపుదిద్ది పేదల పానిట పెన్నిధైనాడు ఆరోజు ఆయన ఏదైతే పేదవాడు ఉన్న వాడితో సమానంగా నిలదుక్కోవాలి అంటే పేదవానికి రిజర్వేషన్ కల్పించాలి పేదవాన్ని పేదవాడుగా కాకుండా ఉన్నత సాయిలో చూడాలని ఆయన ఆశయాలు ఇప్పటికీ నెరవేరలేదు కారణం అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని తూట్లు పొడిచి సొంత రాజ్యాంగాన్ని నడిపిస్తున్న ఈ పాలకులను మనము ఎప్పటికప్పుడు నిలదీసి మన హక్కులను సాధించుకోవాలని అంబేద్కర్ కన్న కలలు కుల మతాలు లేకుండా జీవించాలని ప్రతి నిరుపేదకు ప్రభుత్వ ఫలాలు అందేలా చూడాలని గ్రామ స్వరాజ్యం కోసం అందరూ పాటు పాడాలని ఒక ఊరు బాగుంటే దేశం బాగుంటుందని అలాంటి పాలన చేసే నాయకులను మనం ఎన్నుకొని మన సమస్యలను పరిష్కరించుకోవాలని ఇప్పటికీ మనదేశంలో పేదరిక నిర్మూలన జరగలేదని అలాంటి పేదరికం నిర్మూలన జరగాలంటే పేదవాని చేతికి అధికారం రావాలని అన్నారు.

# సుల్తాన్ పల్లి లో ఊరూవాడా కదిలింది





- అభివృద్ధి కావాలి ఎల్గని ప్రభాకర్ గౌడ్ రావాలి
- కత్తెర గుర్తుకు ఓటయండి ఎల్గని ప్రభాకర్ గౌడ్ ని గెలిపించండి
- భారీగా ఎన్నికల ప్రచారం నిర్వహించిన
- సుల్తాన్ పల్లి గ్రామ పంచాయతి సర్పంచ్ అభ్యర్థి
- ఎల్గని ప్రభాకర్ గౌడ్

శంషాబాద్, డిసెంబర్ 06,(ప్రజా కలం)

రాజేంద్రనగర్ నియోజకవర్గం శంషాబాద్ మండల కేంద్రం సుల్తాన్ పల్లి గ్రామ పంచాయతీ ఎన్నికల వేడి తారాస్థాయికి చేరుకుంది. సర్పంచ్ అభ్యర్థి ఎల్గని ప్రభాకర్ గౌడ్ ఈ రోజు గ్రామంలో అత్యంత భారీ స్థాయిలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు, అభ్యర్థి పట్ల ప్రజల్లో ఉన్న ఆదరణను ఈ ర్యాలీ స్పష్టం చేసింది. ఎన్నికల ప్రచారంలో ఊరూవాడా కదిలి వచ్చినట్లుగా అశేష జనవాహిని పాల్గొంది, మహిళలు, యువత అధిక సంఖ్యలో ర్యాలీ ముందు నడిచారు. ర్యాలీ గ్రామంలోని ప్రతి వీధి గుండా సాగింది. ప్రభాకర్ గౌడ్ ప్రతి ఇంటికీ వెళ్లి, పెద్దల ఆశీస్సులు తీసుకుని, ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామంలోని ప్రధాన సమస్యలైన మంచినీటి వసతి, రోడ్ల నిర్మాణం, పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి సారించి, ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు. "ప్రజల కష్టాలు తెలిసిన బిడ్డగా మీ ముందుకు వచ్చాను. నాకు ఒక అవకాశం ఇవ్వండి. నిజాయితీతో కూడిన పాలన ఎలా ఉంటుందో రుచి చూపిస్తాను. మీ నమ్మకాన్ని ఎన్నటికీ వమ్ము చేయను," అని ప్రభాకర్ గౌడ్ ప్రజలకు భరోసా ఇచ్చారు. ర్యాలీలో పాల్గొన్న ప్రజలు, ముఖ్యంగా మహిళలు, ప్రభాకర్ గౌడ్ కు తమ సంపూర్ణ మద్దతును ప్రకటించారు. "మా సమస్యలు తెలిసిన నాయకురాలు ప్రభాకర్ గౌడ్ ఈసారి అయన ను గెలిపించుకుంటాం," అని స్థానిక ప్రజల ముక్తకంఠంతో చెప్పారు.

# ఘనంగా సామాజిక సమరసత దివాస్

ఏబీవీపీ కందుకూర్ శాఖ ఆధ్వర్యంలో అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమం

కార్యక్రమంలో రాష్ట్రీయ కళామంచ్ నేషనల్ కో కన్వీనర్ మణికంఠ




మహేశ్వరం, డిసెంబర్ 06,(ప్రజా కలం)

అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ కందుకూర్ శాఖ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమం సామాజిక సమరసత దినోత్సవం కెపిహెచ్బి హాస్టల్లో నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమంలో విద్యార్థి పరిషత్ నాయకులు మాట్లాడుతూ, అంబేద్కర్ ఈ దేశంలో పుట్టడం మన అందరి అదృష్టమని 1700 సంవత్సరాలుగా అస్పృశ్యత వల్ల అవమానాలకు గురవుతున్న హిందువుల సమానత్వం కోసం అంబేద్కర్ జన జాగరణ ఉద్యమం చేశారని ప్రపంచంలో జరిగిన అనేక ఉద్యమాలు సామాజిక సమానత్వం కోసం జరిగిన ఫ్రెంచ్ విప్లవం, అమెరికాలో తెల్లవారితో సమానంగా నల్లవారి సమాన హక్కుల కోసం జరిగిన ఉద్యమం,రష్యా, చైనాలలో జరిగిన కమ్యూనిస్టు ఉద్యమాలలో లక్షలాది మంది చనిపోయారు పెద్ద రక్తపాతం జరిగింది. కానీ ఈ దేశంలో సమానత్వం సామాజిక సమ సమానత ఉద్యమంలో ఉద్యమాలలో సామాజిక సమ సమానత ఉద్యమాలలో చుక్క రక్తం కూడా రాలలేదు, ఇలా ఈ సమాజంలో ఉన్న రుగ్మతలను రూపుమాపడానికి అంబేద్కర్ ఎంతో కృషి చేశారని, వారిని ఆదర్శంగా తీసుకుంటూ ఉన్నత విద్యను అభ్యసిస్తూ మనం కూడా ఈ దేశం కోసం ఈ దేశంలో ఉన్నటువంటి రుగ్మతలను రూపుమాపడానికి పనిచేయాలని వారు అన్నారు, ఈ కార్యక్రమంలో కెపిహెచ్బి ప్రిన్సిపాల భార్గవి. శంషాబాద్ విభాగ్ హాస్టల్ హాస్టల్ కన్వీనర్ జ్యోతి ప్రసాద్. ఎస్ ఎఫ్ డి కన్వీనర్ భాను ప్రసాద్ అమరేందర్ మణికంఠ కిరణ్ ఉపాధ్యాయులు తదితర విద్యార్థులు పాల్గొన్నారు.

# బీజేపీ బిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ లో భారీగా చేరికలు

అగర్ మియగూడ నుంచి తరలివచ్చిన మహిళలు

మంచి అభ్యర్థులను ఎన్నుకోండి: కిచ్చెన్న గారి లక్ష్మారెడ్డి



మహేశ్వరం, డిసెంబర్ 06,(ప్రజా కలం)

మహేశ్వరం నియోజకవర్గంలో భారీగా బి ఆర్ ఎస్ బీజేపీ నుంచి కాంగ్రెస్ లోకి వలసలు కొనసాగుతున్నాయని లక్ష్మారెడ్డి కిచ్చెన్న గారి లక్ష్మారెడ్డి అన్నారు. ఇవాళ కందుకూరు మండలం అగర్ మియగూడ నుంచి మహిళలు, సీనియర్ నాయకులు కాంగ్రెస్ కండువాలు కప్పుకున్నారు.

అగర్ మియగూడ సీనియర్ నాయకులు ఈర్లపల్లి శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో తుక్కుగూడ కార్యాలయంలో కె ఎల్ ఆర్ సమక్షంలో చేరారు.

బీజేపీ, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, మాజీ వార్డు మెంబర్ నీరటి రమేష్ ముదిరాజ్, నరసింహా, లక్ష్మమ్మ సహా పలువురు నాయకులకు కండువాలు కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు కిచ్చెన్న.

ఈ సందర్భంగా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ... గ్రామాభివృద్ధి అధికారంలో ఉన్న హస్తం పార్టీతోనే సాధ్యమన్నారు. కాంగ్రెస్ పార్టీ తరపున మంచి అభ్యర్థులను ఎంపిక చేసినట్లు తెలిపారు.

పెద్దసంఖ్యలో మహిళలు, యువకులు, ఇతర పార్టీ సీనియర్ నాయకులు కాంగ్రెస్ లో చేరటం సంతోషమన్నారు. కె ఎల్ ఆర్ నిలబెట్టిన సర్పంచ్, వార్డు సభ్యులందరినీ భారీ మేజార్టీతో గెలిపించుకుంటామని నినాదించారు.

ఈ కార్యక్రమంలో కందుకూరు మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## 2వ వార్డ్ అభ్యర్థిగా గెలిపించండి

**వార్డు అభివృద్ధి ఏమిటో చేసి చూపిస్తా**

**మహేశ్వరం 2వార్డు అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన**

**గదగుటి పద్మ మహేందర్ ముదిరాజ్**





మహేశ్వరం, డిసెంబర్ 06,(ప్రజా కలం)

మహేశ్వరం మండల కేంద్రంలో 2వ వార్డ్ అభ్యర్థిగా గదగుటి పద్మ మహేందర్ ముదిరాజ్ నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా గదగుటి పద్మ మహేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ వార్డు అభివృద్ధి ఏమిటో చేసి చూపిస్తానని గదగుటి పద్మ మహేందర్ ముదిరాజ్ అన్నారు. గ్రామంలో 2వ వార్డు మంచినీటి సౌకర్యం, పారిశుద్ధ్యం, డ్రైనేజీ, సిసి రోడ్లు, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని మహేశ్వరం వార్డు ప్రజలు ఆశీర్వదించి నాపై నమ్మకంతో ఓట్లు వేసి గెలిపిస్తే మీకు అన్ని వేళలో అందుబాటులో ఉండి వార్డు సమస్యల విషయంలోగాని ప్రజా సంక్షేమ విషయంలోగాని ఎలాంటి సమస్యలు రాకుండా చూసే బాధ్యత నాది అని ఆయన ప్రజలకు హామీ ఇచ్చారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టే ప్రతి అభివృద్ధి కార్యక్రమం మన గ్రామంలో వార్డు సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతాయని అన్నారు.

## ఆదోని జిల్లా కోసం మానవహారం

మంత్రాలయం : ఆదోనిని జిల్లా చేయాలని మంత్రాలయంలో ఆదోని జిల్లా సాధన జేఏసీ మరియు విద్యార్థి యువజన ప్రజా సంఘాల ఆధ్వర్యంలో భారీ ఎత్తున మానవహారం ఏర్పాటు చేయడం జరిగింది. పశ్చిమ ప్రాంతం అభివృద్ధి వికేంద్రీకరణకు ఆదోని జిల్లా ఏర్పాటుతోనే సాధ్యం ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు కాజా ఉదయ్ శేఖర్ అఫ్రిది కృష్ణ రఘు కామలే గణేష్ ఆదోని కోదండ ఆదోని దస్తగిరి నాయుడు మంత్రాలయం సర్పంచ్ తెల్లబండ్ల బీమా ఏనుగు బాల సత్యనారాయణ రెడ్డి ఇతర జేఏసీ నాయకులు పాల్గొన్నారు.

## కారులో కోట్ల హవాలా నగదు..

హైదరాబాద్ : బోయిన్పల్లి పరిధిలో కారులో భారీగా నగదు లభ్యం కావడం కలకలం రేపింది. బోయిన్పల్లి క్రైమ్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఓ కారు టైరు, సీట్ల కింద తరలిస్తున్న రూ.4 కోట్ల హవాలా నగదును పట్టుకున్నారు. దీన్ని తరలిస్తున్న ముఠాను అదుపులోకి తీసుకున్నారు. వీరిపై పోలీసులు ఏడాదిగా నిఘా ఉంచారు.

## ఘనంగా పేరెంట్స్ మీటింగ్ కార్యక్రమం

గోనెగండ్ల : గోనెగండ్ల పట్టణం నందు హరిజన వాడ ప్రభుత్వ పాఠశాలలో శుక్రవారం పేరెంట్స్ మీటింగ్ ఘనంగా నిర్వహించారు.గోనెగండ్ల పట్టణ అధ్యక్షులు మహల్ రహంతుల్ల మాట్లాడుతు.. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడమే లక్ష్యంగా మంత్రి నారా లోకేష్ గారు పనిచేస్తున్నారని అన్నారు. ఎమ్మెల్యే బివి జయనాగేశ్వర రెడ్డి గారి సహకారంతో ప్రభుత్వ పాఠశాల్లో మౌళిక వసతులు కొరత లేదని, ఎన్నికల ముందు ఇచ్చిన తల్లికి వందనం హామీని నెరవేర్చి విద్యార్థుల తల్లిదండ్రులకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు భరోసా కల్పించారని అన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు పిల్లలను పనికి తీసుకువెళ్లకుండా బడికి పంపించి వారి భవిష్యత్తు బాగుపడేలా చూసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ మహారాజ్,బేతల బడేసాబ్,పూజారి చంద్రశేఖర్, పోలకల్ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు....

## మాచవరం పంచాయతీ ఇంచార్జి సెక్రెటరీగా వెంకటేశ్వర్లు

మాచవరం:పల్నాడు జిల్లా మండల కేంద్రమైన మాచవరం మేజర్ పంచాయతీ (సచివాలయం) ఇన్చార్జి సెక్రెటరీగా వంగపాటి వెంకటేశ్వర్లు ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు పనిచేసిన సెక్రటరీ సెలవు పెట్టడంతో వెంకటేశ్వర్లు ఈ బాధ్యతలు స్వీకరించారని సంబంధిత అధికారులు తెలిపారు.

## పండుగలా పీటీఎం

విజయనగరం : పార్వతీపురం మన్యం జిల్లా భామిని ఆదర్శ పాఠశాలలో నిర్వహించిన 'మెగా పేరెంట్స్–టీచర్స్ మీటింగ్ (పీటీఎం)' పండుగ వాతావరణంలో ఉత్సాహంగా జరిగింది. ఈ కార్యక్రమానికి సీఎం చంద్రబాబు ముఖ్య అతిథిగా హాజరై, రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల కోసం రెండు కీలక కార్యక్రమాలను లాంఛనంగా ప్రారంభించారు. విద్యా, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్‌తో కలిసి ఆయన 'గ్యారంటీడ్ ఫౌండేషనల్ లిటరసీ అండ్ న్యూమరసీ (ఎఫ్ఎల్ఎన్)', 'క్లిక్కర్' విధానాలకు శ్రీకారం చుట్టారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో నేరుగా సంభాషించారు. గ్యారంటీడ్ ఎఫ్ఎల్ఎన్ యాప్ పనితీరును మంత్రి లోకేశ్ సీఎంకు వివరించారు. ఈ యాప్ ద్వారా విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను, వారి ప్రోగ్రెస్ రిపోర్టులను చంద్రబాబు పరిశీలించారు. అనంతరం తరగతి గదిలో వీడియో ప్రదర్శించి 'క్లిక్కర్' విధానం ద్వారా విద్యార్థుల అభ్యసన స్థాయిని అంచనా వేశారు. ఈ విధానం కోసం 2,300 వీడియోలు సిద్ధం చేసినట్లు మంత్రి లోకేశ్ తెలిపారు.కార్యక్రమంలో భాగంగా సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ పాఠశాలలోని స్పోర్ట్స్ రూమ్, స్కిల్ అండ్ లెర్నింగ్, స్టెమ్ ల్యాబ్‌లను సందర్శించి విద్యార్థుల ఆవిష్కరణలను, ప్రాజెక్టులను ఆసక్తిగా తిలకించారు. అనంతరం 9వ తరగతి విద్యార్థుల తల్లిదండ్రులతో ముఖాముఖి నిర్వహించి, పాఠశాల పనితీరు, డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం నాణ్యత గురించి అడిగి తెలుసుకున్నారు.నైతిక విలువలు, పరిసరాల పరిశుభ్రత, ఆత్మరక్షణపై ఆకట్టుకున్న విద్యార్థుల ప్రదర్శనలు మెగా పేరెంట్స్, టీచర్స్ మీటింగ్ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు జి.బాబురావు పాఠశాల వార్షిక నివేదికను సమర్పించారు. అనంతరం 6వ తరగతి విద్యార్థి కేదార్ సాయి నైతిక విలువలను పద్యాల రూపంలో చెప్పడం ఆకట్టుకుంది. పరిసరాల పరిశుభ్రత, స్వచ్ఛాంధ్ర–స్వర్ణాంధ్ర, నెలసరి సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, బాల్య వివాహాలపై ఇంటర్ సెకండియర్ విద్యార్థిని సీహెచ్ శోభారాణి ప్రసంగం అందరినీ ఆలోచింపజేసింది. అనంతరం బాలికల ఆత్మరక్షణను వివరిస్తూ 6 నుంచి 12వ తరగతి విద్యార్థినులు బేసిక్ సెల్ఫ్ డిఫెన్స్ టెక్నిక్స్ ను పదర్శించారు. అనంతరం విద్యార్థులు, తల్లిదండ్రులతో కలిసి సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ రాష్ట్ర కార్యదర్శి కోన శశిధర్, కమిషనర్ విజయరామరాజు, మన్యం జిల్లా కలెక్టర్ ఎన్. ప్రభాకర్ రెడ్డి, భామిని ఆదర్శ పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి.బాబూరావు, పాఠశాల ఎస్ఎంసీ చైర్మన్ వానపల్లి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఎంఐఎం మెప్పు కోసమే

## కాంగ్రెస్ ప్రభుత్వం ఇలాంటి నిర్ణయాలు

- బడంగ్ పెట్ మున్సిపల్ కార్పొరేషన్ ను చార్మినార్ జోన్ లో విలీనం చేయకూడదు
- చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి
- బడంగ్ పేట ను ప్రత్యేక జోన్ గా వెంటనే ప్రకటించాలి
- మహేశ్వరం బీజేపీ ఇంచార్జి అందేల శ్రీరాములు యాదవ్
- బడంగ్ పేట మున్సిపల్ కార్యాలయం ముందు మహా ధర్నా నిర్వహించిన బిజెపి




మహేశ్వరం, డిసెంబర్ 06, (ప్రజా కలం)

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఔటర్ రింగ్ రోడ్ పరిధిలో ఉన్న 27 అర్బన్ మున్సిపాలిటీలను జిహెచ్ఎంసి లో విలనం చేస్తూ వాటికి జోన్ లను కేటాయిస్తూ విడుదలైనటువంటి జీవోలో భాగంగా బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ ను సౌత్ జోన్ లో ఉన్నటువంటి చార్మినార్ జోన్ లో విలీనం చేయడాన్ని నిరసిస్తూ ఈరోజు కార్పొరేషన్ బిజెపి అధ్యక్షులు రాళ్ల గూడెం రామకృష్ణారెడ్డి రామిడి వీర కర్ణ రెడ్డి ఆధ్వర్యంలో బడంగ్ పేట్ కార్పొరేషన్ కార్యాలయం ఎదుట బడంగ్పేట్ కో బచావో కార్యక్రమంలో భాగంగా నిర్వహించినటువంటి మహాధర్నా కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు, బిజెపి పార్లమెంట్ విప్ కొండా విశ్వేశ్వర్ రెడ్డి రంగారెడ్డి జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్, మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇంచార్జ్ అందెల శ్రీరాములు హాజరై సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ఎంఐఎం పార్టీ మెప్పు కోసమే కాంగ్రెస్ పార్టీ ఇలాంటి నిర్ణయాలు తీసుకుంటుందని మెజారిటీ ప్రజల అభిప్రాయానికి గౌరవించి వెంటనే ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీకి యావత్ తెలంగాణ ప్రజలందరూ తగిన గుణపాఠం చెప్తారని మండిపడ్డారు. అనంతరం శ్రీరాములు మాట్లాడుతూ బడంగ్ పేటను చార్మినార్ లో విలీనం చేయడం ద్వారా మరో 20 సంవత్సరాలు మన ప్రాంతం వెనుకబడుతుందని ఎలాంటి అభివృద్ధికి నోచుకోమని తెలిపారు. పాతబస్తీ లోని హిందువులందరూ అక్కడి బాధలు భరించలేక ఈ ప్రాంతంలో ప్రశాంతంగా నివసిస్తున్నారని మళ్లీ ఈ ప్రాంతాన్ని తీసుకెళ్లి చార్మినార్ లో కలిపి వారి మనోభావాలను కాంగ్రెస్ ప్రభుత్వం మరోసారి దెబ్బతీసిందని ఆరోపించారు. వెంటనే బడంగ్ పేట్ ను ప్రత్యేక జోన్ గా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, కార్పొరేషన్ నాయకులు, వివిధ కాలనీ అధ్యక్షులు, వివిధ కుల సంఘాల నేతలు పెద్ద ఎత్తున పాల్గొని తమ మద్దతును తెలిపారు.






## తెలంగాణ గ్లోబల్ సమ్మిట్ -2025' ఆర్థిక సదస్సుకు

# ప్రభుత్వం భారీ ఏర్పాట్లు







**గ్లోబల్ సమ్మిట్ ఏర్పాట్లపై ఏరియల్ సర్వే ద్వారా ఏర్పాట్లను పరిశీలించిన**

**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి**

మహేశ్వరం, డిసెంబర్ 06,(ప్రజా కలం)

ఈ నెల 8, 9 తేదీల్లో ఫ్యూచర్ సిటీ వేదికగా నిర్వహించే ప్రతిష్ఠాత్మక 'తెలంగాణ గ్లోబల్ సమ్మిట్ -2025' ఆర్థిక సదస్సుకు ప్రభుత్వం భారీ ఏర్పాట్లు చేస్తోంది. ఏర్పాట్లను గ్లోబల్ సమ్మిట్ ఏర్పాట్లపై ఏరియల్ సర్వే ద్వారా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పరిశీలించారు. రేపు ఉదయంలోపు అన్ని పనులు పూర్తిచేసి డ్రై రన్ నిర్వహించనున్నారు. ఈ సమ్మిట్కు 2 వేల మంది దేశ, విదేశీ అతిథులు హాజరవుతారని అధికారులు అంచనా వేశారు. ఇప్పటికే 4,800 మంది అంతర్జాతీయ ప్రముఖులకు తెలంగాణ ప్రభుత్వం ఆహ్వానాలు పంపింది. అయితే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇవాళ సమ్మిట్ ఏర్పాట్లపై ఏరియల్ సర్వే నిర్వహించారు. తన సహచర మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తో కలిసి ఏరియల్ సర్వే ద్వారా సదస్సు జరిగే ప్రాంతాన్ని పరిశీలించారు. కాగా, ఈ గ్లోబల్ సమ్మిట్లో రెండు రోజుల పాటు మొత్తం 27 ప్రత్యేక ప్యానెల్ చర్చలు జరగనున్నాయి. ముఖ్యంగా ఎనర్జీ, గ్రీన్ మొబిలిటీ, ఐటీ సెమీ కండక్టర్లు, హెల్త్, ఎడ్యుకేషన్, టూరిజం, అర్బన్ ఇన్ఫ్రాస్ట్రక్చర్, వ్యవసా–యం, పరిశ్రమలు, మహిళా వ్యాపారవేత్తల ప్రోత్సాహం, గిగ్ ఎకానమీ, సామాజిక సంక్షేమం, స్టార్టప్లు వంటి విభిన్న రంగాలపై చర్చలు ఉంటాయి.తెలంగాణ భవిష్యత్‌కు గ్లోబల్ సమ్మిట్ కీలకం

రాష్ట్ర ప్రయోజనాలకు ఎంతో ఉపయోగకరం

6 ఖండాలు 44 దేశాలు 154 మంది ప్రతినిధులు

ఎల్లుండి మధ్యాహ్నం 1:30కి సమ్మిట్ ప్రారంభం

సమ్మిట్‌ను ప్రారంభించనున్న గవర్నర్ 8న మ.2:30కి సీఎం రేవంత్‌రెడ్డి ప్రసంగం

నీతిఆయోగ్ ఐ బి ఎస్ సూచనలతో విజన్ డాక్యుమెంట్

9న సాయంత్రం 6 గంటలకు ముగింపు-భట్టి అన్ని రాజకీయ పార్టీలకు ఆహ్వానం

ఇండిగో సంక్షోభంతో ప్రత్యామ్నాయ ఏర్పాట్లు

అవసరమైతే ప్రత్యేక విమానాలు ఏర్పాటు చేయడం జరిగిందని బట్టి విక్రమార్క తెలిపారు.

## శ్రీ తేజకు అల్లు ఏం చేశాడో తెలుసా

హైదరాబాద్ : అదో యాక్సిడెంట్.. కావాలని చేసింది కాదు.. జరిగిన ఘోరానికి ఆయన అసలు బాధ్యుడు కాదు.. అయినా ఆయన్నే టార్గెట్ చేశారు. ప్రాణం పోయిందని.. ఒక ప్రాణం ఊపిరిపై ఉందని ఆడిపోసుకున్నారు.. అయినా ఆ హీరో పడ్డాడు. ఆ కుటుంబానికి జీవితంలో చూడనంత, అందుకోలేనంత సాయం చేశాడు. కోట్ల రూపాయలు ఖర్చు చేసి ఇ శ్రీతేజ్ ను బతికించాడు. అయినా ఇప్పటికీ ఆ అపనిందలు అల్లు అర్జున్ మోస్తూనే ఉన్నాడు. శ్రీతేజ్ కుటుంబానికి ఎంతో చేసినా చెప్పుకోలేని స్థితిలో బన్నీ ఉన్నాడు. కానీ కొన్ని వక్రమీడియాలు మాత్రం బన్నీని టార్గెట్ చేసి శ్రీతేజ్ ను పావుగా వాడుతూ ఇప్పటికీ విషం చిమ్ముతూనే ఉన్నాయి. బన్నీ ఆ కుటుంబానికి ఎంత చేశాడన్నది మాత్రం ఎవరూ చెప్పడం లేదు. ఆ నిజాన్ని బయటపెట్టడం లేదు. కొంతకాలంగా సోషల్ మీడియాలో హీరోల మీద, ముఖ్యంగా అల్లు అర్జున్ మీద జరుగుతున్న నిరాధారమైన, ద్వేషపూరిత ప్రచారం చూస్తే చాలా బాధ కలుగుతోంది. ఒక విషయాన్ని గురించి పూర్తి నిజాలు తెలుసుకోకుండా కేవలం హీరోల మధ్య 'ఫ్యాన్ వార్స్' కోసం ఇంత చీప్‌గా, నెగటివ్‌గా ప్రచారం చేయడం వల్ల ఎవరికి ఏమీ ఒరగదు. కనీసం ఇలాంటి సున్నితమైన విషయాల్లోనైనా సంయమనం పాటిద్దాం.ఇప్పుడు అల్లు అర్జున్ శ్రీతేజ్ అంశం మరోసారి వార్తల్లో నిలుస్తోంది.. కొందరు కావాలనే అసత్య సమాచారాన్ని వ్యాప్తి చేస్తూ అల్లు అర్జున్‌పై బురద జల్లడానికి ప్రయత్నిస్తున్నారు. కానీ, నిజంగా అక్కడ ఏం జరిగింది, శ్రీతేజ్ కోసం అల్లు అర్జున్ ఎంత చేశారు అనే వాస్తవాలను ఒకసారి పరిశీలిద్దాంతొక్కిసలాట ఘటనలో గాయపడిన శ్రీతేజ్ చికిత్స కోసం అల్లు అర్జున్ ఇప్పటివరకు దాదాపు 3.25 కోట్లు ఖర్చు చేశారు.ఇందులో 1.5 కోట్లు శ్రీతేజ్ భవిష్యత్తు కోసం ఫిక్స్‌డ్ డిపాజిట్ రూపంలో ఉన్నాయి. దీనిపై ఇప్పటివరకు వచ్చిన 17 లక్షల వడ్డీని కూడా బ్యాంక్ శ్రీతేజ్ తండ్రికి అందజేసింది.

పెండింగ్‌లో ఉన్న హాస్పిటల్ ఖర్చులు 75 లక్షల దాకా అల్లు అర్జున్ స్వయంగా చెల్లించారు. చికిత్సతర్వాత శ్రీతేజ్ కోసం అయ్యే రిహాబిలిటేషన్ ఖర్చు కూడా తామే భరిస్తామని అల్లు అర్జున్ బృందం చెప్పింది. అయితే దీనికి దిల్ రాజు గారు మధ్యవర్తిగా ఉండి, "ఆ బాధ్యత నేను చూసుకుంటాను" అని చెప్పినట్లు తెలుస్తోంది.

## సాయి ఈశ్వర్ కు 50 లక్షలు ఆర్థిక సహాయం అందించాలి

సికింద్రాబాద్ : గాంధీ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న సాయి ఈశ్వర్ ను ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ పరామర్శించారు. సాయి ఈశ్వర్ కుటుంబానికి 50 లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందించాలని డిమాండ్ చేసారు. మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను కోరారు. 42 శాతం రిజర్వేషన్ ఇస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాతరేవంత్ ప్రభుత్వం మోసం చేసింది.అధికార దుర్వినియోగం, దౌర్జన్యాలకు కాంగ్రెస్ పార్టీ పాల్పడుతోందని అన్నారు. బిసి బిడ్డలు ఆవేశాలకు గురై బలవన్మరణాలకు పాల్పడవద్దని కోరారు. అధికార పార్టీ నేతల దౌర్జన్యాలకు నిర్మల్ జిల్లాలో సర్పంచ్ అభ్యర్థి భర్త రవీందర్ ఆత్మహత్య చేసుకున్నాడు. నల్లగొండ జిల్లాలో సర్పంచ్ అభ్యర్థి భర్తను కిడ్నాప్ చేసి మూత్రం తాగిస్తారా? ముఖ్యమంత్రి నియోజకవర్గ పరిధిలో 28 కి 25 గ్రామపంచాయితీలు ఏకగ్రీవం ఎలా అయ్యాయని అన్నారు. జనాభా లో సగభాగం ఉన్న బిసి లు ఏకమై గద్దె దింపుతామని హెచ్చరించారు.

## ముమ్మాటికి పోలీసుల హత్య

హైదరాబాద్ : ఓ దళిత యువకుడు రాజేష్ ను ఆకారణంగా కేసులో విచారణ పేరుతో పోలీసులు హత్య చేశారని ఎం ఆర్ పి ఎస్ వ్యవస్థాపకుడు మందకృష్ణ మాదిగ ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమాజిగూడ ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.

# ఘనంగా హనుమాన్ పడిపూజ కార్యక్రమం

వాజేడు డిసెంబర్ 06(ప్రజా కలం) మండల పరిధిలోని ధర్మవరం గ్రామంలో



హనుమాన్ దీక్ష స్వాములు, గ్రామస్తుల ఆధ్వర్యంలో శ్రీ అభయాంజనేయ స్వామి వారి ఆలయం వద్ద గురు స్వామి సౌమిత్రి వేణుగోపాల చార్యులచే ఘనంగా హనుమాన్ పడిపూజ కార్యక్రమం నిర్వహించారు. వెంకటాపురం వాజేడు మండలాల హనుమాన్ దీక్ష స్వాములు భారీ సంఖ్యలో పాల్గొని పూజలు నిర్వహించారు. వివిధ గ్రామాలలోని భక్తులు అధిక సంఖ్యలో స్వామివారిని దర్శించుకుని అన్నదాన కార్యక్రమంలో పాల్గొని అనంతరం తీర్థప్రసాదాలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువత, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# వర్ధన్నపేట సి హెచ్ సి లో విజిలెన్స్ ఆకస్మిక దాడి!

### -రోగుల మెనూకే ఫోకస్ నాణ్యత
### -పరిమాణాలపై సమగ్ర పరిశీలన.

(వరంగల్/వర్ధన్నపేట) డిసెంబర్ 6 ప్రజాకలం ప్రతినిధి:
వరంగల్ జిల్లా వర్ధన్నపేట కమ్యూనిటీ హెల్త్ సెంటర్ (సి హెచ్ సి)లో ఈ రోజు విజిలెన్స్ శాఖ అధికారులు ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ప్రాంతీయ విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారి శ్రీ ఎస్. శ్రీనివాస్ (అదనపు ఎస్పీ),




తహసీల్దార్ శ్రీ ఏ. వెంకట భాస్కర్, సిఐ శ్రీ కె. కిశోర్, పీసీ శ్రీ డి. కిరణ్ బృందంగా ఈ తనిఖీ చేపట్టారు.తనిఖీ సందర్భంగా అధికారులు ఆసుపత్రిలో చేరిన రోగులను ప్రత్యక్షంగా కలుసుకుని వారికి అందుతున్న ఆహారంపై వివరాలు తెలుసుకున్నారు. మెనూ నాణ్యత, పరిమాణం, సమయానికి సరఫరా వంటి అంశాలపై ప్రత్యేకంగా అభిప్రాయాలు సేకరించారు. ఆహార సరఫరా రికార్డులు, కాంట్రాక్టర్ వివరాలు, రోజువారి డైట్–షీట్‌లు, స్టాక్ రిజిస్టర్‌లను పరిశీలించిన అధికారులుఆసుపత్రి పరిపాలన ప్రభుత్వ నియమావళిని పాటిస్తున్నారా లేదా అనే దానిపై లోతుగా పరిశీలించారు.ఈ తనిఖీ విజిలెన్స్ %డ% ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ జనరల్ శ్రీమతి శికా గోయల్, ఐ పి యస్ ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్త దర్యాప్తు భాగంగా నిర్వహించబడింది. అధికారుల ఆకస్మిక సందర్శనతో ఆసుపత్రి సిబ్బందిలో కొంతసేపు హడావుడి నెలకొంది. రోగులకు అందిస్తున్న సేవల స్థాయిపై స్పష్టమైన నివేదిక సిద్ధం చేయనున్నట్లు సమాచారం.

# ఘనంగా అంబేద్కర్ 69వ వర్ధంతి వేడుకలు

### రాజ్యాంగ నిర్మాతకు ఘన నివాళులు అర్పించిన
### -చింతూరు డివిజన్ దళిత నాయకులు
### -ప్రముఖ న్యాయవాది అవులూరి.
### సత్యనారాయణను శాలువాతో సన్మానించిన
### దళిత నాయకులు

. వి ఆర్ పురం, డిసెంబర్ 06 ప్రజాకలం ప్రతినిది:
భారత రాజ్యాంగం నిర్మాత, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డా. బీ. ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన చింతూరు డివిజన్ దళిత నాయకులు.ఈ కార్యక్రమంనకు ముఖ్య అతిధిగా ప్రముఖ న్యాయవాది అవులూరి. సత్యనారాయణ హాజరయ్యారు.
ఈ సందర్భంగా ప్రముఖ న్యాయవాది సత్యనారాయణ,దళిత నాయకులు మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత,బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి,భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని,మన దేశానికి రాజ్యాంగ రూపాకల్పన చేసిన మహోన్నత వ్యక్తి డాక్టర్ బిఆర్ అని కొనియాడారు.ప్రతి యువత అంబేద్కర్ ను ఆదర్శంగా తీసుకోని,మనకు ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని బాగుగా చదువుకుని మంచి మంచి ఉద్యోగాలలో స్థిరపడాలన్నారు.అనంతరం న్యాయవాది సత్యనారాయణ శాలువాతో సత్కరించిన డివిజన్ దళిత నాయకులు.ఈ కార్యక్రమంలో చింతూరు డివిజన్ అంబేద్కర్ అభిమానులు పాల్గొన్నారు.





# పెరిక కులస్తులు అన్ని రంగాల్లో రాణించాలి

### -ప్రతి జిల్లాకు ఒక పెరిక కుల ఆత్మగౌరవ భవనం
### -తెలంగాణ రాష్ట్ర పెటిక కుల సంఘం అసోసియేట్ అధ్యక్షులు ఆక రాధాకృష్ణ
### -వరంగల్, హనుమకొండ జిల్లాల పెరిక కుల సంఘం ఎన్నిక
### -వరంగల్ అధ్యక్ష, కార్యదర్శులుగా అచ్చ వినోద్ కుమార్, చింతం యాదగిరి
### -వరంగల్ జిల్లా గౌరవ అధ్యక్షులుగా బొలుగొడ్డు శ్రీనివాస్
### -హనుమకొండ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులుగా సాయిని నరేందర్, అంకతి సాంబయ్య
### -ముఖ్య సలహాదారుగా దిడ్డి నరేందర్

హనుమకొండ డిసెంబర్ 6 ప్రజా కలం ప్రతినిధి
సకల సామాజిక రంగాల్లో పెరిక కులస్తులు అభివృద్ధి చెందడం కోసం తెలంగాణ పెరిక కుల రాష్ట్ర కమిటి కృషి చేస్తుందని, ప్రభుత్వ పెద్దల సహకారం తీసుకొని ప్రతి జిల్లాకు ఒక పెరిక కుల ఆత్మగౌరవ భవనం నిర్మించి అందులో విద్యార్థుల కోసం వసతి గృహాలను నిర్మించి పెరిక కుల అభివృద్ధికి చిత్తశుద్ధితో కృషి చేస్తుందని తెలంగాణ రాష్ట్ర పెరిక కుల సంఘం రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు ఆక రాధాకృష్ణ తెలిపారు. వరంగల్ జిల్లా కేంద్రం పెరిక వాడ ప్రతాపరుద్ర ఫంక్షన్ హాల్ లో దిడ్డి నరేందర్ అధ్యక్షతన జరిగిన వరంగల్, హనుమకొండ జిల్లాల పెరిక కమిటి ఎన్నిక సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఐక్యత ద్వారనే ఏదైనా సాధించవచ్చని, రాష్ట్ర కమిటి చొరవతో పెరిక కుల ప్రజలను విద్య, వైద్య, ఉద్యోగ, ఉపాధి, రాజకీయ రంగాల్లో అభివృద్ధికి కృషి చేస్తామని అన్నారు. రాజకీయ రంగంలో బి.సి వాటా కోసం జరిగే పోరాటంలో పెరిక కులస్తులను ముందుంచుతామని రాష్ట్ర ముఖ్య సలహాదారు చింతం లక్ష్మీనారాయణ అన్నారు.

పెరిక కుల వరంగల్ జిల్లా కమిటి
వరంగల్ జిల్లా పెరిక కుల సంఘం ముఖ్య సలహాదారుగా దిడ్డి నరేందర్, అధ్యక్షుడుగా అచ్ఛ వినోద్ కుమార్, ప్రధాన కార్యదర్శిగా చింతం యాదగిరి, గౌరవ అధ్యక్షులుగా బొలుగొడ్డు శ్రీనివాస్, కోశాధికారిగా బేరె శంకర్, ఉపాధ్యక్షులుగా బేరి శరత్, బిళ్ళ కిషోర్, అక్కల రమేష్, ప్రచార కార్యదర్శిగా పోతరాజు రాజేశ్వరరావు, కార్యనిర్వాహక కార్యదర్శిగా నంద్రె అమర్, సంయుక్త కార్యదర్శిగా బొలుగొడ్డు ప్రభాకర్, న్యాయ సలహాదారుగా బరుపటి రవిరాజు, మీడియా ప్రతినిధిగా ముద్దసాని శ్రీనివాస్, జిల్లా కార్యవర్గ సభ్యులుగా సుంచు జగదీష్, కానుగంటి రాజు, బేర కిషన్, బిల్లా రమేష్, గౌరవ సలహాదారుగా సుంచు కట్టమల్లులను ఎన్నుకున్నారు.

పెరిక కుల హనుమకొండ జిల్లా కమిటి
హనుమకొండ జిల్లా పెరిక సంఘం అధ్యక్షులుగా న్యాయవాది, సామాజిక ఉద్యమకారులు సాయిని నరేందర్, ప్రధాన కార్యదర్శిగా గూడూరు మాజీ సర్పంచ్ అంకతి సాంబయ్య, కార్యనిర్వాహక అధ్యక్షులుగా బోల్ల వీరప్రతాప్, ఉపాధ్యక్షులుగా వనపర్తి రాజన్న, కెత్తె రవి, కార్యనిర్వాహక కార్యదర్శిగా అచ్చ పరమేశ్వర్, కోశాధికారిగా పూజారి జితేందర్, ప్రచార కార్యదర్శిగా ఆడిటర్ పూజారి సత్యనారాయణ, కార్యదర్శులుగా సంగని సాంబయ్య, ఆక జగదీష్, ప్రచార కార్యదర్శిగా అప్పని వెంకటేశ్వర్లను ఎన్నుకున్నారు.
కొత్తగా ఎన్నికైన రెండు జిల్లాల కమిటీ నాయకులకు ప్రొఫెసర్ వడ్డే రవీందర్, రాష్ట్ర ముఖ్య సలహాదారులు చింతం లక్ష్మీనారాయణ, డాక్టర్ సంగని మల్లేశ్వర్, పెరిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎర్రంశెట్టి ముత్తయ్య, రాష్ట్ర గౌరవ అధ్యక్షులు లక్కర్సు ప్రభాకర్ వర్మ, రాష్ట్ర కార్యనిర్వహక అధ్యక్షులు ధనేకుల కృష్ణ, ప్రధాన కార్యదర్శులు బొలిశెట్టి రంగారావు, కర్రె సురేందర్, అసోసియేట్ అధ్యక్షులు సంగని హరికిషన్, కోట మల్లికార్జున్, ఆర్థిక కార్యదర్శి బోడకుంటి సుధాకర్, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు బియ్యాని శివకుమార్, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి అప్పని సతీష్, ములుగు జిల్లా అధ్యక్షులు పల్నాటి నాగేశ్వరరావు, రాష్ట్ర నాయకు చిడెం మోహన్ రావు, దిడ్డి మోహన్ రావు, గంప నాగరాజు, నట్టే మోహన్ రావు, కానుగంటి శ్రీనివాస్, బుసిగొండ ఓంకార్, అప్పని మాధవరావు, చింతం రమేష్, మీశెట్టి రాజేశ్వర్ రావు, వివిధ సంఘాల నాయకులు తాడిశెట్టి క్రాంతి కుమార్, వల్లాల జగన్ గౌడ్, తదితరులు అభినందనలు తెలిపారు.

# నందిగామ గ్రామ పంచాయతీలో వైఎస్సార్ మండల అధ్యక్షుడు ఆకుల వెంకటరామారావు ఆధ్వర్యంలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమం



ఎటపాక, డిసెంబర్ 06 ప్రజాకలం ప్రతినిధి
అల్లూరి జిల్లా,వరంపచోడవరం నియోజకవర్గం ఎటపాక మండలం నందిగామ గ్రామ పంచాయతీలో వైఎస్సార్ మండల అధ్యక్షుడు ఆకుల వెంకటరామారావు ఆధ్వర్యంలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మండలం అధ్యక్షులు ఆకుల. వెంకట రామారావు(పెద్దోడు) మాట్లాడుతూ ఎమ్మెల్సీ అనంత బాబు రంపచోడవరం నియోజకవర్గ ఇంచార్జ్ నాగులపల్లి ధనలక్ష్మి ఆదేశాల మేరకు కోటి సంతకాల సేకరణ చేయడం జరిగిందన్నారు. పేద ప్రజలకు విద్య వైద్య అందని ద్రాక్షాలా మారిందని, సూపర్ సిక్స్ అనే మాయ మాటలు చెప్పి ప్రజలని మోసం చేశారు అని అన్నారు..అలానే నందిగామ గ్రామ కమిటీ నీ కూడ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. గ్రామ కమిటీ అధ్యక్షుడుగా చిలకల నరసింహారావుని ఏకగ్రీవం ఎన్నుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామసర్పంచ్ ఇంజిలపు బేబీ,చంద్ర సుధాకర్ రావు,యలం.సీతయ్య,చిలకల నరసింహారావు, గోదపర్తి నాగయ్యా,యలం సంతోష్,లకసాని త్రిమూర్తులు, ఇంజిలపు శ్రీహరి,చిలుకూరి నాగేశ్వరావు,ఇంజిలపు నాగేశ్వరావు,చిలకంటి రాంబాబు,పులుసు భాస్కరరావు,కంచర్ల నర్సయ్య,చిలకల రమేష్,సిద్ధి.రాజేష్,అరవ సతీష్,ఏళ్ళకి రాజేష్, చిలకంటి సురేంద్ర,ఏళ్ళకి కొండబాబ తోటకూరి కృష్ణార్జునరావు,ఇంజిలపు రామోజీ,బుయ్యన భద్రరావు,దార రమేష్,బుయ్యన శ్రీనివాసరావు,పాలకుర్తి సంజీవరావు, ఆదినారాయణ, నాకరకంటి సంతోష్,తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా అంబేద్కర్ 69 వ వర్ధంతి వేడుకలు

### అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లార్పించిన బార్ అసోసియేషన్ అధ్యక్షులు కోట దేవదానం

, భద్రాచలం , డిసెంబర్ 6 ప్రజాకలం ప్రతినిది
భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 69వ వర్ధంతిని పురస్కరించుకుని, భద్రాచలం బార్ అసోసియేషన్ అధ్యక్షులు కోట దేవదానం ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ సెంటర్‌లో ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. భద్రాచలం బార్ అసోసియేషన్ అధ్యక్షులు కోట దేవదానం , ఇతర ముఖ్య నాయకులతో కలిసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు కోట దేవదానం గారు మాట్లాడుతూ, అంబేద్కర్ గారు అందించిన రాజ్యాంగం మన న్యాయ వ్యవస్థకు మూలస్తంభమని, సామాజిక సమానత్వం కోసం, నిస్సహాయులకు న్యాయం అందించడం కోసం ప్రతి న్యాయవాది కృషి చేయాలని ఉద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ సున్నం రమేష్, జనరల్ సెక్రెటరీ పూసాల శ్రీనివాసచారి, సీనియర్ న్యాయవాది తిరుమల రావు, వలవల సురేష్, బి.రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# గుండాల లో ఘనంగా అంబేద్కర్ 69వ వర్ధంతి వేడుకలు

ఎటపాక , డిసెంబర్ 06 ప్రజాకలం ప్రతినిధి : డా.బిఆర్.అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా ఎటపాక మండలం పరిధిలో గుండాల కాలనీ గ్రామంలో గ్రామస్తులు ఆధ్వర్యంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి మిఠాయిలు పంచి పెట్టారు. ఈ క్రమంలో గ్రామస్తులు మరియు పంచాయతీ సెక్రటరీ సుబ్బారావు, గుండాల పీ సా గ్రామ కమిటీ సెక్రటరీ, సీ పీ యం పార్టీ గ్రామ సెక్రటరీ ముఖ్య అతిధులుగా ముఖ్య అతిథులుగా పాల్గోని అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించి మాట్లాడుతూ నవ భారత రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్. అంబేద్కర్ అని అన్నారు. దేశంలోని ప్రతీ పౌరునికి జీవించే హక్కును కల్పించిన గొప్ప మహనీయుడు అంబేద్కర్ అని కొనియాడారు. భారత రాజ్యాంగాన్ని రచించి గొప్ప ప్రజాస్వామ్యాన్ని ఏర్పాటు చేసిన మహావ్యక్తి అని పేర్కొన్నారు. మన రాజ్యాంగాన్ని ప్రపంచ దేశాలు సైతం ఆదర్శంగా తీసుకుంటున్నాయని, అంతటి ప్రపంచ మేధావి డా.బి.ఆర్.అంబేద్కర్ అన్నారు. అంతేకాకుండా గొప్ప సామాజిక వేత్త , ఆర్థిక వేత్త, కులరహిత సమాజం , సమ సమాజ స్థాపన కోసం ఆయన చూపిన మార్గం ఎనలేనిదని పేర్కొన్నారు. భారతదేశ పీడిత ప్రజల విముక్తి కోసం తన జీవితాన్నే త్యాగం చేసిన మహోన్నత వ్యక్తి అని అన్నారు. ఆయన పోరాట పటిమ , ఆశయ సాధన ప్రతీ ఒక్కరికి ఆదర్శమని పేర్కొన్నారు. ఆ దిశగా ప్రతీ ఒక్కరూ నడుచుకోవాలన్నారు. అటువంటి మహాను భావుని జయంతి నిర్వహించుకోవడం సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో గుండాల అంబేద్కర్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.





## జాతీయ బీసీ యువజన సంఘం అధ్యక్షులు కనకాల శ్యామ్ కురుమ నివాసంలో అంగరంగ వైభవంగ అయప్ప మహా పడిపూజ

హైద్రాబాద్ డిసెంబర్ 6(ప్రజాకలం న్యూస్)

మన్సూరాబాద్ మధురానగర్ కాలనీలో జాతీయ బీసీ యువజన సంఘం అధ్యక్షులు కనకాల శ్యామ్ కురుమ గురుస్వామి నివాసంలో శుక్రవారం ఆయన జన్మదినోత్సవం సందర్భంగా అయప్ప మహా పడిపూజ కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. బచ్చు విశ్వనాద్ గుప్తా గురుస్వామి ఆధ్వర్యంలో జరిగిన ఈ మహా పడిపూజకు వందలాదిమంది అయ్యప్ప స్వాములు, భక్తులు,చుట్టుపక్కల కాలనీల ప్రజలు భారీ సంఖ్యలో హాజరై భక్తి పరవశంతో పాల్గొన్నారు.కన్నుల పండుగగా జరిగిన ఈ మహోత్సవంలో అంబర్‌పేట్ విజయేందర్ గురుస్వామి ఆధ్వర్యంలో భజనలు, పల్లకి ఊరేగింపు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. దివ్యంగా అలంకరించిన పల్లకితో స్వాములు చేసిన ఊరేగింపు కాలనీ అంతటా ఆధ్యాత్మిక వాతావరణాన్ని మరింత అలంకరించింది. ఈ సందర్భంగా మాట్లాడిన కనకాల శ్యామ్ కురుమ గురుస్వామి ప్రతి ఒక్కరి జీవనం ఎంత బిజీగా ఉన్నా కూడా రోజులో కొంత సమయం ఆధ్యాత్మికతకు కేటాయిస్తే మనసుకు ప్రశాంతి, కుటుంబానికి సుఖసంతోషాలు కలుగుతాయని పేర్కొన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్,రాష్ట్ర నాయకులు,గురుస్వాములుసూర్యప్రకాశ్, మల్లేష్, మాలిగ లింగం, హరీష్,రఘు యాదవ్, శశిధర్ రెడ్డి, నరేష్ ప్రజాపతి, హయత్‌నగర్ శీను, సత్యనారాయణ, దెందే ఆనంద్, జానకిరామ్, బాబు, శ్రీధర్ గురుస్వాములు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలి

వలిగొండ డిసెంబర్ 6 ప్రజాకలం:అంబేద్కర్ ఆశ సాధనకు కృషి చేయాలని జై భీమ్ యూత్



అసోసియేషన్ సభ్యులు అన్నారు.యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని రెడ్లరేపాక గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా ఆయన కాంస్య విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం పలువురు మాట్లాడుతూ అంబేద్కర్ అసమానతలు లేని సమాజం కోసం పాటుపడ్డాడని,పేద,బడుగు బలహీన వర్గాల,అభ్యున్నతికి కృషి చేశారని తెలిపారు.ఈ కార్యక్రమంలో కదిరేణి మురళి, సుక్క రాములు,గాడిపల్లి సురేష్,సుక్క ఉప్పలయ్య,గాడిపల్లి పోశయ్య,సుక్క స్వామి,కందుల మహేష్,కదిరేణి మహేష్,కందుల ప్రవీణ్,కందుల శివ,రాహుల్,శ్రవణ్,శివాజీ,అజయ్,సుక్క సంపత్,వినీల్,నవదీప్, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తా

### సర్పంచి అభ్యర్థి కౌడే లలిత ఐలయ్య

వలిగొండ డిసెంబర్ 06 ప్రజాకలం:ఆశీర్వదించి గెలిపిస్తే గ్రామాన్ని అభివృద్ధి చేస్తానని మండల పరిధిలోని నాతాళ్లగూడెం కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి కౌడే లలిత ఐలయ్య అన్నారు.గ్రామాన్ని అభివృద్ధి చేయడమే తన లక్ష్యమని,పదవి కోసం కాదు, ప్రజల సంక్షేమం కోసం పనిచేసే వ్యక్తినన్నారు.స్థానిక శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి సహకారంతో గ్రామానికి మరిన్ని నిధులు తీసుకువచ్చి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతామని పేర్కొన్నారు.గ్రామ ప్రజలు ఆశీర్వదించి ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపిస్తే నిస్వార్థంగా సేవ చేస్తానని,గ్రామ అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానన్నారు.






# డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 69వ వర్ధంతి

### మహనీయుడు భారత రాజ్యంగ నిర్మాత, న్యాయవాది, ఆర్థిక శాస్త్రవేత్త, భారతదేశ మొదటి న్యాయశాఖ మంత్రి.

ప్రజాకలం/జగత్గిరిగుట్ట. (ప్రతినిధి)

శనివారం బాబా సాహెబ్ అంబేద్కర్ 69వ వర్ధంతిని పురస్కరించుకొని మహనీయుడు భారత రాజ్యంగ నిర్మాత, న్యాయవాది, ఆర్థిక శాస్త్రవేత్త, భారతదేశ మొదటి న్యాయశాఖ మంత్రి డాక్టర్. బాబాసాహెబ్ భీంరావ్ రాంజీ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా అఖిల భారత దళిత సంఘం ఆధ్వర్యంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 127 డివిజన్ పరిధిలో నిర్వహించిన రాజ్యాంగ పరిరక్షణ సదస్సు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి పాల్గొన్నారు.అనంతరం హన్మంతన్న మాట్లాడుతూ బాబాసాహెబ్ అంబేద్కర్ తన కుటుంబాన్ని బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కొరకు త్యాగం చేశారని వారి సతీమణి అయినటువంటి రమాబాయి కూడా తన వెన్నంటే ఉండి అనగారిన వర్గాల అభ్యున్నతి కొరకు బాబాసాహెబ్ గారిని ప్రోత్సహించారు తన కన్న బిడ్డల్ని సైతం లెక్కచేయకుండా బడుగు బలహీన వర్గాలు సొసైటీలో గౌరవంగా జీవించడానికి కృషి చేశారు బాబా సాహెబ్ ని అందరివాడిని చేయలేకపోయాము దానికి చింతిస్తున్నాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో అమర్ బాబు, అవిజె జేమ్స్, ఐల్లయ్య, మేడ్చల్ మల్కాజ్గిరి మహిళా అధ్యక్షురాలు ఆర్ లక్ష్మి , డివిజన్ అధ్యక్షులు పెరిక శివ, బేకు శ్రీనివాస్, పండరి, గణేష్, ఎండి జాకీర్ , సంతోష్ ముదిరాజ్, ఎండి. లాయక్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఐల్లయ్య గౌడ్, ఎస్సి సెల్ అధ్యక్షులు శ్యామ్, కార్యం ప్రకాష్, శ్రీనివాస్ ముదిరాజ్, సల్మాన్ అహ్మద్,భాస్కర్ చారి, మురళి చారి, అజార్, శ్యామ్ సుందర్ మహిళ అధ్యక్షులురాలు మాధవి రాణి, చిన్నమ్మ, నీల గుప్త, జానకి, ఎస్ లక్ష్మి దళిత నాయకులు మరియు సీనియర్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

## ముంబై బహుజనులచే చైత్యభూమి వద్ద అంబేడ్కర్ కు నివాళి

నిజామాబాద్,(ప్రజా కలం ప్రతినిధి) డిసెంబర్ 06:

డాక్టర్ బాబాసాహెబ్ అంబేడ్కర్ గారి 69వ మహాపరినిర్వహణ్ దివస్ కి ముంబై తెలుగు బహుజన సమాఖ్య (ఎంటిబిఎస్) ఆధ్వర్యంలో నివాళి అర్పించారు. ఎంటిబిఎస్ ద్వారా చైత్యభూమికి విచ్చేసే భీమా సైనికులకు ప్రతి సంవత్సరం వలె ఈ ఏటా కూడా వేయి మందికి పైగా అన్నదానం చేశారు. ముఖ్య అతిథుగా విచ్చేసిన డాక్టర్ శిల్ల చరణ్ మాట్లాడుతూ బాబాసాహెబ్ అంటేనే ఈ దేశాన్నికి దిక్సూచి. ఆయన తన జీవిత కాలమంతా అనేక అంశాలపై రచనలు చేశారు. పైగా భారత రాజ్యాంగం రాసి అందులో సమతా, న్యాయం, బంధుత్వం, ప్రజాస్వామ్యం లాంటి విలువల రాజ్యం ఆశించారు.

అయితే నేడు అయన వర్ధంతి సాక్షిగా ఆ గొప్ప విలువల కోసం సాధ్యమైంత వరకు అందరం కల్సి కృషి చేద్దామని, ఇదే ఆయనకు నిజమైన నివాళి అవుతుందని డాక్టర్ చరణ్ అన్నారు. ఇందులో అంబేడ్కర్ ఆంధ్ర యువజన సంఘంకి చెందిన జి. శేషగిరిరావు, ఎం.స్వామి, ఎన్.వెంకటేష్ రావు, ఆంధ్ర ప్రజా సంఘంకి చెందిన మాకే రాంబాబు, జె.ఎస్ మూర్తి, గోగి విష్ణు, పి. ఆనంద్ కుమార్, విశాలాంధ్ర సంఘం నాయకులైన ఎస్. బాబు, జి. కేశవరావు, ఎం.రాంబాబు, ఆంధ్ర యువజన సంఘం నాయకులైన వడ్డి



సూర్యనారాయణ, మంద ప్రసాదరావు, మహిళా మణులైన నేలపూడి సారిక, ఎన్. నిర్మల, మమత మాల, ఎంటిబిఎఫ్ నేతలైన రమేష్ చావల్, నరపాక లక్ష్మణ్ మహారాజ్, సంటి శంకర్, కొంపెల్లి జాన్ పాల్గొన్నారు.

## ముంబైలోని టెలిఫోన్ నిగమ్ ఎంప్లాయిస్ అంబేడ్కర్ కు నివాళి

నిజామాబాద్,(ప్రజా కలం ప్రతినిధి) డిసెంబర్ 06:

దేశంలో ఉన్న ప్రభుత్వపు ఎంప్లాయిస్ భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేడ్కర్ కు నివాళి అర్పించడం ముంబైలో అనవహితీగా వస్తున్న విషయం విధితమే. శనివారం



ఉదయం తూర్పు విలేపార్లే మహానగర్ టేలిఫోన్ నిగమ్ లిమిటెడ్ జోన్-3 (ఎంటిఎన్ఎల్) కు చెందిన తమ కార్యాలయంలో డాక్టర్ బి.ఆర్ అంబేడ్కర్ చిత్రపటానికి ఓ ఎంప్లాయిస్ ఐన సుంకరి సదానంద్ గారు పూలమాలలు వేసి ఘనంగా నీవాళ్లు అర్పించారు. వాస్తవానికి వార్తమానంలో తమ కార్మికులు పొందుతున్న అనేక సౌకర్యాలు, సంక్షేమ పథకాలు బాబాసాహెబ్ వల్లనే అనేది తెల్సిందే కావున ఆయనను స్మరించడం తమ కనీస కర్తవ్యమని సభ్యులు అన్నారు. ఈ సందర్భంగా అంబేడ్కర్ 69వ వర్ధంతి కార్యక్రమంలో స్టాఫ్ సభ్యులైన డిసోజా మేడం, కిరణ్ కుమార్, పరమేశ్వర్ యాదవ్, కార్బరి బొబాటే, కొక్కు నర్సింగరావు, నెగి, గుప్తే మేడం, మోరే మేడం, ఘరత్ మేడం, చౌబె మేడం, సరస్వతి మేడం తదితర్లు సుమాంజలీలు అర్పించారు.

## వర్ధన్నపేటలో పోలింగ్ అధికారుల శిక్షణపై ఉన్నతాధికారుల పరిశీలన

### -ఎన్నికల ఏర్పాట్లను ఖచ్చితంగా అమలు చేయాలని ఆదేశాలు.

(వరంగల్/వర్ధన్నపేట)డిసెంబర్ 6 ప్రజాకలం ప్రతినిది:

గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో వర్ధన్నపేటలో ఏర్పాటు చేసిన పోలింగ్ అధికారుల శిక్షణ కార్యక్రమాన్ని ఉన్నతాధికారులు శుక్రవారం పరిశీలించారు. జెడ్ పి హెచ్ ఎస్ వర్ధన్నపేటలో జరుగుతున్న శిక్షణ కేంద్రాన్ని సందర్శించిన ఎలక్షన్ అబ్జర్వర్ శ్రీవారి తో పాటు స్న్త బాల మాయాదేవి, ఆర్డీవో, డిప్యూటీ కలెక్టర్, ఎంఆర్ఓ, ఎంపీడీఓలు అక్కడి శిక్షణా విధానాలను సమీక్షించారు.

పోలింగ్ రోజున అధికారులు ప్రతి నియమాన్ని కచ్చితంగా పాటించాలని శిక్షకులను ఆదేశించిన అధికారులు ఎటువంటి లోపాలు చోటు చేసుకోకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. పోలింగ్ పర్సనల్‌కు ఇవ్వబడుతున్న డెమో, ఈవీఎం %–%బల్లెట్ యూనిట్ నిర్వహణ, మైక్రో అబ్జర్వర్ల పాత్రపై తీసుకుంటున్న క్లాసులను అధికారులు పరిశీలించారు.

ఎన్నికల ప్రక్రియలో నిబద్ధతతో వ్యవహరించాలని సూచించిన అధికారులు%ొ% ప్రజాస్వామ్యంపై ప్రజలకు నమ్మకం కలిగించే బాధ్యత పోలింగ్ సిబ్బందిదేనని గుర్తుచేశారు.శిక్షణ కార్యక్రమంలో పలువురు మాస్టర్ ట్రైనర్లు, పోలింగ్ స్టాఫ్ పాల్గొన్నారు.

## చెన్నారం దద్దరిల్లింది కత్తెర గుర్తుకే తిరుగులేని గర్జన!

### -డప్పులు బోనాలు కోలాటాలతో ఎమ్మెల్యే నాగరాజుకు ఘన స్వాగతం.

### -సిందం లలిత -లక్ష్మి నారాయణ గెలుపే లక్ష్యం.





(వరంగల్ /వర్ధన్నపేట) డిసెంబర్ 06 ప్రజాకలం ప్రతినిది:

చెన్నారం గ్రామం, వర్ధన్నపేట మండలం గ్రామ పంచాయతీ ఎన్నికల వేళ చెన్నారం గ్రామం పండగ వాతావరణాన్ని తలపించింది. సర్పంచ్ అభ్యర్థి సిందం లలిత –లక్ష్మీనారాయణ కు మద్దతుగా జరిగిన ప్రచారంలో పాల్గొన్న నియోజకవర్గ ఎమ్మెల్యే కే.ఆర్. నాగరాజును గ్రామస్తులు డప్పు చప్పుళ్లు, బోనాలు, మహిళల కోలాటాలు, పూలమాలలతో ఘనంగా ఆహ్వానించారు.ఎమ్మెల్యే ముందుగా అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా గ్రామంలోని అంబేద్కర్ విగ్రహానికి పుష్పగుచ్ఛాలు సమర్పించి నివాళులర్పించారు. అనంతరం గ్రామ ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ,"చెన్నారం అభివృద్ధి దిశగా ముందుకు సాగాలంటే సిందం లలిత –లక్ష్మీనారాయణ గారే సరైన నాయకత్వం. కత్తెర గుర్తుకి మీ ప్రతి ఓటు గ్రామ భవిష్యత్తును మార్చే అద్భుత శక్తి" అని ఎమ్మెల్యే నాగరాజు పిలుపునిచ్చారు.

వార్డ్ సభ్యులను ప్రజలకు పరిచయం చేసిన ఆయన, గ్రామమంతా కాంగ్రెస్ తరపున అఖండ విజయాన్ని నమోదు చేయాలని కోరారు. గ్రామంలో మహిళలు, యువత, పెద్దలు భారీగా పాల్గొని ప్రచారానికి విశేష స్పందన ఇవ్వడం విశేషం.

# బలిదానాలు వద్దు బరిగేసి కొట్లాడుదాం

## బీసీ రిజర్వేషన్లు సాధించుకుందాం

గజ్వేల్:06 డిసెంబర్ 2025 ( ప్రజా కలం ప్రతినిధి)

సాయి ఈశ్వర చారి మృతికి కాంగ్రెస్ పార్టీయే కారణమని, అతని కుటుంబానికి కోటి రూపాయల నష్టపరిహారం,ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని బిఆర్ఎస్ పార్టీ నాయకులు డిమాండ్ చేశారు.సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణం లోని అంబేద్కర్



విగ్రహం ముందు కొవ్వొత్తులతో సాయి ఈశ్వర చారికి బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఘన నివాళులు అర్పించి,కాంగ్రెస్ డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కామారెడ్డి పట్టణంలో కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి బీసీ డిక్లరేషన్ 42% చేస్తా అని హామీలు ఇచ్చి అమలు చేయని ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు.బీసీల పట్ల అవలంబిస్తున్న దొంగ వైఖరిని బిజెపి పార్టీ,కాంగ్రెస్ పార్టీల తీరును ప్రజలు గమనించి స్థానిక ఎన్నికలలో తగిన గుణపాఠం నేర్పాలని ప్రజలను కోరారు.సాయి ఈశ్వర్ చారి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకొని కోటి రూపాయల నష్టపరిహారం, ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు.యువత బలిదానాలు చేసుకోవద్దని బరి గీసి మన రిజర్వేషన్లు మనం సాధించుకుందామని బిఆర్ఎస్ నాయకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మాజీ మున్సిపల్ చైర్మన్ రాజమౌళి,కళ్యాణకర్ నర్సింగరావు,మర్కంటి కనకయ్య, జఖీయుద్దిన్,మామిడి శ్రీధర్, నవాజ్ మీరా,మల్లేశం గౌడ్,బొగ్గుల చందు, శ్రీరామ్ శ్రీధర్,కూరాకుల సాయి తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాధికార సాధనే అంబేద్కర్ కు నిజమైన నివాళి

## - తెలంగాణ జన సమితి పార్టీ జిల్లా కన్వీనర్ నీరుడి స్వామి
## -ఎమ్మార్పీఎస్ రాష్ట్ర పొలిట్ బ్యూరో సభ్యులు మైస రాములు
## - ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు పొన్నాల కుమార్

**గజ్వేల్ నియోజకవర్గం:06 డిసెంబర్ 2025 ( ప్రజా కలం ప్రతినిధి)**

గజ్వేల్ లో భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69 వ వర్ధంతి పురస్కరించుకొని స్థానిక గజ్వేల్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళి అర్పించడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర పోలీట్ బ్యూరో సభ్యులు మైస రాములు ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు పొన్నాల కుమార్. డి బిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఎగొండ స్వామి. మాల మహానాడు రాష్ట్ర యువజన కార్యదర్శి నీరుడి స్వామి. మాట్లాడుతూ భారతదేశంలో ఉన్నత వర్గాలకు భూస్వాములకు విద్యావంతులకు మాత్రమే వర్తింపజేసే ఓటు హక్కును సమాజంలో ఉన్న చిట్టచివరి పేదవాడికి సైతం ఉండాలని ఓటు హక్కు సాధించిపెట్టిన మహనీయుడు భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారు ఈరోజు రిజర్వేషన్ల ద్వారా రాజకీయ పదవులు అనుభవిస్తున్న దళిత బహుజనులందరూ అంబేద్కర్ గారు రచించిన భారత రాజ్యాంగాన్ని కాపాడాల్సిన బాధ్యత ఉన్నదని ఈ సందర్భంగా గుర్తు చేశారు అదేవిధంగా సమాజంలో ఉన్నటువంటి మత గ్రంథాలను చదివి పాటించడం ద్వారా స్వర్గం నరకం వస్తుందో లేదో ఎవరికి తెలియదు కానీ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగాన్ని కులాలకు అతీతంగా మతాలకు అతీతంగా ఆచరిస్తే మన తలరాతను మనమే మార్చుకోవడం కాకుండా దేశం యొక్క రోగతిని సాధించడానికి అవకాశం ఏర్పడుతుంది



ఈ దిశలో దళిత బహుజన యువకులందరూ రాజ్యాధికార సాధన దిశగా పయనిస్తూ రాజ్యాధికారాన్ని సాధించిన రోజే అంబేద్కర్ కు మనమిచ్చే నిజమైన నివాళి అని అన్నారు ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం అధ్యక్షులు అట్టకూరి రాములు మైసూర్ సామి సంగపురం నర్సింలు మన్నె కృష్ణ కిష్టయ్య నాగరాజు కిష్టపురం యాదయ్య ప్రజా సంఘాలు దళిత సంఘాలు నాయకులు తదితరులు పాల్గొన్నారు



# గజ్వేల్ లో అంబేద్కర్ కు ఘన నివాళులు

గజ్వేల్:06డిసెంబర్ 2025 ( ప్రజా కలం ప్రతినిధి)

భారత రాజ్యాంగ నిర్మాత, మహానాయకుడు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా గజ్వేల్లో టీజేయు ఆధ్వర్యంలో నివాళులర్పణ కార్యక్రమం నిర్వహించారు.రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బింగి స్వామి,జిల్లా అధ్యక్షులు మరాఠీ కృష్ణమూర్తి,ఎస్ సి,ఎస్ టి డివిజన్ అధ్యక్షులు కె సత్యం లు అంబేద్కర్ విగ్రహానికి



పూలమాలవేసి ఆయన జీవిత స్ఫూర్తిని స్మరించుకున్నారు.ఈ సందర్భంగా బింగి స్వామి,కె సత్యం లు మాట్లాడుతూ డాక్టర్ అంబేద్కర్ దేశానికి అందించిన సేవలు అపారమని, సామాజిక సమానతకు ఆయన చేసిన పోరాటం దేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందని పేర్కొన్నారు.రాజ్యాంగ రచనలో అంబేద్కర్ చూపిన దూరదృష్టి కారణంగానే మన దేశం ప్రజాస్వామ్య విలువలను కాపాడుకుంటూ ముందుకు సాగుతుందని అన్నారు.యువత అంబేద్కర్ చింతనను ఆచరణలో పెట్టినప్పుడే సమాజంలో శాశ్వత మార్పులు వస్తాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ జర్నలిస్టుల యూనియన్ జిల్లా అధ్యక్షులు మరాఠీ కృష్ణమూర్తి,ఎస్ సి,ఎస్ టి డివిజన్ ప్రెసిడెంట్ కె. సత్యం,సెక్రటరీ యాదగిరి, వైస్ ప్రెసిడెంట్ అలాగే పలు జర్నలిస్టులు,సభ్యులు పాల్గొన్నారు.

# ప్రపంచం గర్వించదగ్గ వ్యక్తి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్:మేకల నాగేష్

ప్రజాకలం/ కుత్బుల్లాపూర్ (ప్రతినిధి) నిజాంపేట్ సర్కిల్ పరిధిలో భారత రాజ్యాంగ రూపకర్త బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఘనంగా ఆయన విగ్రహానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నిజాంపేట్ దళిత సంఘాల ఐక్యవేదిక చైర్మన్ మేకల నాగేష్ మాట్లాడుతూ... ప్రపంచం గర్వించదగ్గ వ్యక్తి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని కొనియాడారు.

బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి అలుపెరుగని కృషి చేసిన మహానుభావుడు తెలిపారు. అసమానతలు లేని సమాజం కోసం అనునిత్యం పరితపించిన మహానేత భారత రాజ్యాంగాన్ని ప్రాణం పోసిన మహనీయులు భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అన్నారు. ఆయన వర్ధంతి సందర్భంగా నిజాంపేట్, రాజీవ్ గృహకల్ప, ప్రగతి నగర్ కమాన్ బావార్చి దగ్గర ఉన్న విగ్రహాలకు పూలమాలవేసి నివాళులు అర్పిస్తూ అంబేద్కర్ కలలుగొన్న స్వరాజ్యాన్ని స్థాపించడం కోసం ప్రతి ఒక్కరు కృషి చేస్తూ ఆయన అడుగుజాడల్లో నడవాలని సూచించారు. ఈకార్యక్రమంలో సేవలాల్ సేన జాతీయ సంస్కృతిక సేన అధ్యక్షులు డాక్టర్ ఎస్ పి.నాయక్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రామచంద్రనాయక్, గోపాల్ మహారాజ్, దళితరత్న అవార్డు గ్రహీత మాల కులాల యునైటెడ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కొదమగండ్ల అమృతయ్య, బాలపీరు, ముత్యాలు, లబిశెట్టి నరేష్ గుప్తా, పాల శ్రీనివాసులు, సురేష్, శ్రీనివాసులు, రవీందర్ నాయక్, మల్లయ్య నాయక్, శంకరన్న, దుర్గయ్య, తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# గ్రంథాలయం ఏర్పాటుకు స్థలం కేటాయించాలి

## :సిపిఐ కార్యదర్శి పాలభిందెల శ్రీనివాస్

ప్రజాకలం/ కుత్బుల్లాపూర్ (ప్రతినిధి) బాచుపల్లి మండల పరిధిలోని గ్రంథాలయం ఏర్పాటుకు స్థలం కేటాయించాలని సిపిఐ ఆధ్వర్యంలో బాచుపల్లి మండల తహసీల్దార్ టి.వాణిరెడ్డికి వినతిపత్రం అందజేశారు. అనంతరం సిపిఐ మండల కార్యదర్శి పాలభిందెల శ్రీనివాస్ మాట్లాడుతూ... బాచుపల్లి మండల పరిధిలో దాదాపు రెండున్నర లక్షల మంది జనాభా నివసిస్తున్నారు. అందులో చదువుకున్న వారే అధికంగా ఉన్నారని గుర్తు చేశారు. కానీ ఇక్కడ గ్రంథాలయం లేకపోవడం చాలా బాధాకరం అన్నారు. వెంటనే గ్రంథాలయం ఏర్పాటు చేయాలనీ, గతంలో గ్రంథాలయం ఏర్పాటుకు కోసం ఒక రోజు దీక్ష చేశామని, ఒక వేళ వెంటనే గ్రంథాలయం ఏర్పాటు చేయకపోయే పెద్ద ఎత్తున నిరసనలు చేస్తామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో సిపిఐ నాయకులు ఆశి. యాదయ్య, పొన్నికంటి దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.





# అయ్యప్ప స్వామి కృపతో ప్రతి భక్తుని జీవితంలో వెలుగు నిండాలి

## :బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

ప్రజాకలం/ కుత్బుల్లాపూర్ (ప్రతినిధి) కొంపల్లి మున్సిపాలిటీ పరిధి గజానన అపార్ట్మెంట్స్ నందు నిర్వహించిన అయ్యప్ప మహపడిపూజ కార్యక్రమానికి బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ..... ఇంద్రియాలను నిగ్రహించుకొని అయ్యప్ప స్వాములు మండల రోజుల పాటు నిర్వహించే కఠిన దీక్షలలో అయ్యప్ప దీక్ష ఒకటని, అయ్యప్ప స్వామి దయతో ప్రజలంతా ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలతో జీవించాలన్నారు. ఈకార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ సన్న శ్రీశైలం యాదవ్, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ చింతల దేవేందర్ యాదవ్, పూజారి వసంత లక్ష్మణ్ గౌడ్, మహిళా అధ్యక్షురాలు సంగీతారెడ్డి తదితరులు పాల్గొన్నారు.





# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి సామాజిక సామరస్యం దివస్

ప్రజాకలం/ కుత్బుల్లాపూర్ (ప్రతినిధి) అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ చింతల్ శాఖ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి సామాజిక సామరస్యం దివస్ సందర్భంగా ఘన నివాళులు అర్పించి స్థానిక భాగ్యరతి జూనియర్ కళాశాలల్లో సెమినార్ నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కమల్ సురేష్ ఏబీవీపీ ఆల్ ఇండియా స్టేట్ యూనివర్సిటీస్ కో కన్వీనర్ మాట్లాడుతూ... డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఒక దళిత కుటుంబంలో పుట్టి ఎన్నో సమస్యలను అవమానాలను తట్టుకొని తన మొక్కవోని ధైర్యంతో సమాజంలో ఒక గొప్ప స్థానాన్ని అధిరోహించిన జాతీయ వాది కొనియాడారు. అంబేద్కర్ ఉన్నతనమైన చదువులు చదివి ఆర్థిక శాస్త్ర నిపుణుడు, న్యాయ కోవిదుడు, భారత రాజ్యాంగ నిర్మాత ఆ తరువాత సమాజంలో ఉన్నటువంటి అసమానతలను రూపుమాపి సమానత్వాన్ని నెలకొల్పడానికి కృషి చేసిన ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అన్నారు. ఈదేశంలో కొంతమంది కుహన మేధావులు సమాజం పట్ల అవగాహన లేకుండా అంబేద్కర్ గురించి అవగాహన రహిత్యంగా మాట్లాడుతూ అంబేద్కర్ ఒక కులానికి నాయకుడు అంటూ చిత్రీకరిస్తూ వచ్చారు. అంబేద్కర్ మహనీయుడు జీవిత చరిత్రను ప్రతి విద్యార్థిని విద్యార్థులు అందరూ చదివితే మనకు అర్థమయ్యేది ఒక కులానికో వర్గానికి నాయకుడు కాదు అంబేద్కర్ జాతీయవాది మన అందరి నాయకుడని అర్థమవుతుందన్నారు. సమాజంలో నెలకొన్న కులమత భేదాలను నివారించడానికి అంబేద్కర్ పలు ప్రయత్నాలు చేయడం జరిగింది, ఎందుకంటే కులం పునాదుల మీద ఒక జాతిని, నీతిని కానీ నిలబెట్టలేమని అంబేద్కర్ స్పష్టం చేశారు. అందుకే ఈ దేశంలో మహిళా హక్కులకై మహిళలందరూ ఉన్నత చదువులు చదవాలని మహిళాభివృద్ధి విద్యతో పాటు అన్ని రంగాల్లో ముందుండాలని పిలుపునిచ్చారు. అంబేద్కర్ మహిళలపై జరుగుతున్న అన్యాయాలను వారి అభివృద్ధి కోసం ముక్ నాయక్ వంటి పత్రికలను స్థాపించి మహిళాభివృద్ధికి ఎంతో కృషి చేసి కుల మత బేధాలు, లింగ భేదాలు లేకుండా సమాజమంతా ఒక్కటే అని చాటి చెప్పిన మహనీయుడు వర్ధంతి రోజు సామాజిక సామరస్య దినోత్సవం జరుపుకోవడం జరుగిందన్నారు.

మనమంతా కూడా ఆ మహనీయుని ఆదర్శంగా తీసుకొని సమాజంలో సమానత్వం పెంపొందించే దిశగా అడుగులు వేయాలని తెలిపారు. అంబేద్కర్ చెప్పినట్టుగా వీఆర్ ఇండియన్ ఫస్ట్ అండ్ లాస్ట్ అని చాటి చెప్పిన జాతీయ వాది డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కాబట్టి దేశంలో ఉన్న యువతీ యువకులు అంబేద్కర్ బాటలో నడుస్తూ వారి ఆశ సాధనకై మనం ఎంచుకున్న రంగాల్లో మనం రాణిస్తూ దేశ అభివృద్ధిలో భాగమైన నాడే మనం అంబేద్కర్ కి మనమిచ్చే నిజమైన నివాళి అని ఈసందర్భంగా తెలిపారు. అంబేద్కర్ చెప్పినట్టుగా నేను నా దేశం ఈ రెండిట్లో దేశమే ముఖ్యమని ఈదేశంలో నేషనల్ ఫస్ట్ ఫిలాసఫీతో పనిచేసే ఏకైక విద్యార్థి సంస్థ ఏబీవీపీ గుర్తు చేశారు. ఈకార్యక్రమంలో మేడ్చల్ జిల్లా కన్వీనర్ మృత్యుంజయ సిటీ ఎగ్జిక్యూటివ్ మెంబర్ చంద్రిక, పార్థసారథి, వివేక్ ఈతరులు పాల్గొన్నారు.

# చేబర్తి గ్రామ అభివృద్ధే నా లక్ష్యం

## -గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి చూపిస్తా
## -సర్పంచ్ అభ్యర్థి లింగని మల్లేష్

గజ్వేల్ నియోజకవర్గం:06 డిసెంబర్2025 ( ప్రజా కలం ప్రతినిధి)

సిద్దిపేట జిల్లా మర్కుక్ మండల పరిధిలోని చేబర్తి గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా లింగని మల్లేష్ పోటీలో ఉన్నారు.వారు శనివారం నాడు చేబర్తి గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ ప్రజలందరూ లేడీస్ పర్సు గుర్తు పై ఓటు వేయాలని,గ్రామ అభివృద్ధి కోసం మీ ముందుకు వచ్చానని,నిస్వార్థంగా గ్రామ అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు.ఎల్లపుడు గ్రామ



ప్రజలందరికీ అందుబాటులో ఉంటానని, ప్రజా సమస్యల పట్ల అనుభవం, పనిచేసే తత్వం, సమాజసేవే లక్ష్యంగా ముందుకు సాగుతామని అన్నారు.గ్రామంలో ఇంటింటి ప్రచారానికి వెళ్ళినప్పుడు ప్రజలందరూ సానుకూలంగా స్పందిస్తున్నారని,అధిక మెజారిటీతో గెలవబోతున్నామని ధీమా వ్యక్తం చేశారు.గ్రామంలో పెండింగ్ లో ఉన్న పనులను అన్నింటిని పూర్తి చేసి గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసి జిల్లాలోనే ఆదర్శవంతమైన గ్రామంగా తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు.గ్రామస్తులు అందరూ పార్టీలకు అతీతంగా,ముఖ్యంగా యువత మీ అమూల్యమైన ఓటు ఉంగరం గుర్తు పై వేసి మమ్మల్ని ఆశీర్వదించాలని యువతకు ఒక్క అవకాశం ఇచ్చి తనని గెలిపించాలని కోరారు.

# అంతారం గ్రామంలో ఘనంగా భారతరత్న డా:బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి

చేవెళ్ల డిసెంబర్ 6(ప్రజాకలం న్యూస్)

అంటరానితనం,అసమానతలు,కులవివక్షలపై అలుపెరగని పోరాటం చేసి అస్తిత్వ ఉద్యమాలకు దశ దిశలను చూపిన స్ఫూర్తిప్రదాత,భారత రాజ్యాంగ నిర్మాణంలో కీలక పాత్రధారి,భారతరత్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 59వ వర్ధంతి సందర్భంగా అంతారం గ్రామంలో గ్రామ పెద్దలు, యువకులు,ప్రజలు శనివారం ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా డాక్టర్ అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు.



# రాజ్యాంగాన్ని గౌరవించాలి

## అంబేద్కర్ చూపిన దారిలో నడవాలి

### బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రామచంద్రరావు



మల్కాజిగిరిడిసెంబర్06 (ప్రజా కలం ప్రతినిధి)

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చూపిన దారిలో అందరం నడవాలి,రాజ్యాంగాన్ని గౌరవించాలి అని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ఎన్ రామచంద్రరావు అన్నారు. మల్కాజిగిరి బిజెపి దళిత మోర్చా ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమంలో రామచంద్రరావు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆనంద్ బాగ్ లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ అంబేద్కర్ యొక్క జీవన చరిత్ర భావితరాలకు తెలివాల్సిన అవసరం ఉందని వారు రాజ్యాంగాన్ని రచించడమే కాకుండా ఒక న్యాయవాదిగా,రాజకీయ నాయకుడిగా ,ఒక ప్రొఫెసర్ గా దేశానికి దిశా నిర్దేశం చేసిన మహా వ్యక్తి అంబేద్కర్ అన్నారు.రాజ్యాంగం పైన గత అనేక ప్రభుత్వాలు అనేకసార్లు దాడి చేశాయని రాజ్యాంగాన్ని గౌరవించుకోవాల్సింది, రక్షించుకోవాల్సిన అవసరం ఉందన్నారు.దేశంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం వచ్చిన తర్వాత బాబాసాహెబ్ అంబేద్కర్ పుట్టిన నుంచి విద్యాభ్యాసం చేసి రాజ్యాంగాన్ని రచించిన వివిధ అంశాల పైన పంచ తీర్థ పేరుతో ఆ స్థానాలన్నీ కూడా అభివృద్ధి చేసి తీర్థ స్థానాల కింద ఏర్పాటుచేసి సమాజానికి వారి గొప్పతనాన్ని తెలిసేందుకు కృషి చేస్తున్నారని చెప్పారు. అంబేద్కర్ ను,భారత రాజ్యాంగాన్ని ఎవరు గౌరవిస్తున్నారో ప్రజలు తెలుసుకోవాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ కు నివాళులర్పించిన ఎమ్మార్పీఎస్, మల్కాజిగిరి ఎస్సీ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు

మల్కాజిగిరి,డిసెంబర్06,(ప్రజా కలం ప్రతినిధి)

దేశం కోసం భారత రాజ్యాంగం కోసం సర్వస్వం ధారపోసిన మహా నాయకుడు డాక్టర్ భీమ్ రావు అంబేద్కర్ అని ఎమ్మార్పీఎస్ నాయకులు, మల్కాజిగిరి ఎస్సీ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు తెలిపారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా



చింతల్ బస్తి మల్కాజిగిరిలోని ఏర్పాటు చేసిన అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఇంచార్జ్ తిప్పారపు లక్ష్మణ్ మాదిగ,రాష్ట్ర నాయకులు విజయ రావు మాదిగ ఎంజీఎఫ్ రాష్ట్ర నాయకులు మనోహర్, వి హెచ్ పి ఎస్ జిల్లా అధ్యక్షులు వినయ్,చింతల్ బస్తి ఎస్సీ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు శ్రీరామ్ ఉపేందర్,సంధిగారి నర్సింగరావు,సతీష్ తదితరులతో కలిసి మహనీయుల విగ్రహాలకు పూలమాలవేసి నివాళులు అర్పించారు.అనంతరం వారు మాట్లాడుతూ భారతదేశ నవ నిర్మాత జాతిపిత భారతరత్న భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా వారికి నివాళులు అర్పించే సందర్భం కలగడం అదృష్టంగా భావిస్తున్నట్లు చెప్పారు. అలాంటి మహా నాయకుల సేవలను నేటి తరానికి తెలియజేయాల్సిన అవసరం ఉందని,వారు చూపించిన మార్గంలో మనందరం నడవాలన్నారు.ఈ కార్యక్రమంలో బాబు పటేల్,రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమకారుడు నయీమ్ ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్న మైనంపల్లి

మల్కాజిగిరి,డిసెంబర్06(ప్రజా కలం ప్రతినిధి)

మల్కాజిగిరి నియోజకవర్గం ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్లో నివాసముండే తెలంగాణ ఉద్యమకారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు నయీమ్ ఖాన్ గత వారం గుండెకు సంబంధించిన ఆరోగ్య సమస్యతో యశోద ఆసుపత్రిలో చేరిన సంగతి తెలుసుకున్న మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు గత రెండు రోజుల క్రితం హాస్పిటల్ కి వెళ్లి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకోవడమే కాకుండా 2లక్షల రూపాయలను ఆరోగ్య ఖర్చులకోసం అందించి ఆరోగ్యానికి సంబంధించి ఎంత ఖర్చైనా ఆదుకుంటానని చెప్పిన మాట ప్రకారం శనివారం మళ్లీ యశోద హాస్పిటల్ కి వెళ్లి ఆరోగ్య పరిస్థితిని మైనంపల్లి హనుమంతరావు అడిగి తెలుసుకున్నారు.నయీమ్ ఖాన్ తొందరగా కోలుకోవాలని వారి కుటుంబానికి,ఆరోగ్య అవసరాల నిమిత్తం ఏ అవసరం ఉన్నా మేమున్నామని భరోసాను ఇచ్చినట్లు వారు చెప్పారు.



## గౌతమ్ నగర్ డివిజన్ లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు ఘన నివాళులు

మల్కాజిగిరి,డిసెంబర్06(ప్రజా కలం ప్రతినిధి)

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధనకు నేటి యువత కృషి చేయాల్సిన అవసరం ఉందని గౌతమ్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత రామ్



యాదవ్ పేర్కొన్నారు.భారత నవనిర్మాణ పితామహుడు, భారత నవనిర్మాణ జాతిపిత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని ఇందిరా నెహ్రూ నగర్,జయగిరి లక్ష్మీనరసింహస్వామి నగర్, మల్లికార్జున నగర్,న్యూ వెంకటేశ్వర నగర్, మిర్జాలగూడ తదితర ప్రాంతాలలో ఏర్పాటు చేసిన వర్ధంతి కార్యక్రమంలో కార్పొరేటర్ పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో నాయకులు మేకల రాము యాదవ్,బైరు అనిల్,నాయకులు కార్యకర్తలు,మహిళా నేతలు కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అంబేద్కర్ కునివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే ఆకుల రాజేందర్, కార్పొరేటర్

మల్కాజిగిరి,డిసెంబర్06,(ప్రజా కలం ప్రతినిధి)

భారత రాజ్యాంగ డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఆనంద్ బాగ్ చౌరస్తాలో మాజీ ఎమ్మెల్యే ఆకుల



రాజేందర్,కార్పొరేటర్ వై ప్రేమ్ కుమార్ లు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా భారతదేశానికి చేసిన సేవలను పూర్తి చేసుకున్న భారత రాజ్యాంగ నిర్మాణంలో వారి కృషిని తెలిపారు.ఈ కార్యక్రమంలో సత్యమూర్తి,బాబు సత్యనారాయణ,సంపత్ రావు,కిషోర్,వినోద్ యాదవ్,బ్రహ్మయ్య, రామక్రిష్ణ,శివాజీ,మంద భాస్కర్,మైముద బేగం,జన్ బి,షకీల్ తదితరులు పాల్గొన్నారు.




## మేడిపల్లి ప్రభుత్వ పాఠశాలలో యూనియన్ బ్యాంక్ సభ్యుల సేవా కార్యక్రమం

మేడిపల్లి డిసెంబర్ 6(ప్రజాకలం న్యూస్)

యూనియన్ బ్యాంక్ అధ్యక్షులు ఎన్ వి. సత్యనారాయణ వర్ధంతి సందర్భంగా వారి స్మరణార్థం యూనియన్ బ్యాంక్ యూనియన్ సభ్యులు కరుణాకర్,మురళి శనివారం మేడిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు భోజన ప్లేట్లను వితరణ చేశారు. విద్యార్థుల అవసరాలను గుర్తించి, వారికి ఉపయోగపడే విధంగా ప్లేట్లను అందజేయడం ద్వారా యూనియన్ సభ్యులు తమ సామాజిక బాధ్యతను ప్రతిబింబించారు.వారి ఈ సేవా కార్యక్రమం పాఠశాలలో మంచి సందేశాన్ని ఇచ్చారు. ఖఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు ఎల్. సత్యప్రసాద్ బోధనా సిబ్బంది విద్యార్థులు యూనియన్ బ్యాంక్ ప్రతినిధుల సేవా భావాన్ని హృదయపూర్వకంగా అభినందించారు.సమాజం పట్ల తమ బాధ్యతను నిలబెట్టుకునే ఇలాంటి సేవా కార్యక్రమాలు మరింత మందికి ఆదర్శప్రాయమని పాఠశాల వర్గాలు పేర్కొన్నాయి.



## భారత ప్రజాస్వామ్యానికి పునాది వేసిన మహానుభావుడు అంబేద్కర్.

### కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్

మెట్ పల్లి:(కోరుట్ల) ప్రతినిధి డిసెంబర్ 06 (ప్రజా కలం) భారత ప్రజాస్వామ్యానికి పునాది వేసిన మహానుభావుడు డాక్టర్ బి ఆర్ అంబెద్కర్ అని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అన్నారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా మెట్ పల్లిలోని అంబెద్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

అనంతరం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ కేవలం ఒక నాయకుడు మాత్రమే కాదని, భారత ప్రజాస్వామ్యానికి పునాది వేసిన మహానుభావుడని అణగారిన వర్గాలకు, పేదలకు, బలహీన వర్గాల ప్రజలకు సమాన అవకాశాలు రావాలంటే సమాజం ఎలా ముందుకు సాగాలన్న దానిపై అద్భుత దారిని చూపిన దార్శనికుడని కొనియాడారు. తెలంగాణలోని ప్రతి పల్లె, ప్రతి పట్టణంలో అంబేద్కర్ ఆలోచనలు, ఆయన చూపిన మార్గం యువతలో స్ఫూర్తిని నింపడం మనందరి బాధ్యత అని తెలిపారు. న్యాయం, సమానత్వం, స్వేచ్ఛ సోదరభావం,ఆయన ప్రమాణించిన ఈ విలువలు నేటికీ మార్గదర్శమని అన్నారు. అలాగే అంబేద్కర్ సిద్ధాంతాలే సమాజాన్ని ముందుకు తీసుకెళ్లే శక్తి అని, పేదల కోసం, పల్లె ప్రజల కోసం, విద్యావంతమైన సమాజం కోసం ప్రతి రోజు కట్టుబడి పనిచేస్తామని ఎమ్మెల్యే సంజయ్ తెలిపారు.కార్యక్రమంలో స్థానిక ప్రజలు, నాయకులు పాల్గొని అంబేద్కర్ తత్వాన్ని స్మరించుకున్నారు.

## 'బాండ్ పేపర్ రాసిస్తా...'

- ఎన్నుకుంటే నిజాయితీగా పనిచేస్తా...
- వేంపేట గ్రామ సర్పంచ్ అభ్యర్థి వినూత్న ప్రచారం
- చర్చానీయాంశమవుతున్న బాండ్ పేపర్ వ్యవహారం




भारतीय गैर न्यायिक
एक सौ रुपये Rs. 100 ONE HUNDRED RUPEES
रु. 100
भारत INDIA
INDIA NON JUDICIAL

గోరుమంతుల.ప్రవీణ్.కుమార్.అను నేను తెలియజేయునది ఏమనగా
గ్రామ పంచాయితీ సర్పంచ్ గా నన్ను ఎన్నుకుంటే నేను కానీ నా కుటుంబం కానీ ఇప్పుడు ఉన్న ఆస్తులకు మించి అక్రమంగా ఎంత సంపాదించినా అలా పెరిగిన వాటిని గ్రామ పంచాయతీ జప్తు చేసి ప్రజలకు పంచవచ్చునని తెలియజేస్తూ ఈ బాండ్ పేపర్ రాసి మీ అందరి చేతుల్లో పెడుతున్నాను.

పనులు చేయడానికి ప్రజల దగ్గర చేయి చాచను. గ్రామ పంచాయతీ సొమ్మును అక్రమంగా ఖర్చు చేయను. తప్పుడు లెక్కలు చూపించి వెనుకేసుకోను గ్రామ సమగ్రాభివృద్ధికి ప్రజలకు సేవకుడినై పని చేస్తాను. కావునా మీ అమూల్యమైన ఓటేసి నన్ను గెలిపించాల్సిందిగా ప్రార్థిస్తున్నాను.

మెట్ పల్లి:(కోరుట్ల) ప్రతినిధి, డిసెంబర్ 06 (ప్రజాకలం) :

ఈ ఎన్నికల్లో నన్ను గ్రామ పంచాయితీ సర్పంచ్ గా ఎన్నుకుంటే నిజాయితీగా పని చేస్తా... నేను కానీ నా కుటుంబం కానీ ఇప్పుడు ఉన్న ఆస్తులకు మించి అక్రమంగా ఎంత సంపాదించినా అలా పెరిగిన వాటిని గ్రామ పంచాయతీ జప్తు చేసి ప్రజలకు పంచవచ్చునని...' పేర్కొంటూ తమ గ్రామ ప్రజలకు సర్పంచ్ అభ్యర్థి బాండ్ పేపర్ రాసి ఇవ్వడం స్థానికంగా చర్చానీయాంశమయింది. జగిత్యాల జిల్లా మెట్ పల్లి మండలం వేంపేట గ్రామ సర్పంచ్ అభ్యర్థి గోరుమంతుల ప్రవీణ్ కుమార్ పేరు ప్రస్తుతం హాట్ టాపిక్ గా మారింది. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం సర్పంచ్ ఎన్నికల నిర్వాహణకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన విషయం తెలిసిందే. ఇప్పటికే నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ కూడా ప్రారంభమైంది. అయితే ఎన్నికల్లో పోటీ చేస్తున్న మెట్ పల్లి మండలం వేంపేట గ్రామ సర్పంచ్ అభ్యర్థి గోరుమంతుల ప్రవీణ్ కుమార్ వినూత్న తరహాలో ప్రచారానికి తెర లేపారు.

తనను సర్పంచ్ ఎన్నికల్లో గెలిపిస్తే పనులు చేయడానికి ప్రజల దగ్గర చేయి చాచనని, గ్రామ పంచాయతీ సొమ్మును అక్రమంగా ఖర్చు చేయనని, చేసిన పనులకు తప్పుడు లెక్కలు చూపించి డబ్బులను తాను వెనుకేసుకోనని, గ్రామ సమగ్రాభివృద్ధికి ప్రజలకు సేవకుడినై పని చేస్తానని పేర్కొంటూ జవాబు దారిగా ఉంటానని బాండ్ పేపర్ పై ప్రజలకు రాసి ఇచ్చారు. వేంపేట గ్రామంలో సర్పంచ్ పదవికి పోటీ చేస్తున్న ప్రవీణ్ కుమార్ ఒక్కడే గ్రామంలో ఇంటింటికి వెళ్ళి ఎంత మంది పోటీ చేసినా, అందులో ఎవరు గ్రామంలో ప్రతిరోజూ ప్రజలకు అందుబాటులో ఉంటారో, అందరితో ఎవరు వినయంగా మాట్లాడతారో, ఎన్నికలలో గెలిచిన తర్వాత గ్రామ పంచాయతీకి వెళ్తే అందరికి ఎవరు మర్యాద ఇస్తారో, ఎవరు మంచివారో బాగా అలోచించి, ఆపదలో ఉంటే అంటే ఎవరు తక్షణమే స్పందించి వెంటనే వచ్చి సమస్యను పరిస్కారం చేస్తారో, పరిపాలన అనుభవం ఎవరికి ఉందో బాగా అలోచించి పైన చెప్పిన వాటన్నింటికి ఎవరు అర్హులో నిర్ణయించి వారికి మాత్రమే ఓటు వెయ్యండని ప్రచారం చేస్తున్నారు. త్వరలో జరగబోయే ఎన్నికల్లో తనను గ్రామ సర్పంచ్ గా గెలిపిస్తే గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని గోరువంతుల ప్రవీణ్ కుమార్ పేర్కొంటూ విస్తృత ప్రచారం చేస్తున్నారు.

## 9 నెలల్లో వరకట్న మరణాలు 81

### గత ఆరేండ్లలో 604 మరణాలు నమోదు

### కొవిడ్ సంక్షోభ సమయంలో అత్యధికం

హైదరాబాద్, డిసెంబర్ 6 : తెలంగాణలో వరకట్న పిశాచాలు ఎక్కువయ్యాయి. కొత్త జీవితంపై కోటి ఆశలతో అత్తవారింట అడుగుపెట్టిన కోడళ్లను కట్నం కోసం పీక్కుతింటు న్నాయి. గత ఆరేండ్లలో రాష్ట్రవ్యాప్తంగా 50 వేలకుపైగా వరకట్న వేధింపుల కేసులు నమోదవడమే ఇందుకు నిదర్శ నం. 2020 జనవరి నుంచి 2025 సెప్టెంబర్ వరకు తెలంగాణలో 51,586 వరకట్న వేధింపుల కేసులు నమోదైనట్టు గణాంకాలు స్పష్టంచేస్తున్నాయి. రాష్ట్రం లో పెరిగిన విడాకుల కేసులు, వరకట్న వేధింపులు, మరణాల కేసుల వివరాలను తెలియజేయాలని సమాచార హక్కు చట్టం కింద డీజీపీ కార్యాలయానికి దరఖాస్తు చేయడంతో తెలంగాణ ఉమెన్ సేఫ్టీ వింగ్ ఈ గణాంకాలను వెల్లడించినట్టు 'యూత్ ఫర్ యాం టీ కరప్షన్' సంస్థ వ్యవస్థా పకుడు రాజేంద్ర పల్నాటి తెలిపారు. ఆ గణాంకాల ప్రకారం.. రాష్ట్రంలో ఈ ఏడాది వరకట్న మరణాల (సెక్షన్ 304 బీ) కేసులు భారీగా నమోదయ్యాయి. జనవరి నుంచి సెప్టెంబర్ వరకు 81 మంది వరకట్న రక్కసికి బలయ్యారు. నిరుడు మొత్తంగా 58 వరకట్న మరణా లు సంభవించగా.. లో అత్యధికంగా 180 మరణాలు నమోదయ్యాయి.

Corporate .Office :1-7-511/4, Gemini Colony, Near Pochamma Temple, Zamistanpur, HYDERABAD, TELANGANA, 500020 Cell: 9010972526

Printed, Published and owned by **KALAKONDA RAMAKRISHNA**, Printed at **TEJOMAI PUBLICATION**, H.NO.2-24/98/B L N COLONY ,IDA UPPAL MEDCHAL-MALKAJGIRI, HYDERABAD, TELANGANA - 500013. , Published from H.NO.10-1-7, BADA BAZAR, BESIDE POTHALINGAIAH TEMPLE, AZAM ROAD, NIZAMABAD, TELANGANA - 503001.
Editor: **KALAKONDA RAMAKRISHNA**, **PRGI.No. TELTEL/2010/33275,** Cell: 90109 72526, Email:prajakalam2010@gmail.com